

'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే
నాకు అసలైన పండుగ రోజు'

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 7.00

సంపుటి: 17
సంచిక: 354

ఆదివారం 16-3-2025

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL





## ఆటల కుటుంబం!

ఆటలంటే బలం. కుటుంబం అంటే అమోఘ బలం. ఫ్యామిలీకి ఆటలు తోడైతే... ఆ బలం చెప్పలేనంత! 63 సంవత్సరాల కందుకూరి లావణ్య, ఆమె భర్త 69 సంవత్సరాల నాగేశ్వరరావు అథ్లెటిక్స్‌లో రాణిస్తూ 'ఆహా' అనిపిస్తున్నారు. తల్లిదండ్రుల బాటలోకి వచ్చిన 35 సంవత్సరాల అపర్ణ ఆటల్లో విజయకేతనం ఎగరేస్తోంది. 'ఆటలకు వయసు అడ్డు కాదు' అంటూ ఎంతోమందికి స్ఫూర్తి ఇస్తున్న కందుకూరి కుటుంబం గురించి...

– ఫ్యామిలీలో


57 ఏళ్ళ నమ్మకం | 150 షోరూమ్స్ | 20 నగరాలలో
బెస్ట్ ప్రైస్ | బెస్ట్ సర్వీస్
విజయ్ సేల్స్
నమ్మకం ముఖ్యం
www.vijaysales.com
ఉచిత డెలివరీ
₹1* డౌన్ పేమెంట్
చల్లని ఏసిలు, చల్లని ఆఫర్
ఉచితంగా పొందండి
ఉచితం
32 (80 సెం.మీ) టీవీ, ఇక్కడ చూపించిన 1.5 T ఏసిని కొన్న మీదట.
1.5 T 3 స్టార్ ఇన్వర్టర్
ప్రత్యేక ధర ₹35,490
ఎక్స్‌చేంజ్ ధర ₹31,490
1.5 T 5 స్టార్ ఇన్వర్టర్
ప్రత్యేక ధర ₹40,490
ఎక్స్‌చేంజ్ ధర ₹36,490
రెండు రోజులు మాత్రమే 2025 16 - 17 మార్చి
ఉచితం 1+4 సంవత్సరాలు అదనపు వారంటీ*
₹0 డౌన్ పేమెంట్ పేపర్ ఫైనాన్స్‌పై*
క్యాష్ బ్యాక్ ₹25,000 వరకు*
10 సంవత్సరాలు కంప్రెసర్ వారంటీ*
ఉచితం స్టాండర్డ్ ఇన్‌స్టలేషన్*
సామర్థ్యం - 1T / 1.5T / 1.8T / 2T / 2.5T / 3T / 4T
స్టార్ రేటింగ్ - 3 స్టార్ / 4 స్టార్ / 5 స్టార్
BLUE STAR ఈఎమ్ఐ ₹2,750 నుండి ప్రారంభం ₹16,000 వరకు తగ్గింపు
Carrier ఈఎమ్ఐ ₹2,625 నుండి ప్రారంభం ₹19,000 వరకు తగ్గింపు
DAIKIN ఈఎమ్ఐ ₹2,833 నుండి ప్రారంభం ₹17,000 వరకు తగ్గింపు
GENERAL ఈఎమ్ఐ ₹4,000 నుండి ప్రారంభం ₹9,800 వరకు తగ్గింపు
Godrej ఈఎమ్ఐ ₹2,208 నుండి ప్రారంభం ₹14,000 వరకు తగ్గింపు
HITACHI ఈఎమ్ఐ ₹2,792 నుండి ప్రారంభం ₹25,000 వరకు తగ్గింపు
LG ఈఎమ్ఐ ₹3,042 నుండి ప్రారంభం ₹35,000 వరకు తగ్గింపు
LLOYD ఈఎమ్ఐ ₹2,417 నుండి ప్రారంభం ₹22,000 వరకు తగ్గింపు
IDFC FIRST Bank 10% వరకు క్యాష్‌బ్యాక్* గరిష్టంగా ₹22,500 వరకు ఏసిలు, రిఫ్రిజిరేటర్లపై
HDB FINANCIAL SERVICES 15% వరకు క్యాష్‌బ్యాక్* గరిష్టంగా ₹25,000 వరకు ఏసిలు, రిఫ్రిజిరేటర్లపై
SAMSUNG ఈఎమ్ఐ ₹3,708 నుండి ప్రారంభం ₹22,490 వరకు తగ్గింపు
VOLTAS ఈఎమ్ఐ ₹2,417 నుండి ప్రారంభం ₹33,000 వరకు తగ్గింపు
DIRECT COOL REFRIGERATORS
FROST-FREE REFRIGERATORS
SIDE BY SIDE REFRIGERATORS
Godrej UPTO ₹6,000 OFF
LIEBHERR UPTO ₹5,000 OFF Cashback Upto ₹1,000*/-
SAMSUNG UPTO ₹24,000 OFF Cashback Upto ₹6,000*/-
Whirlpool UPTO ₹28,000 OFF Cashback Upto ₹5,000*/-
Electrolux UPTO ₹35,000 OFF Cashback Upto ₹5,000*/-
LG UPTO ₹50,000 OFF Cashback Upto ₹10,000*/-
Haier UPTO ₹45,000 OFF Cashback Upto ₹7,000*/-
DEEP FREEZERS STARTING FROM ₹15,990 (100/150/200/300/400/500 ltr) BLUE STAR VOLTAS
UPTO 52% OFF AIR COOLERS
aisen BAJAJ KENSTAR Symphony VOLTAS
Bring Old, Upgrade to NEW!
VISE 32 (80 cm) Google TV
PRICE ₹34,000
OFFER PRICE ₹12,000
ZERO DOWN PAYMENT | EMI ₹1,500 x 8 mths
Panasonic 43 (108 cm) 4K UHD Google TV
EMI STARTING FROM ₹4,849
CASHBACK UPTO ₹2,500
TCL 55 (139 cm) 4K UHD Google TV
PRICE ₹78,990
OFFER PRICE ₹29,990
CASHBACK UPTO ₹1,000
DOWN PAYMENT ₹9,997 | EMI ₹2,499 x 8 mths
SANSUI 75 (190 cm) 4K QLED Google TV
PRICE ₹1,69,900
OFFER PRICE ₹84,990
DOWN PAYMENT ₹16,998 | EMI ₹8,499 x 8 mths
oppo Reno13 Series 5G
Starting from ₹37,999
10% INSTANT CASHBACK
Zero DOWN PAYMENT SCHEMES OWN AT ₹2111/- MONTHLY EMI
SAMSUNG NEW LAUNCH
Awesome Intelligence
Starting from ₹29,999*
Shop Now
HDFC BANK ₹3,000 Instant Discount
NO COST EMI
NOTHING (R) phone (3a)
vijay sales www.vijaysales.com
₹24,999 ₹22,999*
iPhone 16e 128 GB
PRICE ₹59,900
VSP ₹57,900
Cashback ₹4,000
Exchange Value ₹15,000*
Exchange Bonus ₹6,000*
Effective Price ₹32,900*
EMI Starting At ₹1,538
hp
PAVILION, VICTUS, SPECTRE, OMEN, ENVY
Cashback Upto ₹10,000/-*
Exchange Bonus Upto ₹10,000/-
1 Year ADP + 1 Year Extended Warranty + 3 Year Antivirus ₹399/-*
Fossil Watch ₹999/-*
Lenovo
LENOVO GAMING, YOGA SERIES, SLIM 5 & FLEX 5, LOQ
Cash Back Upto ₹10,000/-
Exchange Bonus Upto ₹25,000/-
2 Years Extended Warranty Starting at ₹2999/-
PS5 PLAYSTATION 5 DEALS
SAVE ₹3,000/-*
₹51,990/-
₹41,990/-
MacBook Air M2 (Space Grey)
PRICE ₹85,900
VSP ₹74,900
Cashback ₹5,000
Exchange Value ₹13,000*
Exchange Bonus ₹10,000*
Effective Price ₹46,900*
EMI Starting At ₹2,163
iPad 11th Gen
PRICE ₹34,900
VSP ₹34,900
Cashback ₹3,000
Effective Price ₹31,900*
EMI Starting At ₹1,454
For special discounts on corporate and builder enquiries, please email us at b2b@vijaysales.com
HDFC BANK INSTANT DISCOUNT UPTO ₹7,500* WITH EASYEMI ON HDFC BANK DEBIT / CREDIT CARDS
AMERICAN EXPRESS INSTANT DISCOUNT UPTO ₹7,500* ON AMERICAN EXPRESS EMI TRANSACTIONS
UP TO ₹25,000/- INSTANT DISCOUNT & CASHBACK ON CREDIT CARD / DEBIT CARD & PAPER FINANCE
RBL BANK one IDFC FIRST Bank BOBCARD YES BANK IndusInd Bank pnb scapia DBS AU IDFC FIRST Bank HDB FINANCIAL SERVICES HDFC BANK
WE ACCEPT EMI CARDS
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్ర ప్రదేశ్ | హైదరాబాద్ | వరంగల్ | ముంబయి | పూణే | అహ్మదాబాద్ | సూరత్ | వడోదర | ఢిల్లీ | గురుగ్రామ్ | నోయిడా | ఇందిరాపురం | ఫరీదాబాద్ | ఘజియాబాద్
SCAN FOR STORES
విజయవాడ - ఎం జి రోడ్ రజనీ కుమార్ - 96665 03755 ప్రసన్న - 70362 15153
విజయవాడ - ఎన్‌టిఆర్ సర్కిల్ ఈశ్వర్ - 88866 53042 చక్రపాణి - 91333 16947
రాజమండ్రి - జె ఎల్ ఎన్ రోడ్ గౌతం - 91549 03693 అనంత్ - 73373 76206
రాజమండ్రి - ఇన్నిస్‌పేట్ సతీష్ - 88866 74548 నారాయణ - 73373 76253
తిరుపతి - ఎం ఆర్ పల్లి కిరణ్ - 99482 28111 విజయ్ కుమార్ - 87126 35822
తిరుపతి - లీలా మహల్ వేణు - 73373 76215 వెంకటేష్ - 91543 85029
కాకినాడ - అపోలో హాస్పిటల్ ప్రక్కన శివ గంగాధర్ - 91543 16627 నాగశ్రీ - 73373 76220
వైజాగ్ - దొండపర్తి రమేష్ - 99482 41112 కిరణ్ కుమార్ - 91549 03528
Scan to Shop Online www.vijaysales.com
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier. For Paper Finance: Please bring Aadhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance company. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. *In 1+4 Years Comprehensive Warranty, from 2nd Year onwards Visiting Charges, Transportation and Gas Charges extra as applicable.




సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 354

SUNDAY Special | ఆదివారం 16-3-2025

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




### పెద్దలకూ.. ఇమ్యూని'టీకాలు'

మామూలుగా వ్యాక్సిన్లు అంటే పిల్లలకే అని చాలా మంది అనుకుంటారు. కానీ అవి పెద్ద వాళ్లకూ అవసరమవుతాయి. 50 ఏళ్ల వయసు దాటిన దగ్గర్నుంచి తీసుకోవాల్సిన వ్యాక్సిన్లపై కథనం. - 11లో



### చాంపియన్.. ముంబై

మహిళల ప్రీమియర్ లీగ్-3లో ముంబై ఇండియన్స్ మరోసారి చాంపియన్‌గా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్‌లో ముంబై 8 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. నాట్ సివర్ బ్రంట్, కెప్టెన్ హర్మన్ ఆఖరి పోరులో కీలక పాత్ర పోషించారు. - 12లో



### 214 మందిని చంపేశాం

తాము హైజాక్ చేసిన జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని 214 మందిని చంపేశామని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ మిలిటెంట్లు ప్రకటించారు.

వివరాలు 6లో ▸



### అశాంతికి కాంగ్రెసే కారణం

అస్సాంలో అశాంతికి కాంగ్రెసే కారణమని.. ఇక్కడ అభివృద్ధి చేసింది ప్రధాని మోదీయేనని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.


వివరాలు 6లో ▸



### వచ్చే వారమే సునీత రాక!

అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, విల్మోర్ ఎట్టకేలకు భూమికి తిరిగి రానున్నారు.

వివరాలు 6లో ▸




### టెండర్లలో ముస్లింలకు కోటా

ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్లకు 4 శాతం కోటా కల్పించాలని కర్ణాటక మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది.

వివరాలు 6లో ▸

## న్యూస్‌రీల్


### రేపు విజయవాడలో వలంటీర్ల ధర్నా



కూటమి ప్రభుత్వం తమకు చేసిన మోసాన్ని ఎండగట్టేందుకు వలంటీర్లు సోమవారం విజయవాడలో భారీ ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు సిద్ధమయ్యారు.

వివరాలు 3లో ▸

### సీనియర్ ఇంటర్ కెమిస్ట్రీ పేపర్‌లో తప్పిదం



సీనియర్ ఇంటర్ కెమిస్ట్రీ పరీక్షలో ఒక ప్రశ్నలో తప్పిదం చోటుచేసుకుంది. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమవ్వగా.. గంటన్నర తర్వాత ఇంటర్ బోర్డు నుంచి అందిన సమాచారం మేరకు ఆ ప్రశ్నను సవరించారు.

వివరాలు 14లో ▸


### మీ దేశానికో నమస్కారం!



పాలస్తీనాకు మద్దతిచ్చిందంటూ రంజనీ శ్రీనివాసన్ అనే భారత విద్యార్థినిపై అమెరికా ప్రభుత్వం ఉగ్రవాద సానుభూతిపరురాలు అనే ముద్ర వేసి.. ఎఫ్-1 స్టూడెంట్ వీసాను రద్దు చేసింది. దాంతో ఆమె అమెరికా వీసాను 'అప్లాల్' అంటూ వదిలేసి స్వీయ బహిష్కరణ విధించుకొని.. భారత్‌కు తిరిగొచ్చారు.

వివరాలు 6లో ▸

### మీ ఊరు కాదంటున్నారు!



ప్రకాశం జిల్లా నరజాములతండా.. ఆ ఊరికి 150 ఏళ్ల చరిత్ర ఉంది. నాలుగు తరాలుగా గిరిజనులు నివాసం ఉంటున్నారు. అయినా, సరే ఇప్పుడిది మీ ఊరు కాదంటున్నారు అటవీ శాఖ అధికారులు. ప్రాణం పోయినా సరే నరజాములతండా నుంచి కదిలేదని సుగాలీలు తెగేసి చెబుతున్నారు.

వివరాలు 10లో ▸





## ఇదండీ సంగతి




మన పార్టీ వాళ్లను ఏ పార్టీ వాళ్లు చేర్చుకోరు... అది మన పార్టీ అదృష్టం!!

## సీమ హక్కులు 'కృష్ణా'ర్పణం

### రాయలసీమ ఎత్తిపోతల పథకంపై నీలి నీడలు

### పది నెలలుగా పట్టించుకోని చంద్రబాబు సర్కారు

- మనకు హక్కుగా కేటాయించిన 44 వేల క్యూసెక్కుల నీటిని వాడుకుంటున్నామని ఈపీసీ ఎదుట వాదించలేని బేలతనం
- ఫలితంగా పనులు యథాస్థితికి తేవాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఆదేశం
- ఇది రాయలసీమ వాసులకు కూటమి ప్రభుత్వం చేసిన ద్రోహం
- శ్రీశైలంలో 798 అడుగుల్లోనే విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని తోడేస్తున్న తెలంగాణ
- 800 అడుగుల నుంచే సాగుకు నీరు.. ఆ మేరకు అక్రమంగా కొత్త ప్రాజెక్టుల నిర్మాణం
- ప్రాజెక్టులో 854 అడుగుల మేర నీరొస్తేనే మనకు 7 వేల క్యూసెక్కులు
- ఈ లెక్కన 880 అడుగుల మేర నీరెప్పుడు రావాలి? 44 వేల క్యూసెక్కులు ఎప్పుడు తరలించాలి?




- దీన్ని దృష్టిలో పెట్టుకునే వైఎస్ జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకానికి రూపకల్పన
- 800 అడుగుల నుంచే నీళ్లు తీసుకుని 'సీమ' దాహార్తి తీర్చే ప్రాజెక్టు ఇది
- దీనిపైనా బాబుకు అక్కసు.. జగన్‌కు మంచి పేరొస్తుందని ఈర్ష్య

2లో

- తెలంగాణ రైతులతో అప్పట్లో ఎన్జీటీలో కేసులు వేయించిన వైనం
- తెలంగాణలో అనుమతి లేకుండానే పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల
- ఆపేయాలని ఎన్జీటీ ఆదేశం.. రూ.920.85 కోట్ల జరిమానా.. అయినా పనులు కొనసాగిస్తున్న వైనం.. నోరెత్తని చంద్రబాబు ప్రభుత్వం
- బనకచర్ల ప్రాజెక్టు పైనా డ్రామాలు



## ఈనాడు ఆస్తుల జప్తు

### లీజు గడువు ముగిసినా ఖాళీ చేయని ఈనాడు

- విజయవాడలో స్థల యజమానికి రూ.5.2 కోట్లను 6 శాతం వడ్డీతో చెల్లించాలని గతంలో ఆదేశించిన కోర్టు
- పట్టించుకోని ఈనాడు యాజమాన్యం
- దాంతో ఈనాడు ఆస్తుల జప్తు కోరిన బాధితుడు
- గూడవల్లి వద్ద ఉన్న ఆస్తులను జప్తు చేయాల్సిందిగా కోర్టు ఆదేశం
- ఆ ఆస్తులను ఎవరికీ బదలాయించరాదని, తాకట్టుపెట్టడం, విక్రయించడం, బహుమతిగా ఇవ్వడం కుదరదని ఆదేశాలు

14లో

- గతంలో విశాఖ స్థల యజమానికీ ముప్పుతిప్పలు..
- కొనసాగుతున్న ఈనాడు దౌర్జన్యం.. కోర్టులు ఆదేశించినా లెక్కలేనితనం
- ఎవరైనా లీజుకు ఇస్తే అంతే.. ఇక కబ్జానే..
- అందరికీ చెప్పేవి సూక్తులు.. చేసేవి కబ్జాలు..
- విజయవాడ కేసులో ఈనాడు సీఎండీ కిరణ్ వ్యక్తిగత హాజరుకు ఆదేశాలు..
- తదుపరి విచారణ ఈ నెల 20కి వాయిదా

శ్రీకాకుళం జిల్లా టెక్కలి సమీపంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు



## ఉపాధి కూలీలకు డబ్బులివ్వని సర్కారు

- 70 రోజులుగా వేతనాలందక ఇక్కట్లు
- రూ.664 కోట్ల మేర బకాయి
- రాష్ట్రంలో 74 లక్షల మందికి ఈ పథకమే జీవనోపాధి

2లో

### 70 రోజులుగా వేతనాలు లేవు



15 రోజులకు ఒకసారి మా బ్యాంక్ ఖాతాలకు కూలి డబ్బులు జమ చేస్తామన్నారు. ఇప్పటికే 70 రోజులవుతున్నా కూలీ చెల్లించడం లేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వెంటనే అధికారులు స్పందించి వేతనాలు జమ చేయాలి. – గోపాల్, ఉపాధి కూలీ, హాలహర్వి గ్రామం, కర్నూలు జిల్లా

### రెడ్‌బుక్‌పై నిరసన..

### గుంటూరు మేయర్ రాజీనామా



- నిత్యం వేధింపులు, అవమానాలు
- ప్రభుత్వ పెద్దల అండదండలతో ఏమాత్రం లెక్కచేయని నగర కమిషనర్
- ఈ పరిస్థితుల్లో బాధ్యతల్లో కొనసాగలేనంటూ కావటి మనోహర్ ఆవేదన
- కలెక్టర్‌కు రాజీనామా లేఖ
- తుది వరకూ జగన్ వెంటే..

3లో

## అక్టోబర్ 2 నుంచి ఆకస్మిక తనిఖీలు

- స్వచ్ఛత లోపిస్తే చర్యలు తీసుకుంటా
- తణుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు
- సమస్యలు చెప్పుకునేందుకు సామాన్యులకు దక్కని అవకాశం
- సీఎం పర్యటనతో పశువధను వ్యతిరేకిస్తున్న స్థానికుల గృహ నిర్బంధం

సాక్షి, భీమవరం: ఈ ఏడాది అక్టోబర్ రెండో తేదీ తర్వాత నుంచి రాష్ట్రమంతటా ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఎక్కడికి వచ్చేదీ రెండు, మూడు గంటల ముందే తెలియజేస్తామని, ఎమ్మెల్యేలు పరుగెత్తాల్సి వస్తుందని చెప్పారు. స్వచ్ఛత లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో శనివారం



స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు జెడ్పీ బాలుర హైస్కూల్ వద్ద జరిగిన ప్రజావేదికలో ప్రసంగించారు. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, ఇళ్లతో పాటు పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గత పాలకులు చెత్తపైనా పన్నువేస్తే తాము ఎత్తివేశామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం డ్రెయిన్లలో మట్టి కూడా తీయలేదని, 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారని.. ఇందులో 51 లక్షల టన్నుల చెత్త తొలగింపు పూర్తయ్యిందని, అక్టోబర్ రెండో తేదీ నాటికి ఎక్కడా చెత్తలేకుండా చేస్తామని చెప్పారు. 2027 నాటికి 100 శాతం

మిగతా 2వ పేజీలో ▶

## ఆర్బీకేల ఆక్రమణ

### రైతన్నకు అన్యాయం.. కూటమి సర్కార్ నిర్వాకం

### రైతు భరోసా కేంద్రాలను పోలీస్‌స్టేషన్లుగా మార్చుతున్న వైనం

- విత్తు నుంచి విక్రయం వరకు అండగా నిలిచిన ఆర్బీకేలు ఇక కనుమరుగు
- ఉండి, కాళ్లలో ఆర్బీకేల స్థానంలో పోలీస్ స్టేషన్ల ఏర్పాటు
- ఆకివీడు సీఐ కార్యాలయంగా ఆర్బీకే నూతన భవనం
- డిప్యూటీ స్పీకర్ ఒత్తిడితో ఇచ్చామంటున్న అధికార యంత్రాంగం
- ఇతర జిల్లాల్లోనూ ఆర్బీకేలపై కూటమి ప్రజాప్రతినిధుల కన్ను
- ఇప్పటికే ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యమై అన్నదాతల అగచాట్లు




రైతు భరోసా కేంద్రం స్థానంలో ఏర్పాటు చేసిన కాళ్ల పోలీస్ స్టేషన్

సాక్షి, అమరావతి: గ్రామ స్థాయిలో పౌరులకు సేవలందించిన సచివాలయాలను నీరుగార్చడంతో పాటు వలంటీర్ల వ్యవస్థకు ఉద్వాసన పలికిన టీడీపీ కూటమి సర్కారు... డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల భవనాలను (రైతు సేవా కేంద్రాలు) సైతం ఆక్రమిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో విత్తు నుంచి విక్రయం వరకు అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలిచి పల్లె దాటాల్సిన అవసరం లేకుండా భరోసా కల్పించిన ఆర్బీకేలను దర్జాగా కబ్జా చేస్తోంది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఒత్తిడితో పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలోని ఉండి, కాళ్ల, ఆకివీడు ఆర్బీకేలను ఇప్పటికే పోలీస్‌స్టేషన్లుగా మార్చేశారు. ఇదే రీతిలో మిగిలిన జిల్లాల్లోనూ కూటమి నేతల నుంచి ఒత్తిళ్లు వస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆర్బీకే వ్యవస్థను

మిగతా 2వ పేజీలో ▶

## చంద్రబాబును మించిన అవకాశవాది పవన్

### జనసేన ఆవిర్భావ సభలో ఎన్నికల హామీల గురించి ఎందుకు మాట్లాడలేదు?



- నిజాయితీపరుడినని చెప్పుకునే పవన్‌కు జనసేన ఎమ్మెల్యేల దోపిడీ కనిపించదా?
- టీడీపీ పడిపోతుంటే నిలబెట్టామని మాత్రం పవన్ నిజం చెప్పారు
- ఇదే విషయాన్ని మేం మొదట్నుంచి చెబుతూనే ఉన్నాం
- టీడీపీ బీ టీమ్‌గా ఏర్పడ్డ పార్టీ జనసేన
- గెలిచిన ఎమ్మెల్యేల్లో జనసేన నాయకులు ఎంతమంది?
- పిఠాపురంలో టీడీపీ నేత వర్మను వాడుకుని.. ఇప్పుడు ఎగతాళి చేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం


3లో

# సీమ హక్కులు 'కృష్ణా'ర్పణం

## రాయలసీమ ఎత్తిపోతల పథకంపై నీలి నీడలు ■ పది నెలలుగా పట్టించుకోని చంద్రబాబు సర్కారు

**సాక్షి, అమరావతి:** రాయలసీమ, నెల్లూరు జిల్లాల సాగు, తాగునీరు.. చెన్నై తాగు నీటి అవసరాలు తీర్చే లక్ష్యంతో చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం భవితవ్యం కూటమి సర్కారు తీరుతో ప్రశ్నార్థకంగా మారింది. పది నెలలుగా ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మన రాష్ట్రానికి కేటాయించిన నీటిని మాత్రమే వాడుకుంటున్నామని వాదించలేకపోయింది. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం 798 అడుగులు ఉన్నప్పటి నుంచే పొరుగు రాష్ట్రం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని తరలిస్తున్నా, 800 అడుగుల నుంచే ప్రాజెక్టులకు నీటిని తీసుకుంటున్నా.. కొత్తగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగిస్తున్నా అడ్డుచెప్పలేక పోతోంది. 880 అడుగులకు నీళ్లొచ్చినప్పుడు మాత్రమే మనం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా గరిష్ఠంగా హక్కుగా దక్కిన 44 వేల క్యూసెక్కులు తరలించాలంటే ఎన్ని రోజులు ఆగాలని, ఆ మేరకు వరద ఎన్ని రోజులు ఉంటుందని.. ఇలాగైతే ఆ మేరకు నీటిని తరలించడం ఎలా సాధ్యమని గట్టిగా వాదించలేదు. కోటా మేరకు నీటిని వాడుకునేలా గత వైఎస్ జగన్ ప్రభుత్వం రూపొందించిన రాయలసీమ ఎత్తిపోతల పథకంలో ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని నోరు విప్పి చెప్పలేదు. పర్యావరణ అనుమతులు వచ్చేలోగా తాగునీటి పనులు కొనసాగించడంలో ఏమాత్రం తప్పులేదని కూడా వాదించలేదు. ఫలితంగా ఈ ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీ కోసం.. చేసిన పనులను తొలగించి, యథాస్థితికి తేవాలని గత నెల 27న కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఈఏసీ (ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ) ఆదేశించింది. ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న దరఖాస్తుపై ఆ రోజు ఈఏసీ 25వ సమావేశంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ చర్చించింది. ఆ సమావేశంలో చంద్రబాబు ప్రభుత్వం పైన పేర్కొన్న విధంగా సమర్థవంతంగా వాదనలు వినిపించకపోవడం వల్లే రాయలసీమ ఎత్తిపోతలకు శరాఘాతంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్జీటీ) ఆదేశాలను తుంగలో తొక్కి తెలంగాణ సర్కార్ పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పనులను కొనసాగిస్తూ.. కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను హరిస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో 2014–19 మధ్య నాటి చంద్రబాబు సర్కార్ రెండు కళ్ల సిద్ధాంతంతో రాజకీయ, ఓటుకు నోటు కేసుతో వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు తాకట్టు పెట్టిన తరహాలోనే ఇప్పుడూ వ్యవహరిస్తోందంటూ రైతులు మండిపడుతున్నారు.

> రాయలసీమకు హక్కుగా కేటాయించిన కృష్ణా జలాలను వాడుకునే విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేతకానితనంతో చోద్యం చూస్తోంది. పొరుగు రాష్ట్రం తెలంగాణ యథేచ్ఛగా అనుమతి లేకుండా నీటిని తరలించుకుపోతున్నా, ఇంకా అదనంగా దండుకోవడానికి ప్రాజెక్టులు నిర్మిస్తున్నా... ఏమాత్రం అడ్డు చెప్పకపోవడం విస్తుగొలుపుతోంది. మాకు కేటాయించిన నీటిని మేము తీసుకెళ్లే ప్రయత్నం చేయడం ఎలా తప్పవుతుందని ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ ఎదుట గట్టిగా నోరు విప్పి వాదించలేదు. ఎవరి మేలు కోసం.. ఎందుకీ ఈ బేలతనం? సీమపై కోపమా? లేక వైఎస్ జగన్‌కు పేరొస్తుందని కుళ్లా..?



### తాగునీటి పనులకూ బ్రేక్

చెన్నైకి 15 టీఎంసీలు, రాయలసీమలో దుర్భిక్ష ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే పనులను తొలి దశలో చేపట్టాలని 2023 ఆగస్టు 11న నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్ణయించింది. చెన్నైకి నీటిని సరఫరా చేయాలంటే.. తెలుగుగంగ ప్రధాన కాలువపై ఉన్న వెలిగోడు రిజర్వాయర్ (9.5 టీఎంసీలు), సోమశిల (17.33 టీఎంసీలు), కండలేరు (8.4 టీఎంసీలు) రిజర్వాయర్‌లలో మొత్తంగా కనీసం 35.23 టీఎంసీలు నిల్వ ఉండాలి. అప్పుడే చెన్నైకి 15 టీఎంసీలను సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. దీనికి తోడు రాయలసీమలోని దుర్భిక్ష ప్రాంతాలకు తాగునీటి కోసం 8.6 టీఎంసీలు వెరసి 58.83 టీఎంసీలు (35.23+15+8.6) శ్రీశైలం నుంచి తరలించాలని ప్రభుత్వానికి జల వనరుల శాఖ అధికారులు ప్రతిపాదన పంపారు. రాయలసీమ ఎత్తిపోతలలో తాగు నీటి కోసం తరలించడానికి అవసరమైన పనులను చేపట్టడానికి అనుమతి ఇవ్వాలన్న అధికారుల ప్రతిపాదనపై ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఆ మేరకు అధికారులు పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ పనులను ఏమాత్రం పట్టించుకోలేదు. పది నెలలుగా తీవ్ర నిర్లక్ష్యం చేయడం ద్వారా రాయలసీమకు తీరని ద్రోహం చేసింది. ఇదే సమయంలో ఫిబ్రవరి 27న కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నిర్వహించిన ఈఏసీ సమావేశంలో చంద్రబాబు ప్రభుత్వం సమర్థవంతంగా వాదనలు విన్పించలేదు. దీంతో రాయలసీమ ఎత్తిపోతల తొలి దశ పనులకు బ్రేక్ పడినట్లయింది.

### 'బనకచర్ల' ప్రాజెక్టుపైనా డ్రామాలు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బనకచర్ల ప్రాజెక్టుపైనా నాటకాలాడుతున్నారని స్పష్టమవుతోంది. పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్తామని, సముద్రంలోకి పోయే వృథా నీటిని సీమకు తీసుకెళ్తామంటే అభ్యంతరం చెప్పొద్దని ఓవైపు చెబుతూనే.. మరోవైపు తన శిష్యుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వారా అభ్యంతరాలు లేవనెత్తేలా కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మాటలే ఇందుకు నిదర్శనం. కేవలం ప్రచారం కోసం మాత్రమే చంద్రబాబు ఈ ప్రాజెక్టును ఉపయోగించుకుంటున్నారని ఇట్టే అర్థమవుతోంది.

### నిర్విఘ్నంగా పాలమూరు- రంగారెడ్డి పనులు

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి రోజుకు 1.5 టీఎంసీల చొప్పున 60 రోజుల్లో 90 టీఎంసీలు తరలించేలా రూ.35,200 కోట్ల వ్యయంతో పాలమూరు–రంగారెడ్డి, రోజుకు 0.5 టీఎంసీల చొప్పున 60 రోజుల్లో 30 టీఎంసీలు తరలించేలా డిండి ఎత్తిపోతలను రూ.6,190 కోట్ల వ్యయంతో 2015 జూన్10న తెలంగాణ సర్కార్ చేపట్టింది. మన రాష్ట్ర హక్కులకు విఘాతం కలిగించే ఈ ప్రాజెక్టులపై అప్పటి చంద్రబాబు సర్కార్ అభ్యంతరం చెప్పలేదు. ఈ రెండు ఎత్తిపోతల పథకాల వల్ల ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన జలాలు దక్కవని.. ఏపీకి చెందిన రైతులు 2021లో ఎన్జీటీ (చెన్నై బెంచ్)ని ఆశ్రయించారు. ఈ కేసులో రైతులతో నాటి వైఎస్సార్‌సీపీ సర్కార్ జత కలిసింది. ఆ రెండు ఎత్తిపోతలకు నీటి కేటాయింపులే లేవని.. వాటి వల్ల శ్రీశైలం, సాగర్‌పై ఆధారపడ్డ ఆయకట్టుతోపాటు కృష్ణా డెల్టా కూడా నీటి కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతుందని వాదించింది. దీంతో ఏకీభవించిన ఎన్జీటీ తక్షణమే పనులు నిలుపుదల చేయాలని తెలంగాణ సర్కార్‌ను ఆదేశిస్తూ 2021 అక్టోబర్ 29న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ పనులు చేస్తుండటంతో 2022 డిసెంబర్ 22న తెలంగాణ సర్కార్‌కు రూ.920.85 కోట్ల జరిమానా సైతం విధించింది. అయినప్పటికీ వాటిని తుంగలో తొక్కి తెలంగాణ సర్కార్ యథేచ్ఛగా పనులు చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోకపోవడం గమనార్హం.

### హక్కులను కాపాడుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల

- ఉమ్మడి ప్రాజెక్టు శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 841 అడుగుల ఎత్తులో అమర్చారు. శ్రీశైలంలో 880 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో నీరు నిల్వ ఉన్నప్పుడే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ప్రస్తుత డిజైన్ మేరకు 44 వేల క్యూసెక్కులు తరలించే అవకాశం ఉంటుంది. 854 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 7 వేలు, 841 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 2 వేల క్యూసెక్కులు మాత్రమే తరలించే అవకాశం ఉంటుంది. శ్రీశైలంలో 841 అడుగుల కంటే దిగువన నీటి మట్టం ఉంటే చుక్క నీటిని కూడా తీసుకోలేం. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా చెన్నైకి 15 టీఎంసీలు, ఎస్సార్బీసీకి 19, తెలుగు గంగకు 29, గాలేరు–నగరికి 38.. మొత్తంగా 101 టీఎంసీలు సరఫరా చేయాలి.
- రాష్ట్ర విభజన నేపథ్యంలో కృష్ణా బోర్డు పరిధిని నిర్దేశించే వరకు శ్రీశైలం ప్రాజెక్టును ఏపీ, నాగార్జునసాగర్‌ను తెలంగాణ నిర్వహించాలని కేంద్రం ఆదేశించింది. కానీ.. శ్రీశైలం ఎడమ గట్టు కేంద్రం తమ భూభాగంలో ఉందని తెలంగాణ సర్కార్ దాన్ని తన అధీనంలోకి తీసుకున్నా.. ఆ రాష్ట్రంలో రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చంద్రబాబు సర్కార్ నోరు మెదపలేదు. ఫలితంగా కృష్ణా బోర్డు కేటాయింపులు చేయకున్నా, దిగువన నీటి అవసరాలు లేకున్నా తెలంగాణ సర్కార్ ఏకపక్షంగా శ్రీశైలం జలాశయంలో 798 అడుగుల నుంచే ఎడమ గట్టు కేంద్రం నుంచి విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు నీటిని తరలిస్తూ ప్రాజెక్టును ఖాళీ చేస్తూ వస్తోంది. 800 అడుగుల నుంచే నీటిని తరలించేలా అక్రమంగా ప్రాజెక్టులు నిర్మిస్తోంది.
- తెలంగాణ సర్కార్ ఎలాంటి అనుమతి తీసుకోకుండా 2015లో కల్వకుర్తి ఎత్తిపోతల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు శ్రీశైలం నుంచి రోజుకు 2 టీఎంసీలు తరలించేలా పాలమూరు–రంగారెడ్డి, డిండి ఎత్తిపోతలను చేపట్టినా నాటి చంద్రబాబు సర్కార్ అడ్డుకోలేదు. ఇలా తెలంగాణ సర్కార్ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తుండటం వల్ల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కింద ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఉన్నా సరే వాడుకోలేని దుస్థితి నెలకొంది. వర్షాభావ పరిస్థితుల్లో రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో సాగు నీటి మాట దేవుడెరుగు గుక్కెడు తాగు నీటికి సైతం తల్లడిల్లాల్సిన దయనీయ పరిస్థితి.
- తడారిన గొంతులను తడిపేందుకు.. హక్కుగా దక్కిన నీటిని వాడుకోవడానికే తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నుంచి రోజుకు 3 టీఎంసీల చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి ఎత్తిపోసేలా రూ.3,825 కోట్ల వ్యయంతో 2020 మే 5న రాయలసీమ ఎత్తిపోతలను చేపట్టడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తద్వారా చెన్నైకి 15 టీఎంసీలు సరఫరా చేయడం, ప్రాజెక్టుల కింద 9.6 లక్షల ఎకరాలకు నీళ్లందించాలన్నది లక్ష్యం.
- ఈ నేపథ్యంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎక్కడ మంచి పేరొస్తుందోననే ఈర్ష్యతో.. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందంటూ ఎన్జీటీ (చెన్నై) బెంచ్‌లో తెలంగాణ ప్రాంతంలోని రైతులతో టీడీపీ నేతలు అప్పట్లో రిట్ పిటిషన్ దాఖలు చేయించారు. దీనిపై విచారించిన ఎన్జీటీ పర్యావరణ అనుమతి తీసుకుని, ఆ పనులు చేపట్టాలంటూ 2020 అక్టోబర్ 29న ఆదేశించింది.

### క్లుప్తంగా...

#### రాష్ట్రంలో 8 వాటర్ ఎయిరోడ్రమ్స్!

- సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం కన్సల్టెన్సీ నియామకానికి టెండర్ల ఆహ్వానం

**సాక్షి, అమరావతి:** కేంద్రం తీసుకొచ్చిన ఉడాన్–ఆర్‌సీఎస్ (ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్–రీజనల్ కనెక్టివిటీ స్కీం) కింద రాష్ట్రంలోని ఎనిమిది ప్రాంతాల్లో వాటర్ ఎయిరోడ్రమ్స్ నిర్మించి సీప్లేన్ సదుపాయం అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. భూమి మీద రన్‌వే నిర్మాణం అవసరం లేకుండా నేరుగా నీటిపై విమానాలు దిగే విధంగా వాటర్ ఎయిరోడ్రమ్స్‌ను ఏర్పాటుచేస్తారు. విజయవాడ ప్రకాశం బ్యారేజ్, అరకు, లంబసింగి, రుషికొండ, కాకినాడ, కోనసీమలో గోదావరి బ్యాక్ వాటర్, తిరుపతి, శ్రీశైలంలలో వాటర్ ఎయిరోడ్రమ్స్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ ఎనిమిది చోట్ల 365 రోజులు తగినంత నీటి నిల్వ ఉండే రిజర్వాయర్లు, భారీ జలాశయాలు, బ్యాక్ వాటర్, సముద్రం వంటి ప్రాంతాలను ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) ఎంపిక చేసింది. ఈ ఎనిమిది చోట్ల వాటర్ ఎయిరోడ్రమ్స్ నిర్మాణంపై సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల అధ్యయనం చేసే బాధ్యతను ఏపీఏడీసీఎల్ ఒక కన్సల్టెన్సీకి అప్పగించనుంది. ఈ మేరకు కన్సల్టెన్సీ నియామకం కోసం ఆసక్తిగల సంస్థల నుంచి ఏపీఏడీసీఎల్ టెండర్లను ఆహ్వానించింది. ఆసక్తిగల సంస్థలు ఈ నెల 24వ తేదీలోగా బిడ్లు దాఖలు చేయాలని సూచించింది.

#### మెప్మాలోకి 402 మంది వార్డు కార్యదర్శులు

**సాక్షి, అమరావతి:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో విధులు నిర్వహించేందుకు 402మంది వార్డు సచివాలయ కార్యదర్శులను నియమించనున్నారు. మెప్మాలో 279 కమ్యూనిటీ ఆర్గనైజర్ పోస్టులను, 123 సుయోగ్ సెంటర్లలోని ఖాళీలను వార్డు కార్యదర్శులతో భర్తీ చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. ఈ మేరకు జీవీఎంసీ, వీఎంసీతో సహా అన్ని యూఎల్బీల్లోని ప్రాజెక్టు డైరెక్టర్లు సిబ్బందిని కేటాయించాల్సిందిగా మెప్మా ఎండీ తేజ్ భరత్ ఆదేశించారు.

#### లిఫ్ట్ నిర్మాణానికి 21 రోజుల్లోగా అనుమతి

**సాక్షి, అమరావతి:** ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ చట్టంలో సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్పీడ్ ఆఫ్ బిజినెస్‌లో భాగంగా లిఫ్టులు, ఎస్కలేటర్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రభుత్వ అనుమతులకు నిర్దిష్టమైన కాల పరిమితిని విధించింది. దీని ప్రకారం లిఫ్టులు ఎస్కలేటర్లకు సంబంధించిన వివిధ అనుమతులను 15 నుంచి 21 రోజుల్లోగా ఇవ్వాలని.. లేని పక్షంలో రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.5,000 పెనాల్టీ విధించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఉపాధి కూలీలకు డబ్బులివ్వని సర్కారు

## 70 రోజులుగా వేతనాలందక ఇక్కట్లు

**సాక్షి, అమరావతి:** గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసిన కూలీలకు 70 రోజులుగా వేతనాల చెల్లింపులు నిలిచిపోయాయి. ఈ ఏడాది జనవరి 9 తర్వాత పనులు చేసిన కూలీలకు ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదు. 65 రోజులపాటు చేసిన పనులకు సంబంధించి దాదాపు రూ.664 కోట్లను కూలీలకు చెల్లించాల్సి ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో పేదలు ఉపాధి హామీ పనులపైనే ఆధారపడుతుంటారు. వ్యవసాయ పనులు పూర్తిగా తగ్గిపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల నుంచి 6 లక్షల మంది పేదలు ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్నారు.

**74 లక్షల మందికి ఈ పనులే ఆధారం**

ప్రభుత్వ లెక్కల ప్రకారం.. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 57.87 లక్షల కుటుంబాలకు చెందిన 97.35 లక్షల మంది ఉపాధి హామీ పథకంలో పేర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో ఏటా 46 నుంచి 47 లక్షల కుటుంబాలు వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 46.51 లక్షల కుటుంబాలకు చెందిన 74 లక్షల మంది ఉపాధి పనుల్లో పాల్గొన్నారు. వీరిలో 60 శాతానికి పైగా మహిళలే. దీనిని బట్టి గ్రామీణ ప్రాంతాల్లో సగం కుటుంబాలు ఉపాధి హామీ పథకంపైనే ఆధారపడుతున్నాయి. ఎందరికో జీవనోపాధి కల్పిస్తున్న ఈ పథకం అమలులో కూటమి ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందో అర్థమవుతోందని కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు.



టెక్కలి సమీపాన ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

### ఉద్యోగులకూ వేతనాలు కరువే..?

**15వ తేదీ ముగిసినా 5వేల మందికి అందని జీతాలు**

**సాక్షి, అమరావతి:** నెలలో సగం రోజులు గడిచిపోయినా గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించలేదు. ఉపాధి హామీ పథకం నిర్వహణ కోసం మండల స్థాయిలో కంప్యూటర్ సెంటర్లు(ఎంసీసీ) నుంచి మొదలై జిల్లా స్థాయిలో డ్వామా కార్యాలయాలు, రాష్ట్ర స్థాయిలోని గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో ఫిక్సిడ్ టెన్యూర్ ఎంప్లాయీస్(ఎఫ్‌టీఈ) కేటగిరీలో కలిపి ఐదు వేల మందికి పైగా ఉద్యోగులు పని చేస్తుంటారు. ఎంసీసీల్లో పని చేసే ఎఫ్‌టీఈ కేటగిరీ ఉద్యోగుల్లో టెక్నికల్ అసిస్టెంట్ల(టీఏ) నుంచి రాష్ట్ర స్థాయి కార్యాలయంలో పనిచేసే వివిధ స్థాయి ఎఫ్‌టీఈ ఉద్యోగుల వరకు ఫిబ్రవరి నెలకు సంబంధించిన వేతనాలను మార్చి 15వ తేదీ సాయంత్రం వరకు చెల్లించలేదు. ఆయా ఉద్యోగులకు చాలా తక్కువ మొత్తంలో వేతనాలు ఉన్నాయని, వాటిని సక్రమంగా చెల్లించకపోతే ఎలా జీవించాలని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు.

#### పెండింగ్ వేతనాలు ఇవ్వాలి..



నాలుగు వారాలు పని చేశాం. రోజూ ఆటోలో బాడిగ రూ.20 ఇచ్చి వెళ్లాం. మేం చేసిన పనికి రావాల్సిన కూలి కోసం రోజూ మేట్‌లను అడుగుతున్నాం. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి.
– పసుపులేటి బ్రహ్మయ్య, ఉపాధి కూలీ, చాగంటివారిపాలెం, పల్నాడు జిల్లా

#### రూపాయి కూడా ఇవ్వడం లేదు



రోజూ ఉపాధి పనికి వస్తున్నాం. ఐదారు వారాల నుంచి ఒక్క రూపాయి కూడా అందడం లేదు. పనిచేస్తున్న దగ్గర కనీసం నీడ సదుపాయం కూడా లేదు. సకాలంలో వేతనాలు అందజేసి, పని దగ్గర మౌలిక వసతులు కల్పించాలి.
– జి.విజయలక్ష్మి, ఉపాధి కూలీ, శ్యామసుందరపురం, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా

#### పైసా ఇవ్వలేదు



ఉపాధి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నా. గతంలో వారానికి ఓసారి డబ్బు పడేది. ఇప్పుడు రెండు నెలలుగా కూలీ డబ్బులు ఇవ్వలేదు. కుటుంబం గడవడం కష్టంగా ఉంది. పిల్లల్ని ఎలా పోషించాలో తెలియడం లేదు.
– కుమార్, ఉపాధి కూలీ, చిట్టమూరు, తిరుపతి జిల్లా

# అక్టోబరు 2 నుంచి ఆకస్మిక తనిఖీలు

▶ మొదటి పేజీ తరువాయి

మురుగునీటిని శుద్ధిచేసి వ్యవసాయానికి వాడతామని తెలిపారు.



ప్రజావేదికలో సీఎంకు సమస్యలు చెప్పేందుకు ప్రయత్నిస్తున్న యువకుడిని అడ్డుకుని కూర్చోబెడుతున్న పోలీసులు

### విభాగాల వారీగా స్వచ్ఛాంధ్ర ర్యాంకింగ్‌లు..

ఇక స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి విభాగానికీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ ర్యాంకింగ్స్ తయారు చేశామని చంద్రబాబు వెల్లడించారు. మున్సిపల్ శాఖకు 20 పాయింట్లు, పంచాయతీరాజ్‌కు 28, విద్యాశాఖకు 14, టూరిజంకు 11, పరిశ్రమలకు 13, హాస్టళ్లకు 11, ఎండోమెంట్‌కు 11, ఆస్పత్రులకు 9, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌కు 5, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లకు 7, మార్కెట్లకు 9, హైవేలకు 3, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 7 పాయింట్లు చొప్పున ఇచ్చినట్లు తెలిపారు. అలాగే, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో కూడా జిల్లాల వారీగా పాయింట్లు ఇచ్చామన్నారు. అంతకుముందు.. తణుకు కూరగాయల హోల్‌సేల్ మార్కెట్‌ను చంద్రబాబు పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎన్టీఆర్ పార్కులో చెత్తను ఊడ్చారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఇదిలా ఉంటే.. చంద్రబాబుకు తమ గోడు చెప్పుకోవాలనుకున్న సామాన్యులకు మైక్ ఇవ్వకపోవడంతో వారు నిరాశ చెందారు. ఓ దశలో చంద్రబాబే స్వయంగా ఓ యువకుడిని కూర్చోమని గట్టిగా చెప్పారు. మరోవైపు.. ఎండలో దూరప్రాంతాల నుంచి వచ్చిన వారికి భోజనాలు లేకపోవడంతో వారు ఉసూరుమంటూ వెనుదిరిగారు. ఇక నరసాపురం నియోజకవర్గంలో గీత కార్మికులకు కేటాయించిన మూడు మద్యం దుకాణాలను శెట్టిబలిజ సామాజికవర్గం వారికి దక్కకుండా బినామీ పేర్లతో కొట్టేశారని మొగల్తూరు మండలానికి చెందిన కొందరు చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చి తమకు న్యాయం చేయాలని కోరారు.

#### పోలీసు ఆంక్షలతో ప్రజల ఇక్కట్లు..

**ఇదిలా ఉంటే.. చంద్రబాబు పర్యటన సందర్భంగా పోలీస్ ఆంక్షలతో తణుకు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే ఇక్కడ నిత్యం జరుగుతున్న పశువధను నిరసిస్తూ కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న స్థానిక కొండాలమ్మ పుంత, మహాలక్ష్మీనగర్ ప్రాంతాల ప్రజలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వారెవరూ బయటకు రాకుండా పోలీసులను కాపలా పెట్టారు.**

# ఆర్బీకేల ఆక్రమణ

▶ మొదటి పేజీ తరువాయి

నిర్వీర్యం చేసిన సీఎం చంద్రబాబు.. వాటి ఉనికే లేకుండా చేయాలనే కుట్రతో ఆ భవనాలను వివిధ శాఖలకు కేటాయిస్తుండటంపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.



ఆకివీడు రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆకివీడు పోలీస్ సర్కిల్ కార్యాలయం



ఉండి రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్

### జగన్ ముద్ర చెరిపేయడమే లక్ష్యం..!

సచివాలయాలు.. వలంటీర్లు... ఆర్బీకేల పేరు చెబితే చాలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తుకొస్తారు! ప్రజల ముంగిటే పౌరసేవలు అందించాలన్న సంకల్పంతో ప్రతి రెండువేల జనాభాకు ఓ సచివాలయం.. వాటికి అనుబంధంగా రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో ఒకేసారి 10,778 ఆర్బీకేలను నెలకొల్పి వాటి ద్వారా గ్రామ స్థాయిలో రైతులకు సేవలందించేందుకు పట్టభద్రులైన 15,667 మంది వ్యవసాయ, ఉద్యాన, పట్టు, మత్స్య, వెటర్నరీ సహాయకులను నియమించారు. రైతులకు ఎనలేని సేవలందిస్తున్న వీటిని నిర్వీర్యం చేయడం ద్వారా వైఎస్ జగన్ ముద్రను చెరిపేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కుట్రలకు తెరతీసింది.

### రైతన్న ఇక ఎటు వెళ్లాలి..?

గతంలో రైతన్నలు గ్రామ చావిడి, కూడలి లేదా కాలువ గట్లపై కూర్చొని కష్టసుఖాలు చెప్పుకునేవారు. ఆర్బీకేల ఏర్పాటుతో అన్నదాతలు వాటిని తమ సొంత ఇంటి మాదిరిగా భావించారు. తమ కోసం ప్రవేశపెట్టిన విప్లవాత్మక వ్యవస్థను ఎంతో ఆదరించారు. రైతన్నలు ఉదయం పొలానికి వెళ్లే ముందు.. సాయంత్రం తిరిగి వచ్చేటప్పుడు ఆర్బీకేలో అడుగు పెట్టడం ఆనవాయితీగా మారింది. విత్తనాలు, ఎరువులు, ఈ–క్రాప్, రైతు భరోసా, పంట రుణాలు, సున్నా వడ్డీ రాయితీ.. ఇలా ప్రతి ఒక్క సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిశ్చింతగా పొలం పనుల్లో నిమగ్నమయ్యేవారు. వివిధ రకాల వ్యవసాయ సంబంధిత మేగజైన్స్‌తోపాటు స్మార్ట్ టీవీ ద్వారా పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు అందేవి. డిజిటల్ కియోస్కుల ద్వారా తమకు కావాల్సిన ఉత్పాదకాలను బుక్ చేసుకుని వాతావరణ, మార్కెట్ ధరల సమాచారాన్ని తెలుసుకునేవారు. అన్నదాతలకు గ్రామాల్లో సేవలందించేందుకు రూ.2,260 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో 10,252 ఆర్బీకేల నూతన భవన నిర్మాణాలను కూడా గత ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే రూ.1,165 కోట్ల వ్యయంతో 4,865 భవనాలు పూర్తయి కొన్ని చోట్ల ఆర్బీకేల కార్యకలాపాలు కొనసాగుతుండగా, మరికొన్ని భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మరో 5,387 భవనాల్లో నిర్మాణాలు దాదాపు 80 – 90 శాతం పూర్తి అయ్యాయి. కొద్దిపాటి నిధులిస్తే చాలు పూర్తయ్యే దశలో ఉండగా కూటమి ప్రభుత్వం రావడంతో నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి.

#### ఖాళీ చేయించి ఆక్రమణ..

రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఇప్పటికే పూర్తయిన సొంత భవనాల్లో ఆర్బీకేలు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా మరికొన్ని చోట్ల ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయి. వీటిని స్వాధీనం చేసుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం సిద్ధమైంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉండి, కాళ్ల ప్రాంతాల్లో ఆర్బీకేల సిబ్బందిని సచివాలయాల్లోకి తరలించి అక్కడ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఆకివీడులో నూతనంగా నిర్మించిన ఆర్బీకే భవనాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంగా మార్చేశారు. ఇదే రీతిలో మిగిలిన జిల్లాల్లో ప్రధానంగా మండల కేంద్రాల్లో ఉన్న ఆర్బీకే భవనాలను పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర శాఖలకు కేటాయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన భవనాలను ఇతర అవసరాలకు వినియోగించుకునేలా ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. మరోవైపు నిర్మాణం పూర్తయిన భవనాల్లో మండల వ్యవసాయ అధికారులు (ఎంఏవో) కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు వ్యవసాయ శాఖ శక్తిమేర ప్రయత్నిస్తోంది. ఇతర డిపార్టుమెంట్లు స్వాధీనం చేసుకున్న చోట ఆర్బీకేల సిబ్బందికి సచివాలయాల్లో ఓ మూలన సీటు కేటాయించడంతో రైతులకు సకాలంలో సేవలందక పడరాని పాట్లు పడుతున్నారు.



## తక్కువ స్థాయి భూకంపాలే ఎక్కువ

దేశంలో తక్కువ స్థాయి తీవ్రత ఉండే భూకంపాల గత దశాబ్ద కాలంలో ఎక్కువగా వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3 నుంచి 5 లోపు తీవ్రత ఉండే భూ కంపాల సంఖ్య 2010-14తో పోలిస్తే 2020-24 మధ్య రెండు రెట్లకుపైగా పెరిగింది. భూకంపాల సంఖ్య పెరిగినా భూకంప మండలాల సంఖ్య మాత్రం పెరగలేదు. 6కుపైన తీవ్రత ఉండే భూకంపాలు బాగా తగ్గాయి.

| భూకంప తీవ్రత | 2010 2014 | 2015 2019 | 2020 2024 |
|---|---|---|---|
| 3 కంటే తక్కువ | 424 | 244 | 1,344 |
| 3 నుంచి 3.9 | 1,119 | 1,224 | 3,205 |
| 4 నుంచి 4.9 | 1,663 | 2,203 | 2,408 |
| 5 నుంచి 5.9 | 471 | 354 | 263 |
| 6 కంటే తక్కువ | 26 | 24 | 19 |

ఆధారం: లోక్‌సభలో కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ

# ‘ఘోస్ట్ ఫిషింగ్’పై యుద్ధం!

## పాడైపోయిన వలలను సముద్రంలోకి విసిరేస్తున్న మత్స్యకారులు

- వీటిలో చిక్కుకొని మృత్యువాత పడుతున్న చేపలు, తాబేళ్లు
- 4 ఏళ్లలో 5.5 టన్నుల వలలు సేకరించిన ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా
- ఏపీ, ఒడిశా తీరంలో 15 ఘోస్ట్ ఫిషింగ్ హాట్ స్పాట్‌ల గుర్తింపు
- జెట్టీలు, హార్బర్లలో రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు సన్నాహాలు



వలల వ్యర్థాల్లో చిక్కుకుని మృతిచెందిన తాబేళ్లు, చేపలు

ప్లాస్టిక్ వ్యర్థాల్ని సేకరించిన ఎఫ్ఎస్ఐ బృందాలు

సాక్షి, విశాఖపట్నం: ఘోస్ట్ ఫిషింగ్... ఇది మత్స్య సంపదను హరిస్తోంది. సముద్ర వాతావరణానికి విఘాతం కలిగిస్తోంది. పర్యావరణ సమతుల్యతని దెబ్బతీస్తోంది. ఇంతలా హాని చేస్తున్న ఈ ఘోస్ట్ ఫిషింగ్ అంటే ఏమిటి..? దీనికి కారణమెవరు అని ఆలోచిస్తే.. గంగమ్మ ఒడిలో జీవనం సాగిస్తున్న మత్స్యకారులవైపే వేళ్లన్నీ చూపిస్తున్నాయి. అందుకే.. వారిలో చైతన్యం తీసుకొచ్చి మత్స్య సంపదకు ముప్పు వాటిల్లకుండా చర్యలు తీసుకునేందుకు ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఐ) నడుం బిగించింది.

### ఘోస్ట్ ఫిషింగ్ అంటే..?

వేటకు వెళ్లిన మత్స్యకారులు పాడైపోయిన వలలను ఒడ్డుకు తీసుకురాకుండా సముద్రంలోనే పడేస్తుంటారు. వలలను ప్లాస్టిక్, నైలాన్‌తో తయారు చేయడం వల్ల వందల సంవత్సరాల వరకు మట్టిలో కలిసిపోవు. ఆ వలల్లో చేపలు, తాబేళ్లు, సముద్ర జీవులు చిక్కుకుంటాయి. అవి బయటికి రాలేక చివరికి మృత్యువాత పడుతున్నాయి. దీన్నే ఘోస్ట్ ఫిషింగ్ అని అంటారు.

### ఎఫ్ఎస్ఐ ఏం చేసింది.?

విశాఖ కేంద్రంగా ఎఫ్ఎస్ఐ సముద్రంలో మత్స్య సంపదపై నిరంతరం పరిశోధనలు చేస్తుంది. తమ సర్వే వెసల్స్ మత్స్యషికారిపై పరిశోధనలకు వెళ్లినప్పుడు వలల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు... ముఖ్యంగా ఫిషింగ్ నెట్స్ పెద్ద ఎత్తున లభ్యమయ్యాయి. ఈ విషమ పరిస్థితిపై పరిశోధనలు ప్రారంభించింది. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాల్లో వ్యర్థాల గుర్తింపు, వెలికితీత, మత్స్యరాశులపై వాటి ప్రభావం తదితర అంశాలపై 2021 ఏప్రిల్ నుంచి సర్వే ప్రారంభించింది. 2024 చివరి వరకు కొనసాగిన ఈ సర్వేలో ఏకంగా 5,562 కేజీల వ్యర్థాలు దొరికాయి. ఇది చాలా ప్రమాదకరమని గ్రహించి.. అవి దొరికిన ప్రాంతాల్ని హాట్‌స్పాట్‌లుగా గుర్తించింది. అప్పటి నుంచి గ్లోలిట్టర్ పార్టనర్‌షిప్(జీఎల్‌పీ) కార్యక్రమానికి ఎఫ్ఎస్ఐ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సర్వే నౌకలు మెరైన్ ప్లాస్టిక్ లిట్టర్/అబాండన్డ్ లాస్ట్ లేదా డిస్కార్డెడ్ ఫిషింగ్ గేర్లు (ఏఎల్‌డీఎఫ్‌జీ) పేరుతో అధ్యయనం నిర్వహించాయి. మరో మూడేళ్లపాటు ఈ ప్రక్రియ కొనసాగనుంది.

### మత్స్యకారులకు అవగాహన

సర్వేలో వెల్లడైన అంశాలను మత్స్యకారులు, బోటు ఆపరేటర్లకు తెలియజేసి వ్యర్థాలను సముద్ర జలాల్లో పడేయవద్దంటూ ఎఫ్ఎస్ఐ విశాఖ జోన్ డైరెక్టర్ భామిరెడ్డి, శాస్త్రవేత్త జీవీఏ ప్రసాద్ కలిసి హాట్‌స్పాట్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 400 నాటికల్ మైళ్ల దూరంలో నౌకలు సర్వే చేసినప్పుడు దొరికిన వలల వ్యర్థాలు చేస్తున్న కీడుకు సంబంధించిన వీడియోలను మత్స్యకారులకు చూపిస్తూ వారిని చైతన్యపరుస్తున్నారు.

### రీసైక్లింగ్ యూనిట్లకు ప్రణాళికలు

ఎఫ్ఎస్ఐ చేపట్టిన జీఎల్‌పీ ప్రాజెక్టుకు దేశవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. సముద్ర అధ్యయనం, పర్యావరణ మంత్రిత్వ శాఖల నుంచి ప్రశంసలు లభించడమేకాకుండా.. ఈ ప్రాజెక్టుని సీరియస్‌గా అమలు చేసేందుకు సిద్ధమయ్యాయి. సముద్రంలో వేటకు వెళ్లే సమయంలో వలలో పడిన ప్లాస్టిక్ వ్యర్థాల్ని మత్స్యకారులు బయటకు తీసుకొచ్చేందుకు అవగాహన కల్పించడమే కాకుండా.. ప్రోత్సాహకాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. సేకరించిన వ్యర్థాలను పునర్వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న ఫిషింగ్ హార్బర్‌లు, ఫిష్ ల్యాండింగ్ జెట్టీల వద్ద రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఇందుకు నిధులు కేటాయించే అవకాశం ఉంది.

**ఘోస్ట్ ఫిషింగ్ హాట్ స్పాట్స్ ఇలా..**

| రాష్ట్రం | ఘోస్ట్‌ఫిషింగ్ హాట్‌స్పాట్ | దొరికిన వలల వ్యర్థాలు(కిలోల్లో) |
|---|---|---|
| ఏపీ | కాకినాడ | 15 |
| ఏపీ | పెంటకోట | 250 |
| ఏపీ | పూడిమడక | 872 |
| ఏపీ | విశాఖపట్నం | 368 |
| ఏపీ | భీమిలి | 1,072 |
| ఏపీ | చింతపల్లి | 300 |
| ఏపీ | కళింగపట్నం | 280 |
| ఏపీ | కవిటి | 50 |
| ఏపీ | కుప్పిలి | 80 |
| ఏపీ | బారువా | 10 |
| ఒడిశా | గంజాం | 100 |
| ఒడిశా | చిలకా | 90 |
| ఒడిశా | గోపాల్‌పూర్ | 25 |
| ఒడిశా | పూరీ | 50 |
| ఒడిశా | సౌత్ ఈస్ట్ ఆఫ్ పారాదీప్ | 2,000 |
| మొత్తం | 15 | 5,562 |

### ఘోస్ట్ ఫిషింగ్ తగ్గితేనే మత్స్య సంపదకు మనుగడ



చేపల వేట సమయంలో తెగిన వలలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర సామగ్రిని సముద్రంలో మత్స్యకారులు పడేస్తున్నారు. వాటిల్లో చిక్కుకుని చిరు చేపలు, పీతలు, రొయ్యలు, తాబేళ్లు వంటివి చనిపోతున్నాయి. మా అంచనా ప్రకారం సముద్ర జలాల్లో వ్యర్థాల కారణంగా 3 నుంచి 5 శాతం మేర మత్స్య దిగుబడులు తగ్గే ప్రమాదముంది. ఉపరితలంపై తేలియాడే పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు, తెగిపోయిన వలల ముక్కలు తదితర అధిక సాంద్రత కలిగిన వ్యర్థాలు సముద్ర కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్నాయి. అందుకే జీఎల్‌పీ ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టాం. మేం చేపట్టిన అవగాహన సదస్సులతో మత్స్యకారుల్లో క్రమంగా చైతన్యం వస్తోంది. వారు తీసుకొస్తున్న వ్యర్థాలతో రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటుచేసి మత్స్యకార మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. - భామిరెడ్డి, ఎఫ్ఎస్ఐ విశాఖ జోన్ డైరెక్టర్

## క్లుప్తంగా...

### రేపు విజయవాడలో వలంటీర్ల ధర్నా



సాక్షి, అమరావతి: కూటమి ప్రభుత్వం తమకు చేసిన మోసాన్ని మరోసారి ఎండగట్టేందుకు వలంటీర్లు సోమవారం విజయవాడలో భారీ ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, అధికారంలోకి వచ్చాక వారు దగా చేసిన తీరును తూర్పారబట్టేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి వలంటీర్లు ఈ ధర్నాకు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ‘ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలి. వలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. వారికి ఇప్పటికి దాక చెల్లించాల్సిన బకాయిలు పూర్తిగా అందజేయాలి. ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చిన మేరకు వలంటీర్ల గౌరవ వేతనం రూ.10 వేల పెంచాలి.’ అని డిమాండ్ చేస్తూ సోమవారం మరో విడత వలంటీర్లు విజయవాడలో భారీ ధర్నాకు సిద్ధమయ్యారు.

## రెడ్ బుక్ రాజ్యాంగంపై నిరసన

# గుంటూరు మేయర్ కావటి రాజీనామా

- నిత్యం వేధింపులు, అవమానాలు
- ప్రభుత్వ పెద్దల అండదండలతో ఏమాత్రం లెక్క చేయని కమిషనర్
- చాంబర్‌కు తాళం వేయించి పడిగాపులు పడేలా చేశారు
- సంఖ్యా బలం లేకపోయినా వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లను బెదిరించారు
- ముగ్గురు ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రి కనుసన్నల్లో స్టాండింగ్ కమిటీ కైవసం
- ఇక భరించలేకే రాజీనామా చేస్తున్నా.. గుంటూరు మేయర్ మనోహర్ నాయుడు భావోద్వేగం..
- కలెక్టర్‌కు రాజీనామా లేఖ
- ఎన్ని ఇబ్బందులు పెట్టినా వైఎస్ జగన్ వెంటే నడుస్తా...



నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): ‘కూటమి ప్రభుత్వ అండదండలతో గుంటూరు నగర పాలక సంస్థ అధికారులు రాజ్యాంగ బద్ధమైన పదవి అయిన మేయర్‌ను లెక్క చేయకుండా అడుగడుగునా అవమానించారు. వేధింపులకు గురిచేశారు. ఇది నన్ను ఎంతగానో బాధించింది. నా ప్రమేయం లేకుండా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏర్పాటు చేశారు. మేయర్ చాంబర్‌కు తాళాలు వేసి వెయిట్ చేయించారు. ఇన్ని అవమానాలు పడుతూ మేయర్‌గా కొనసాగలేను’ అని గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్‌నాయుడు శనివారం తీవ్ర భావోద్వేగంతో తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి వాట్సాప్‌లో పంపించి ఆమోదించాలని కోరారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా గుంటూరు నగర పాలక సంస్థలో అధికారులను అడ్డం పెట్టుకుని పాలకవర్గంపై వేధింపులకు దిగారని చెప్పారు. డిసెంబర్‌లో జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకుండా నగర కమిషనర్ బాయ్‌కాట్ చేసి వెళ్లడం అందరికీ తెలుసన్నారు. దీనిపై జనవరి 8వ తేదీన కమిషనర్‌కు లేఖ రాశామని, అయినా తిరిగి సమావేశం నిర్వహించడానికి ముందుకు రాలేదని చెప్పారు. ఆ తర్వాత స్టాండింగ్ కమిటీ ఎన్నిక, ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నిర్వహించలేకపోయామన్నారు. ఇదే విషయమై ఈ నెల 6వ తేదీన లేఖ రాశామని, దానిపై కూడా కమిషనర్ నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. ‘ఈ క్రమంలో కమిషనర్ ఈ నెల 17వ తేదీన స్టాండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నా ప్రమేయం లేకుండానే ఎజెండా సిద్ధం చేశారు. తేదీ కూడా ఖరారు చేశారు. మేయర్‌నైన నాకు ఒక్క మాట కూడా చెప్పలేదు’ అని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇంత అవమానం ఎప్పుడూ జరగలేదు

గతంలో తాను మూడుసార్లు కార్పొరేటర్‌గా పలువురు మేయర్ల వద్ద పని చేశానని, ఆయా సమయాల్లో ప్రభుత్వాలు మారినప్పటికి మేయర్ గౌరవ మర్యాదలకు ఎటువంటి ఢోకా లేదని మనోహర్ నాయుడు తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కారును, డ్రైవర్‌ను, అటెండర్‌ను, ఆఫీస్ స్టాఫ్‌ను, అఖరికి బిళ్ల బంట్రోతును కూడా తీసేశారన్నారు. ‘సంఖ్య పరంగా కూటమికి కార్పొరేటర్ల బలం లేకపోయినప్పటికీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పోటీ చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రి బజారులో కూరగాయలు కొన్నట్లుగా కార్పొరేటర్ల ఇంటింటికి వెళ్లి వారిని కొనుగోలు చేశారు. మాట వినని వారిని భయాభ్రాంతులకు గురి చేసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో గెలుపొందారు. ఇటీవల కేంద్ర మంత్రి పెమ్మసాని.. మేయర్ అభ్యర్థిగా టీడీపీకి చెందిన కార్పొరేటర్‌ను నిలబెట్టాలని కుట్ర పన్నారు’ అని చెప్పారు. కూటమి నేతలు తనపై ఎన్ని కేసులు పెట్టినా, ఇబ్బందులు పెట్టినా వైఎస్సార్‌సీపీని, జగనన్నను వీడే ప్రసక్తే లేదన్నారు. పీవీకేనాయుడు మార్కెట్ పేరు మార్చాలని, భవన నిర్మాణ ప్లాన్ మార్చాలని కేంద్ర మంత్రి పెమ్మసాని కుట్ర పన్నుతున్నారని.. దీని పేరు మార్చే ఆలోచనను విరమించుకోవాలన్నారు. లేని పక్షంలో తానే ముందుండి పోరాటం చేస్తానని చెప్పారు. మార్కెట్‌లో వ్యాపారం చేసిన ప్రతి ఒక్కరికి షాపులు కేటాయించాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని కులం, పార్టీ, ప్రాంతం చూడకుండా నాలుగేళ్లుగా పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## పవన్ మాటలపై టీడీపీలో మంటలు

- పవన్, నాగబాబు వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో ఆగ్రహం
- కౌంటర్లు, సెటైర్లతో విరుచుకుపడుతున్న టీడీపీ కార్యకర్తలు
- తిప్పికొడుతున్న జనసేన శ్రేణులు

సాక్షి, అమరావతి: పిఠాపురం ‘జయకేతనం’ సభలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఆయన సోదరుడు నాగబాబు చేసిన వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు రగిలిపోతున్నాయి. వారిద్దరిపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో కౌంటర్లు, సెటైర్లు పేలుతున్నాయి. ‘ఏరుదాటాక తెప్ప తగలేసిన’ సామెత పవన్‌కు సరిగ్గా సరిపోతుందని టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. గత ఎన్నికల్లో 40 ఏళ్ల చరిత్ర ఉన్న టీడీపీని నిలబెట్టడంతోపాటు తాము కూడా నిలబడ్డామని పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యల్ని టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఏపీలో కూటమి అధికారంలోకి రావడానికి తానే కారణమని, తనవల్లే చంద్రబాబు సీఎం అయ్యారని, పూర్తిగా దెబ్బతిన్న టీడీపీని తానే పునర్జీవింపచేశాననే రీతిలో చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. రెండు పార్టీలు పోటీ చేసిన సీట్లు, వచ్చిన ఓట్లు, ఓట్ల శాతాల లెక్కలతోపాటు రకరకాల లాజిక్కులు, లెక్కలు, వివరణలతో టీడీపీ గ్యాంగ్ సోషల్ మీడియాను హోరెత్తిస్తోంది. పవన్‌పై విరుచుకుపడి తిడుతుండటంతోపాటు చంద్రబాబు, లోకేశ్‌పైనా విమర్శలు సంధిస్తున్నారు. వారు సరిగ్గా లేకపోవడం వల్లే అవమానాల పాలవుతున్నామని వాపోతున్నారు.

### నాగబాబు వ్యాఖ్యలపైనా..

ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన పవన్ సోదరుడు నాగబాబు పిఠాపురం సభలోనే అక్కడి టీడీపీ ఇన్‌చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మను అవమానిస్తూ మాట్లాడటంపైనా టీడీపీ శ్రేణుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ‘పిఠాపురంలో పవన్ గెలవడానికి తామే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి ఖర్మ’ అని నాగబాబు వ్యాఖ్యానించడాన్ని తప్పు పడుతున్నాయి. ఎన్నికల సమయంలో వర్మను ప్రాధేయపడి, తనవెంటే తిప్పుకుని, ఎలాగైనా గెలిపించాలని వేడుకుని నానారకాలుగా ప్రయత్నించిన జనసేన నేతలు.. ఇప్పుడు గెలిచాక ఆయన పాత్ర ఏమీ లేదని పవన్ తన అన్న నాగబాబుతో తిట్టించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్మ తనకు ఎమ్మెల్సీ పదవి రాలేదని అసంతృప్తితో రగిలిపోతున్నారు. టీడీపీ కార్యకర్తలు కూడా ఆయనకు ఎమ్మెల్సీ ఇవ్వకపోవడాన్ని తప్పు పడుతున్నారు. పవన్ వద్దని చెప్పడం వల్లే ఆయనకు ఎమ్మెల్సీ ఇవ్వలేదనే చర్చ కూడా నడుస్తోంది. ఆయనకు పదవులు ఇస్తే తనకు ప్రొటోకాల్ ఇబ్బందులు వస్తాయని చంద్రబాబుకు పవన్ చెప్పడంతో మొండిచేయి చూపించారనే ప్రచారం నడుస్తోంది. ఇది నిజమన్నట్టు జయకేతనం సభలో నాగబాబు వ్యాఖ్యలు చేయడం విశేషం. ఎన్నికల సమయంలో వర్మను పక్కన పెట్టుకుని పవన్ మాట్లాడిన మాటలు, గెలిచాక తన గెలుపునకు ఆయనే కారణమని కృతజ్ఞతలు చెబుతున్న వీడియోలు, ఇప్పుడు నాగబాబు మాట్లాడిన వీడియోను పెట్టి ట్రోల్ చేస్తున్నాయి. మరోవైపు జనసేన కార్యకర్తలు టీడీపీ ‘సోషల్’ దాడిని తిప్పికొడుతూ తమ అధ్యక్షుణ్ణి, నాగబాబును వెనకేసుకుని వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఇంత రాద్ధాంతం జరుగుతున్నా చంద్రబాబు కానీ.. టీడీపీ నేతలు కానీ స్పందించకపోవడం గమనార్హం.

### పోసాని పట్ల ప్రభుత్వ తీరు దారుణం

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళిపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లసాని మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. గుంటూరు జిల్లా కారాగారంలో ఉన్న పోసానిని పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు శనివారం ములాఖత్‌లో పరామర్శించారు. అనంతరం మనోహర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పోసాని ఆరోగ్యం బాగోలేదని, ఆయన పట్ల ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని చెప్పారు.

# చంద్రబాబును మించిన అవకాశవాది పవన్

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు

సాక్షి, అమరావతి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబుని మించిన అవకాశవాది అని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సూపర్ సిక్స్, 143 హామీల అమలుపై జయకేతనం సభలో పవన్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. మెడికల్ కాలేజీలు, పోర్టులను చంద్రబాబు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తుంటే ఎందుకు నోరెత్తడంలేదని అన్నారు. అంబటి రాంబాబు శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పైకి నిజాయితీపరుడినని చెప్పుకొనే పవన్‌కు జనసేన ఎమ్మెల్యేల దోపిడీ, అవినీతి, బెదిరింపులు కనిపించడం లేదని దుయ్యబట్టారు. పవన్‌కి ప్రియాతి ప్రియమైన మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ దోపిడీకి అడ్డే ఉండటంలేదని అన్నారు. నాయకులు ప్రజల నుంచే పుట్టాలని, వారసత్వ రాజకీయాలేమిటంటూ మాటలు చెప్పే పవన్.. వచ్చిన ఒక్క ఎమ్మెల్సీ పదవినీ అన్న నాగబాబుకే ఇచ్చుకున్నాడన్నారు. ఎన్నికల్లో గెలిపించే బాధ్యత నీదేనంటూ సీటు త్యాగం చేసిన వర్మతో పనిచేయించుకుని, ఆయన వల్ల గెలిచామంటే నీ ఖర్మ అంటూ ఆయన్ని ఎగతాళి చేశారని అన్నారు. అక్కర గడుపుకొని మోసం చేయడంలో, అవకాశవాదంలో చంద్రబాబునే మించిపోయారని చెప్పారు.

### కాపులకి ఇప్పుడిప్పుడే తెలుస్తోంది

40 ఏళ్ల టీడీపీ పడిపోతుంటే నిలబెట్టామని మాత్రం పవన్ నిజం చెప్పారని తెలిపారు. ఇదే విషయాన్ని తాము మొదట్నుంచి చెబుతూనే ఉన్నామని తెలిపారు. పవన్ ప్రజల కోసం పోరాడే వ్యక్తి కాదని, చంద్రబాబుకు ఊడిగం చేయడానికి, టీడీపీకి బి టీమ్‌గా జనసేనను స్థాపించారని చెప్పారు. కాపు సమాజం మీద అనేక దుశ్చర్యలకు పాల్పడిన చంద్రబాబు, ఆ సామాజికవర్గం ఓట్ల కోసం జనసేనను ఏర్పాటు చేయించారని తెలిపారు. ఈ విషయాన్ని కాపులు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబుకి ఏ కష్టం వచ్చినా పవన్ కాపు కాస్తారని, అందువల్లే జనసేన పార్టీ మెయింటెనెన్స్ మొత్తం చంద్రబాబే చూస్తారని తెలిపారు. ఒకసారి టీడీపీకి సపోర్టు చేయడం, ఇంకోసారి వ్యతిరేక ఓట్లు చీల్చేలా ఇతర పార్టీలతో కలవడం.. ఇదంతా చంద్రబాబు చేయిస్తున్నదే తప్ప.. పవన్‌కంటూ సొంత విధానాల్లేవని అన్నారు. పిఠాపురం సభలో కూర్చున్న 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీల్లో చంద్రబాబు పంపిన వాళ్లు, వైఎస్సార్‌సీపీ తిరస్కరించిన వాళ్లు కాకుండా నిజమైన జనసేన నాయకులు ఎంతమందో చెప్పాక 100 శాతం స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడితే బాగుండేదని అన్నారు. గాలికి కొట్టుకొచ్చిన వాళ్లని పెట్టుకుని, ప్రజల దురదృష్టం వల్ల గెలిచారని వ్యాఖ్యానించారు.

### తండ్రినీ కించపరుస్తారా..?

మొన్నటిదాకా వారి తండ్రి హేతువాది, దేవుడి దగ్గరి దీపంతో సిగిరెట్ వెలిగించుకునేవాడని చెప్పిన ఈ పవన్.. నిన్నటి సభలో మాత్రం వారి ఇంట్లో నిత్యం రామనామ స్మరణ వినిపిస్తుందంటూ జనం చెవుల్లో క్యాబేజీ పూలు పెడుతున్నాడని చెప్పారు. ఆయన్ని గొప్పగా ప్రాజెక్టు చేసుకునేందుకు తండ్రినీ కించపరిచేలా దిగజారానని అన్నారు. ఉత్తరాది వారి పెత్తనం, అహంకారం అంటూ నిన్నటిదాకా గగ్గోలు పెట్టిన పవన్.. హఠాత్తుగా కాషాయం ధరించి యూటర్న్ తీసుకున్నాడన్నారు. ఇలా ఎటు గాలి కొడితే అటు కొట్టుకుపోవడం తప్ప, పవన్‌కు ఒక స్థిర నిర్ణయం మీద నిలబడే సత్తా లేదని చెప్పారు.

### పార్టీ మారినంత మాత్రాన నోరు జారితే ఎలా?

అధికారంలో ఉండగా పెత్తనం చలాయించిన విజయసాయిరెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి ఇప్పుడు అన్యాయం జరిగిందనడం సిగ్గుచేటని అంబటి ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబం దయలేకపోతే బాలినేనికి పదవులు వచ్చేవా! అని ప్రశ్నించారు. బాలినేని ఆస్తులు ఎక్కడో పోగొట్టుకుని వచ్చి, రాజకీయాల్లో పోగొట్టుకున్నట్లు చెప్పడం సిగ్గుచేటన్నారు. వైఎస్సార్, జగన్ దయాదాక్షిణ్యాలతో ఎంపీ అయిన బాలశౌరి జీవితం మొత్తం ప్రజలకు తెలుసన్నారు. కొత్తగా ఎమ్మెల్సీ అయిన నాగబాబు కూడా జగన్ గురించి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని, ఎవరివో దయాదాక్షిణ్యాలుంటే తప్ప గెలవలేని అన్నదమ్ములకు.. ఢిల్లీ కోటను ఢీకొట్టిన ధీరుడు, పదేళ్లలో వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తెచ్చిన జగన్ గురించి మాట్లాడే స్థాయి లేదని స్పష్టం చేశారు. పవన్ మొదటిసారిగా గెలిచారనే సంగతి మరిచిపోకూడదని, జగన్‌లా వరుసగా గెలిచిన చరిత్ర ఆయనకు లేదని తెలిపారు. ఇలాగే నోరుజారి మాట్లాడితే ఖర్మ అనుభవించేది వారేనని చెప్పారు. నాలుగేళ్ల తర్వాత పరిస్థితులు మారతాయని, దుర్మార్గమైన రాజకీయాలు చేస్తే నూకలు కూడా మిగలవని గుర్తుంచుకోవాలని అన్నారు.

# నేనెప్పుడూ హిందీ భాషను వ్యతిరేకించలేదు

- తప్పనిసరి చేయడమే తప్పన్నా..
- ‘ఎక్స్’లో పవన్‌కళ్యాణ్ ట్వీట్
- పార్టీ ఆవిర్భావ సభలో ప్రసంగంపై విమర్శల నేపథ్యం



సాక్షి, అమరావతి: తానెప్పుడూ హిందీని ఒక భాషగా వ్యతిరేకించలేదని, దానిని తప్పనిసరి చేయడాన్ని మాత్రమే వ్యతిరేకించానని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియా ‘ఎక్స్’లో ట్వీట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. పవన్ కళ్యాణ్ తన పార్టీ జనసేన ఆవిర్భావ సభలో హిందీ-తమిళ్ వివాదంలో వేలుపెట్టారు. ‘హిందీ రాకూడదు.. అంటుంటే నాకు మనసులో ఒకటి అనిపించింది. అప్పుడు తమిళ సినిమాలను హిందీలోకి డబ్ చేయకండి. డబ్బులేమో హిందీ నుంచి కావాలి. ఉత్తరప్రదేశ్, బీహార్, చత్తీస్‌గఢ్ నుంచి కావాలి. కానీ మాకు హిందీ వద్దంటే అదేం న్యాయం. పని చేసే వారందరూ మనకు బీహార్ నుంచి రావాలి. కానీ మనకు హిందీ వద్దంటే ఎట్లా’ అని పేర్కొన్నారు. ఈ మాటలను ఇప్పుడు తమిళనాడు రాజకీయ పార్టీలు సహా పలువురు తప్పుపడుతున్నారు. 2017 ఏప్రిల్ 23వ తేదీన రాష్ట్రంలోని ఓ తెలుగు పత్రిక ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమైన ‘హిందీ గో బ్యాక్’ కథనాన్ని పవన్‌కళ్యాణ్ అదే రోజున సోషల్ మీడియా ట్విట్టర్ (ప్రస్తుత ‘ఎక్స్’లో) ట్యాగ్ చేశారు. రాజకీయంగా బీజేపీతో పొత్తు లేని అప్పట్లో పవన్‌కళ్యాణ్ చేసిన ఆ ట్వీట్‌లోనే ‘ఉత్తర భారత రాజకీయ నాయకత్వం మన దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని అర్థంచేసుకొని గౌరవించాలి’ అంటూ పేర్కొన్నారు.

### విమర్శల జడివాన ఇలా...

- డీఎంకే ఎంపీ కనిమొళి 2017లో పవన్ ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ, ‘బిఫోర్ బీజేపీ’... ‘ఆఫ్టర్ బీజేపీ’ అంటూ ఆయన వైఖరిని తప్పుబట్టారు.
- తమిళనాడులో ద్విభాషా విధానం 1968లో అసెంబ్లీ వేదికగా చట్టబద్ధత పొందిందని, అప్పుడు పవన్ పుట్టి ఉండరేమో అని డీఎంకే అధికార ప్రతినిధి సయ్యద్ హఫీజుల్లా సెటైర్లు వేశారు. కేంద్రం తమ మీద బలవంతంగా హిందీని రుద్దుతోందన్న విషయాన్ని ఆయన గుర్తెరగాలని హితవు పలికారు.
- డీఎంకే సీనియర్ నేత టీకేఎస్ ఇళంగోవన్ ఓ మీడియాతో మాట్లాడుతూ, 1938 నుంచి హిందీని తమిళనాడు వ్యతిరేకిస్తున్నట్లు గుర్తుచేశారు. ఆయన (పవన్) బీజేపీకి ఏదో విధంగా మద్దతు ఇవ్వాలనుకుంటున్నట్లుందని విమర్శించారు.
- ‘హిందీని మాపై బలవంతంగా రుద్ద వద్దని చెప్పడం, ఇతర భాషలను ద్వేషించడమే కాదు. అది తమ తల్లి భాషను, తమ సంస్కృతి గుర్తింపును స్వీయ మర్యాదతో పరిరక్షించే ప్రయత్నం’.. అని నటుడు ప్రకాష్ రాజ్ వ్యాఖ్యానించారు. ‘ఈ విషయాన్ని ఎవరైనా పవన్‌కళ్యాణ్‌కు చెప్పండి’ అంటూ హితవు పలికారు.



లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని
లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.
– క్రైస్తవ ధర్మం



### గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, **తిథి:** బ.విదియ ప.2.50 వరకు తదుపరి తదియ, **నక్షత్రం:** హస్త ఉ.10.06 వరకు, తదుపరి చిత్త, **వర్జ్యం:** సా.6.56 నుండి 8.42 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.31 నుండి 5.19 వరకు, **అమృత ఘడియలు:** తె.5.32 నుండి 7.20 వరకు (తెల్లవారితే సోమవారం).

**సూర్యోదయం** : 6.13
**సూర్యాస్తమయం** : 6.06
**రాహుకాలం** : సా.4.30 నుంచి 6.00 వరకు
**యమగండం** : ప.12.00 నుంచి 1.30 వరకు

సునీతా విలియమ్స్ (నాసా వ్యోమగామి)

## రాయని డైరీ

మాధవ్ శింగరాజు

మై హ్యాపీ ప్లేస్! అంతరిక్షం!!

తొమ్మిది నెలలుగా ఇక్కడ రోజుకు పదహారు సూర్యోదయాలు, పదహారు సూర్యాస్తమయాలు!

"ఇంతెంత... కొన్ని గంటలే... " అని నవ్వారు బుచ్ విల్మోర్. ఆయన నవ్వు నక్షత్రంలా ప్రకాశిస్తోంది.

"గంటల్ని మీరు ఏ ఖగోళ కొలమానంతో లెక్కిస్తున్నారు మిస్టర్ విల్మోర్?" అన్నాను నేను నవ్వుతూ.

"ఖగోళం కాదు మిస్ విలియమ్స్, భూగోళంలో నా కూతుళ్ల ఎదురు చూపులతో కాలాన్ని కొలుస్తున్నాను... " అన్నారు విల్మోర్!

విల్మోర్ కూతుళ్లిద్దరూ కింద ఆయన కోసం నిరీక్షిస్తూ ఉన్నారు. పెద్ద కూతురు డ్యారిన్ సోషల్ మీడియాలో పెట్టిన ఎమోషనల్ పోస్టు అంతరిక్షం వరకు వచ్చేసింది.

"నాన్నా! మీరిక్కడ చాలా మిస్ అయ్యారు. క్రిస్మస్‌ని మిస్ అయ్యారు. మీ థర్టీయత్ వెడ్డింగ్ యానివర్సరీని మిస్ అయ్యారు. చెల్లి స్కూల్ ఫైనల్ దాటేసింది. మీరది చూడలేదు. కాలేజ్ ప్లే లో నేను యాక్ట్ చేశాను. అదీ మీరు చూడలేదు. మీరు కిందికి రాగానే, మీ మెడ చుట్టూ చేతులు వేసి మిమ్మల్ని గట్టిగా హగ్ చేసుకోవాలని ఉంది నాన్నా..." అని డ్యారిన్ అంటోన్న ఆ వీడియోను మళ్లీ మళ్లీ



చూసుకుంటూ... "మిస్ విలియమ్స్! భూమి పైన మీకు ప్రియమైన వారు ఎవరు?!" అని నన్ను అడిగారు విల్మోర్!

"ఇండియా" అని చెప్పాను. "ఇంకా?" అన్నారు. "భగవద్గీత" అని చెప్పాను. "ఇంకా?" అన్నారు. "ఉపనిషత్తులు" అన్నాను. "ఇంకా?" అన్నారు! "సబర్మతి ఆశ్రమం" అన్నాను.

నేను నా హజ్బెండ్ పేరు చెప్పేవరకు ఆయన ఇంకా... ఇంకా... ఇంకా... అని అంటూనే ఉంటారని నాకర్థమైంది. కానీ నేను మైఖేల్ పేరు చెప్పలేదు. గోర్బీ, గన్నర్, బైలీ, రోటర్‌ల పేర్లు చెప్పాను. అవి మా పెట్స్.

"ఐయామ్ సారీ..." అన్నారు విల్మోర్.

పెట్స్ పేర్లు చెప్పగానే మాకు పిల్లలు లేరన్న సంగతి ఆయనకు గుర్తొచ్చి ఉండొచ్చు.

"ఇట్స్ ఓకే..." అన్నాను నవ్వుతూ.

విల్మోర్ నా పట్ల గమనింపుతో ఉంటారు.

"మనమేమీ ఇక్కడ ఒంటరిగా లేము..." అంటారు. "మనల్నెవరూ ఇక్కడ వదిలేసి వెళ్లలేదు" అంటారు. నేనెప్పుడైనా దీర్ఘాలోచనలో ఉంటే, "అంతరిక్షంలో నివసించటం గొప్ప అనుభూతి కదా..." అని నవ్వించే ప్రయత్నం చేస్తారు.

"మిస్టర్ విల్మోర్! మీరేమీ నాకు ధైర్యం చెప్పక్కర్లేదు. కావాలంటే నా ధైర్యంలోంచి మీక్కొంచెం ఇస్తాను..." అన్నానొకసారి.

ఈదురుగాలొచ్చి ఒక్క తోపు తోసినట్లుగా నవ్వారాయన! ఆ నవ్వుకు మేమున్న అంతరిక్ష కేంద్రం గతి తప్పుతుందా అనిపించింది!

'స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్' మా కోసం బయల్దేరి వస్తోందని తెలియగానే... "మిస్ విలియమ్స్! అంతరిక్షంలో మీతో పాటుగా నేనూ ఉన్నానన్న సంగతిని భూమ్మీద అందరూ మర్చిపోయినట్లున్నారు..." అన్నారు విల్మోర్ నవ్వుతూ.

ఆ మాటకు నవ్వాన్నేను.

"చిక్కి సగమైన సునీతా విలియమ్స్', 'సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యం', 'నేడో రేపో భూమి పైకి సునీతా విలియమ్స్'... భూగోళం మొత్తం మీ గురించే రాస్తోంది. మీ కోసమే ఎదురు చూస్తోంది మిస్ విలియమ్స్..." అన్నారు విల్మోర్.

నన్ను ఆహ్లాదపరచటం అది.


"ఆశ్చర్యం ఏముంది మిస్టర్ విల్మోర్! భూగోళం ఒక వైపుకు మొగ్గి ఉంటుందని తెలియకుండానే డ్యారిన్ వాళ్ల నాన్న గారు ఆస్ట్రోనాట్ అయ్యారా?" అని నవ్వాను.

దూరాన్నుంచి, చుక్క ఒకటి మా వైపుకు మెల్లిగా కదిలి వస్తూ ఉండటం కనిపించింది!

ఆ చుక్క... తన బిడ్డల్ని గుండెల్లోకి పొదువుకోవటానికి వస్తున్న తల్లిలా ఉంది. భుజాలపైకి ఎక్కించుకొని తిప్పటానికి వస్తున్న తండ్రిలానూ ఉంది.

"స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ వస్తున్నట్లుంది..." అన్నారు విల్మోర్, ఆ చుక్క వైపు చూస్తూ!

# వీరమల్లు సైద్ధాంతిక విన్యాసం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

సినీనటుడు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించి పుష్కర కాలం పూర్తయింది. పిఠాపురంలో నిన్న ఆ వేడుక వైభవంగానే జరిగింది. తాను అసెంబ్లీ గేటు తాకడానికి అవకాశం కల్పించిన పిఠాపురాన్ని ఈ రకంగా పవన్ గౌరవించారు. అసెంబ్లీ గేటును తాకే క్రమంలో పనిలో పనిగా కొన్ని తొడలు విరగ్గొట్టినట్టుగా కూడా ఆయన చెప్పారు. వీరమల్లు కదా, ఆ మాత్రం ఎలివేషన్ అవసరమే! పుష్కర సభ అంగరంగ వైభవంగా జరిగిందనీ, లక్షలాది జనసందోహంతో పొంగిపొరలిందనీ యెల్లో మీడియా వేనోళ్ల పొగిడింది.

యెల్లో మీడియా సాధారణంగా చంద్రబాబుకూ, ఆయన పార్టీకీ మాత్రమే పరిమితం చేసే ప్రచార గౌరవాన్ని పవన్ సభకు కూడా కల్పించి ఔదార్యాన్ని చాటుకున్నది. అందులో ఒక పత్రిక సభలో జనగణన కూడా చేసింది. సభలో జనం కూర్చోవడానికి 14 ఎకరాలు కేటాయించారనీ, ఆ స్థలంలో లక్షలాదిమంది కిక్కిరిసిపోయారని రాసింది. జనం కిక్కిరిసి కూర్చుంటే ఎకరాకు ఐదు వేల మందిని లెక్కవేయడం ఆనవాయితీ. అంతకంటే ఐదు రెట్లు లేదా పది రెట్లు ఎక్కువగా కిక్కిరిశారని యెల్లో మీడియా చెబుతున్నది. ఏమో గుర్రం ఎగరావచ్చు! ఎవరికీ అభ్యంతరం లేదు. జనం కూర్చోవడానికి కేటాయించిన స్థలం 14 ఎకరాలు కాదని, తొమ్మిదెకరాలు మాత్రమేనని స్థానికుల సమాచారం. ఆ స్థానికులు గిట్టనివారు కావచ్చు. యెల్లో మీడియా రాసిందే అక్షర సత్యం కావచ్చు. సభ విజయవంతమైనందుకు పవన్ కల్యాణ్‌కు సనాతనాభివందనాలు!

ఇప్పుడు పవన్ కల్యాణ్ అధికారంలో భాగస్వామి. ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. కనుక ఎన్నికల హామీల అమలు గురించో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాల గురించో మాట్లాడుతారని జనం ఆశించడం సహజం. కానీ, అటువంటి ఆశలకు ఆయన అవకాశం ఇవ్వలేదు. కాలువల కింద కూడా ఎండిపోతున్న పంటల గురించి ఆయన మాట్లాడలేదు. చెమటోడ్చి తెచ్చిన పంటలకు పడిపోతున్న ధరల గురించీ ఆయన మాట్లాడలేదు. అవసరమైన ఔషధాలతో, అందుబాటులో వైద్యులతో తొమ్మిది నెలల కిందటి దాకా ధైర్యం నింపిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఇప్పుడు వెలవెలబోతున్న వైనం కూడా ఆయన ప్రసంగంలో చోటు చేసుకోలేదు.

అధోముఖయానం చేస్తున్న జీఎస్టీ వసూళ్ల సాక్షిగా ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం గురించిన ప్రస్తావనే రాలేదు. పేద, మధ్యతరగతి వర్గాల్లో ఆత్మవిశ్వాసం నింపిన విద్యా విప్లవానికి ఎందుకు కళ్లెం వేశారన్నదానిపై వివరణే వినిపించ లేదు. డొక్కా సీతమ్మ పేరు పెట్టి ఇంటర్ విద్యార్థుల కోసం ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం నెల తిరక్కుండానే పరమ నాసిరకంగా ఎందుకు దిగజారిందో ఆయన చెప్పలేదు. ఆర్బీకే సెంటర్లలో అందుబాటులో లేకుండా ఎరువులూ, విత్తనాలూ ఎందుకు అదృశ్యమయ్యాయో, ఇల్లిల్లూ తిరిగి సేవలందించిన వలంటీర్లు ఏమయ్యారో అనే విషయాల గురించి పవన్ మాట్లాడలేదు.

ఎమ్మెల్యేలూ, నాయకులూ జనం మీద పడి దోచుకుతింటున్నారని యెల్లో మీడియానే కోడై కూస్తున్నది. పంపకాల్లో తేడాలతో కూటమి నాయకులు కాట్లాడుకుంటున్నారని కూడా పచ్చ కోడి గూడెక్కి కూస్తున్నది. అధికారులు కలెక్షన్ కౌంటర్లు తెరిచి అక్కడ వారి సతీమణుల్ని కూర్చోబెడుతున్నారని కూడా ఆరోపణలు చేస్తున్నది. ఇటువంటి కీలక విషయాల జోలికి ఆయన వెళ్లలేదు. లౌకిక విషయాల గురించి ఆయన మాట్లాడ దలుచుకోలేదు. ఆయన ప్రసంగమంతా అలౌకిక పారవశ్యమే!

ఈ సభ ద్వారా ఆయన మూడు అంశాలను చెప్పదలుచుకున్నట్టు మనం అర్థం చేసుకోవాలి. మొదటి నుంచీ ఆయన రాజకీయ ప్రయాణమంతా సిద్ధాంతబద్ధంగానే సాగిందని జనం నమ్మాలనేది ఆయన మొదటి పాయింట్. బాల్యం నుంచే తాను సనాతన ధర్మం కోసం పోరాడుతున్నానని చెప్పుకోవడం, తద్వారా ఆ శ్రేణుల్లో అగ్రభాగాన నిలబడాలని కోరుకోవడం రెండో పాయింటు. కొందరు విశ్లేషకులు, మరికొందరు మీడియా వ్యక్తులు ఊహిస్తున్నట్టు కూటమిలో విభేదాలేమీ ఉండబోవనీ,

పవన్ తన ప్రసంగంలో ఒకపక్క చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తుతూనే మోదీ తరఫున వకాల్తా పుచ్చుకొని తమిళనాడులోని డీఎమ్‌కే పార్టీ మీద దాడి చేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేయబోతున్నదనీ, దీనిపై ఐక్యంగా పోరాడదామనీ ఆ పార్టీ వాళ్లు వాళ్ల ప్రయత్నమేదో చేస్తున్నారు. బీజేపీ దీర్ఘకాల లక్ష్యాలకు ఇటువంటి చిన్నచిన్న ప్రయత్నాలు కూడా విఘాతం కలిగిస్తాయని బీజేపీ పెద్దలకు బాగా తెలుసు. వారి మనసెరిగి పవన్ ప్రసంగించారు. అప్పుడెప్పుడో చిన్నతనంలో ఆయన మద్రాస్‌లో ఉన్నప్పుడు తమిళుడెవరో 'గొల్టీ' అని గిచ్చాడట! దాన్నిప్పుడు గుర్తుచేసుకున్నారు.

పవన్ సభ ప్రారంభానికి ముందే చంద్రబాబు, లోకేశ్‌బాబు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. యెల్లో మీడియా ఆ సభకు పూర్ణకుంభ స్వాగతం పలికింది. ఈ మూడు పార్టీల కూటమిలో లుకలుకలున్నాయనీ, విడిపోతాయనీ, బీజేపీ – జనసేన కలిసి ఒక కూటమిగా ఏర్పడుతాయనీ ఊహిస్తున్న విశ్లేషకులు ఇప్పటికైనా తమ ఆలోచనల్ని సరిదిద్దుకోవాలి. విభేదాలేమీ లేవు. ముగ్గురూ కలిసి పనిచేస్తారు. బీజేపీ–సంఘ్ పరివార్‌ల దీర్ఘకాలిక లక్ష్యానికి సహకరిస్తూనే మిగిలిన ఇద్దరు ఎవరి ఇంటిని వాళ్లు చక్కదిద్దుకుంటారు.

అక్కడ మోదీకీ – ఇక్కడ బాబుకూ విధేయుడనే అనే సందేశాన్ని శ్రేణులకు పంపించడం మూడో పాయింటు.

లెఫ్ట్ నుంచి సెంటర్‌కూ, అక్కడి నుంచి రైట్‌కూ తన సిద్ధాంత విధేయత మారిందని మీడియాలో వస్తున్న విమర్శలపై పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. చేగువేరాను తాను అభిమానించడానికి కారణం అతను కమ్యూనిస్టు కావడం కాదట! వైద్యవృత్తిని వదిలేసి విప్లవకారుడుగా మారినందు వల్లనే అభిమానించానని చెప్పుకొచ్చిన పవన్ కల్యాణ్ భాషణపై సీపీఎం అగ్రనాయకుడు బీవీ రాఘవులు వ్యంగ్యంగా స్పందించారు. చేగువేరా మెడిసిన్ చదివిన మాట నిజమే కానీ, ఆయన వైద్యవృత్తిలో ఎప్పుడున్నారో నాకైతే తెలియదన్నారు. నిజంగానే వైద్యుడిగా చే ప్రాక్టీస్ చేసిందేమీ లేదు. అంతర్జాతీయ విప్లవకారుడుగానే ఆయన ప్రసిద్ధుడు. చేగువేరా మీద అభిమానానికి పవన్ చెప్పిన కారణమే నిజమైతే, విప్లవాలు – యుద్ధాల వీధి గుమ్మాల్లో నిలబడి వైద్యసేవలందించిన డాక్టర్ నార్మన్ బెథూన్, డాక్టర్ ద్వారకానాథ్ కోట్నిస్‌ల అభిమానిగా ఆయన మారి ఉండాలి. అసలు ప్రాక్టీసే చేయని చేగువేరాను విప్లవకర వైద్యుని కోటాలో అభిమానించడం అనే కథ సరిగ్గా అతకలేదు.

తాను బాల్యం నుంచే సనాతనవాదినని పవన్ ఈ సభలో చెప్పుకున్నారు. సనాతన ధర్మం తన రక్తంలోనే వుందని చెప్పారు. పద్నాలుగేళ్ల వయసు నుంచే దీక్షలు చేస్తున్నట్టు కూడా చెప్పారు. తనపై సినిమాల ప్రభావం బాగా ఎక్కువని కూడా పవన్ అంగీకరించారు. సినిమాలు, కథలు, నవలలతో బాగా ప్రభావితమయ్యే వ్యక్తులు కొందరు వాటిలోని పాత్రలతో తమను పోల్చుకోవడం అనే ఫ్యాంటసీలో మునిగి తేలుతుంటారు. చేగువేరా ప్రభావం బాగా ఉన్న రోజుల్లో తమ తండ్రిగారు కమ్యూనిస్టని పవన్ చెప్పేవారు. అంతటితో ఆగకుండా, నానమ్మ దీపారాధన చేస్తుంటే ఆ దీపంతో నాన్నగారు సిగరెట్ కాల్చుకునేవారని కూడా ఒక సందర్భంలో ఆయన చెప్పారు. ఇంతకన్నా అవగాహనా రాహిత్యం ఇంకొకటి ఉండదు. కమ్యూనిస్టులంటే దైవదూషకులనే అర్థం ఇందులో స్ఫురిస్తున్నది. కమ్యూనిస్టు అయినంత మాత్రాన నాస్తికుడై ఉండాలనేదేమీ లేదు. నాస్తికుడైనంత మాత్రాన దైవదూషణ చేస్తారనీ, అవమానిస్తారనీ అర్థం కాదు. వారి వారి విశ్వాసాలకు, నమ్మకాలకు కట్టుబడి ఉంటారంతే! దైవదూషణ వంటి పనులకు విశ్వాసాలతో సంబంధం లేదు. అది వ్యక్తిగతం. పూజా పునస్కారాలు చేసే సంప్రదాయ కుటుంబాల్లో పుట్టిన నిగమశర్మ వంటి వారి కథలు కూడా మనం విన్నాము.

ఇప్పుడాయన సనాతన ధర్మ ప్రభావానికి లోనైన తర్వాత కుటుంబ కథలో కొంత మార్పు చేశారు. కేవలం ఇరవయ్యేళ్ల వయసులోనే నాన్నగారు కమ్యూనిస్టు భావజాలంతో ఉండేవారని, ఆ తర్వాత రామభక్తుడిగా మారారని పిఠాపురం సభలో పవన్ చెప్పారు. తన చిన్నతనం నుంచే ఇంట్లో రామనామ జపం వినిపించేదని ఆయన అన్నారు. తన సనాతనధర్మ నిబద్ధతపై ఎవరూ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదనీ, ఈ దేశం కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమేనని మరోసారి ఆవేశం ప్రదర్శించారు. ఇదంతా ఎందుకంటే, తాను చిన్నతనం నుంచీ సిద్ధాంత నిబద్ధతతోనే ఉన్నాననీ, ఆ సిద్ధాంతం సనాతన ధర్మమేననీ ఇప్పుడాయన సవరణ చేయదలుచుకున్నారు.

చేగువేరా కమ్యూనిస్టని కాదు... మంచి వైద్యుడూ, విప్లవకారుడైనందువల్ల అభిమానించారు. మరి శ్రీశ్రీ, దాశరథి, శేషేంద్ర వంటి వారి సంగతేంది? అవకాశం దొరికిన ప్రతిసారీ వారి కవితా పంక్తుల్ని వల్లెవేయడం పవన్‌కు అలవాటు. వారు సనాతనవాదులా? సామ్యవాదులా? పిఠాపురం సభలో కూడా దాశరథినీ, శ్రీశ్రీని ఆయన తలచుకున్నారు. "ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానలమెంతో, ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో..." అనే దాశరథి గేయం సామ్యవాద గీతమా? సనాతనవాద గీతమా?. ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీశ్రీ

ఇప్పుడు పవన్ కల్యాణ్ అధికారంలో భాగస్వామి. ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. కనుక ఎన్నికల హామీల అమలు గురించో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాల గురించో మాట్లాడుతారని జనం ఆశించడం సహజం. కానీ, అటువంటి ఆశలకు ఆయన అవకాశం ఇవ్వలేదు. కాలువల కింద కూడా ఎండిపోతున్న పంటల గురించి ఆయన మాట్లాడలేదు. చెమటోడ్చి తెచ్చిన పంటలకు పడిపోతున్న ధరల గురించీ ఆయన మాట్లాడలేదు. అవసరమైన ఔషధాలతో, అందుబాటులో వైద్యులతో తొమ్మిది నెలల కిందటి దాకా ధైర్యం నింపిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఇప్పుడు వెలవెలబోతున్న వైనం కూడా ఆయన ప్రసంగంలో చోటు చేసుకోలేదు.

అధోముఖయానం చేస్తున్న జీఎస్టీ వసూళ్ల సాక్షిగా ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం గురించిన ప్రస్తావనే రాలేదు. పేద, మధ్యతరగతి వర్గాల్లో ఆత్మవిశ్వాసం నింపిన విద్యా విప్లవానికి ఎందుకు కళ్లెం వేశారన్న దానిపై వివరణే వినిపించ లేదు. డొక్కా సీతమ్మ పేరు పెట్టి ఇంటర్ విద్యార్థుల కోసం ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం నెల తిరక్కుండానే పరమ నాసిరకంగా ఎందుకు దిగజారిందో ఆయన చెప్పలేదు.

మహాప్రస్థానంలోని 'అవతారం' కవితను ఆసాంతం చదివి వినిపించారు. "యముని మహిషపు లోహ ఘంటలు మబ్బుచాటున ఖణేల్‌మన్నాయి / నరకలోకపు జాగిలమ్ములు / గొలుసు త్రెంచుకు ఉరికి పడ్డాయి / ఉదయ సూర్యుని సప్త హయములు / నురుగులెత్తే పరుగు పెట్టేయి / కనకదుర్గా చండసింహం జూలు దులిపీ, ఆవులించింది..." ... ఇలా పురాణ ప్రతీకలతో సాగిపోతుందా కవిత.

ఇంతకాలం ఈ ప్రతీకలన్నీ ప్రభవించబోయే విప్లవానికి సూచికలుగా భావించారంతా! మరి సనాతన ధర్మ పరిరక్షణ యాత్రికునికి ఈ కమ్యూనిస్టు విప్లవ ప్రతీకలెందుకో! ఆయన విడమరిచి చెబితే తప్ప సామాన్యులకు అర్థం కాదు. ఆయన ప్రసంగంలో ఒకపక్క చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తుతూనే మోదీ తరఫున వకాల్తా పుచ్చుకొని తమిళనాడులోని డీఎమ్‌కే పార్టీ మీద దాడి చేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేయబోతున్నదనీ, దీనిపై ఐక్యంగా పోరాడదామనీ ఆ పార్టీ వాళ్లు వాళ్ల ప్రయత్నమేదో చేస్తున్నారు. బీజేపీ దీర్ఘకాల లక్ష్యాలకు ఇటువంటి చిన్నచిన్న ప్రయత్నాలు కూడా విఘాతం కలిగిస్తాయని బీజేపీ పెద్దలకు బాగా తెలుసు. వారి మనసెరిగి పవన్ ప్రసంగించారు. అప్పుడెప్పుడో చిన్నతనంలో ఆయన మద్రాస్‌లో ఉన్నప్పుడు తమిళుడెవరో 'గొల్టీ' అని గిచ్చాడట! దాన్నిప్పుడు గుర్తుచేసుకున్నారు.

పవన్ సభ ప్రారంభానికి ముందే చంద్రబాబు, లోకేశ్‌బాబు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. యెల్లో మీడియా ఆ సభకు పూర్ణకుంభ స్వాగతం పలికింది. ఈ మూడు పార్టీల కూటమిలో లుకలుకలున్నాయనీ, విడిపోతాయనీ, బీజేపీ – జనసేన కలిసి ఒక కూటమిగా ఏర్పడుతాయనీ ఊహిస్తున్న విశ్లేషకులు ఇప్పటికైనా తమ ఆలోచనల్ని సరిదిద్దుకోవాలి. విభేదాలేమీ లేవు. ముగ్గురూ కలిసి పనిచేస్తారు. బీజేపీ–సంఘ్ పరివార్‌ల దీర్ఘకాలిక లక్ష్యానికి సహకరిస్తూనే మిగిలిన ఇద్దరు ఎవరి ఇంటిని వాళ్లు చక్కదిద్దుకుంటారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం లోకేశ్‌ను సీఎం కుర్చీలో త్వరగా కూర్చోబెట్టాలనే ఒత్తిడి బాబు మీద పెరుగుతున్నది. ఆ పరిస్థితుల్లో డిప్యూటీగా ఉండటం పవన్‌కు ఇబ్బంది కనుక ఆయన కేంద్రానికి వెళతారనీ, వచ్చే ఎన్నికల నాటికి దక్షిణాదిన బీజేపీ తరఫున సనాతన ప్రచారానికి ఆయనను నియోగిస్తారని తెలుస్తున్నది. పవన్ స్థానంలో నాగబాబు రాష్ట్ర కేబినెట్‌లోకి రావచ్చు. జనసేన కార్యకర్తలు ఇంతకంటే పెద్ద దృశ్యాన్ని ఆశిస్తే నిరాశ తప్పకపోవచ్చు.

vardhelli1959@gmail.com

# ప్రభుత్వం చేయాల్సింది కొండంత!



అభిప్రాయం

దినేశ్ సి. శర్మ

ప్రధాని మోదీ ఆ మధ్య తన 'మన్ కీ బాత్' ప్రసారంలో ఒక ప్రధానమైన ప్రజారోగ్య సవాలు గురించి నొక్కి చెప్పారు. అదేమిటంటే... అధిక బరువు లేదా ఊబకాయం సమస్య. ఒక వ్యక్తి నుండి మరొకరికి నేరుగా సంక్రమించని మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు (ఎన్‌సీడీలు) పెరగడానికి దారితీసే కారకాల్లో ఊబకాయం ఒకటి. వంట నూనె వినియోగాన్ని తగ్గించడం వంటి చిన్న ప్రయత్నాలతో దేశం ఊబకాయం సవాలును పరిష్కరించగలదని ప్రధాని అన్నారు. 'ప్రతి నెలా 10 శాతం తక్కువ నూనె వాడితే సరి. అది ఊబకాయాన్ని తగ్గించే ముందడుగు అవుతుంది' అన్నారాయన.

ఆహారంలో తక్కువ నూనె వాడటం, ఊబకాయాన్ని ఎదుర్కోవడం కుటుంబం పట్ల బాధ్యత కూడా అని ప్రధాని అన్నారు. ప్రధాని ఇచ్చిన ప్రజారోగ్య సందేశం ముఖ్యమైనదే. కానీ అది మొత్తం కథలో ఒక భాగం మాత్రమే. కొవ్వుల అధిక వినియోగం, ప్రధానంగా ఆహారంలో ఉండే ఒక రకమైన ట్రాన్స్ ఫ్యాట్స్ లేదా అసంతృప్త కొవ్వు (ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్) లేదా అనేది ఎన్‌సీడీ వ్యాధులకు కారణమయ్యే వాటిల్లో ఒకటి మాత్రమే. అసంతృప్త కొవ్వు మూలాలలో పాల ఉత్పత్తులు, నెయ్యి, మాంసం, వనస్పతి ఉన్నాయి. ఇతర కొవ్వులను ఎక్కువగా తీసుకోవడం కూడా హానికరం. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ జారీ చేసిన ఆహార మార్గ దర్శకాల ప్రకారం... కొబ్బరి నూనె, నెయ్యి, పామోలిన్ నూనెలో సంతృప్త కొవ్వుల నిష్పత్తి అత్యధికంగా ఉంటుంది. ప్రధాని సూచించినట్లుగా, వంట చేసేటప్పుడు లేదా డ్రెస్సింగ్ చేసేటప్పుడు ఆహారానికి జోడించే కొవ్వుల వినియోగాన్ని తగ్గించడం అనేది మనం వేసే ముందడుగులో సగం మాత్రమే. ప్రాసెస్ చేసిన ఆహారం, ఫాస్ట్ ఫుడ్, వేయించిన స్నాక్స్, కుకీలు వంటి వాటిద్వారా మనం అసంతృప్త కొవ్వులను తీసుకుంటాం. సంతృప్త, అసంతృప్త కొవ్వుల వనరులు కూడా మారుతూ ఉంటాయి. అలాగే వంట నూనెలూ ఉంటాయి. ప్రజారోగ్యంపై ఆరోగ్యకర ప్రభావం కోసం... నూనెలు మాత్రమే కాక నెయ్యి, వనస్పతి అలాగే అల్ట్రా–ప్రాసెస్డ్ ప్యాకేజ్డ్ ఫుడ్, పాల ఉత్పత్తులు తీసుకోవడాన్ని తగ్గించడం అవసరం. అనారోగ్యకరమైన ఆహారం, కూర్చుని పనిచేసే జీవనశైలికి వ్యతిరేకంగా కూడా ఊబకాయంపై జాతీయ ప్రచారాన్ని విస్తరించాలి.

వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాలని కోరడం ద్వారా ఊబకాయ మహమ్మారిని ఎదుర్కోవాల్సిన బాధ్యతను వ్యక్తులపై పెట్టారు ప్రధాని. ఆరోగ్యకర ఆహారపుటలవాట్లను అవలంబించడం అనేది వ్యక్తుల బాధ్యతతోపాటు, సామాజిక బాధ్యత కూడా అంటూ దశాబ్దాలుగా సాగించిన ప్రచారానికి ఇది విరుద్ధం. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలు తినడానికి వీలు కల్పించే, ప్రోత్సహించే వాతావరణపరికల్పనకు తగిన విధానాలను రూపొందించడం ప్రభుత్వ విధి.



ఊబకాయాన్ని పరిష్కరించడానికి వ్యక్తిగతమైన చర్యలతో పాటు ఇతర చర్యలూ అవసరం. ఉదాహరణకు, భారతదేశం వంటనూనె దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉంది. పైగా ప్రభుత్వ విధానాలు పామాయిల్ దిగుమతిని ప్రోత్సహిస్తాయి. దిగుమతి చేసుకున్న అన్ని నూనెలలో ఇది దాదాపు 60 శాతం ఉంటుంది. ప్రాసెస్డ్ ఫుడ్ పరిశ్రమకు పామాయిల్ చాలా ఇష్టమైనది. అయినా అనేక అధ్యయనాలు పామాయిల్ వినియోగంతో హృదయ సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపాయి. వంట నూనెల ఉత్పత్తినీ, దిగుమతినీ నియంత్రించే ప్రభుత్వ విధానాలను ప్రజలకు తక్కువ హానికరమైన వంట నూనెలను అందించే విధంగా రూపొందించాలి.

గత కొన్ని దశాబ్దాలుగా... పెరుగుతున్న ఆదాయాలు, పట్టణీకరణ, ఆహార ఉత్పత్తుల ప్రపంచీకరణ పెరగడంతో దేశంలో ఆహారపుటలవాట్లు మారాయి. ఫలితంగా ఉప్పు, చక్కెర, కొవ్వులు అధికంగా ఉండే అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారాలు ప్రజాదరణ పొందాయి. ఈ ఉత్పత్తులు ఆహార పర్యావరణాన్ని మార్చాయి. ప్రతి చోటా జంక్ ఫుడ్ అందుబాటులో ఉంది. ఈ మార్పుకు ప్రభుత్వ విధానాలు పెద్ద ఎత్తున దోహదపడ్డాయి. ప్రభుత్వాలు చిప్స్, కోలాస్, కుకీలు, నమ్‌కీన్ వంటి వాటిని తయారు చేసే, ప్రాసెస్ చేసే ఫుడ్ కంపెనీలకు సబ్సిడీలను అందిస్తాయి.

ఆరోగ్యకరమైన ఎంపిక కాబట్టి తాజా పండ్లు, కూరగాయలు అందుబాటులో ఉండేలా ప్రోత్సహించాలి. కానీ మన విధానాలు పండ్లు, కూరగాయలను ప్రాసెస్ చేసే కంపెనీలను ప్రోత్సహిస్తాయి. మరోవైపు, జంక్ ఫుడ్‌ను నియంత్రించే ఏ చర్యనైనా ఆహార నియంత్రణ సంస్థలు, పరిశ్రమ ఆదేశం మేరకు నిలిపివేస్తున్నాయి. హాస్యాస్పదం ఏమిటంటే, ఆహార భద్రతా రెగ్యులేటర్, సుప్రసిద్ధ జంక్ ఫుడ్ కంపెనీల భాగస్వామ్యంతో కొన్ని సంవత్సరాలుగా 'ఈట్ రైట్' ప్రచారాన్ని నిర్వహిస్తోంది. జంక్ ఫుడ్‌పై కఠిన నియంత్రణకు మద్దతు పొందే బదులుగా, ఆహార భద్రతా నియంత్రణ సంస్థ అది నియంత్రించాల్సిన వాటితో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 2022 నాటికి ఆహార గొలుసు నుండి పారిశ్రామికంగా ఉత్పత్తి చేయబడిన అసంతృప్త కొవ్వులను తొలగించడానికి 'ఇండియా:75: ఫ్రీడమ్ ఫ్రమ్ ట్రాన్స్ ఫ్యాట్స్' కార్యక్రమాన్ని ఆహార నియంత్రణ సంస్థ 2019లో ప్రారంభించింది. కానీ జంక్ ఫుడ్ పరిశ్రమ నుండి తీవ్ర వ్యతిరేకత వల్ల ఈ లక్ష్యసాధన సాధ్యం కాలేదు.

'కూర్చుని పనిచేసే' జీవనశైలి, అసలు వ్యాయామం చేసే అవకాశం లేనిస్థితులు కూడా గమనార్హం. శారీరకంగా చురుకుగా ఉండటం, వ్యాయామం చేయడం వ్యక్తిగత ఎంపికే అయినా, సమాజ స్థాయిలో శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించే చురుకైన వాతావరణాన్ని సృష్టించడంలో ప్రభుత్వ విధానాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఉదాహరణకు, నడక, వ్యాయామానికి అనుకూలమైన బహిరంగ ప్రదేశాలను అందించడం; ప్రజా రవాణా, పాదచారులకు ప్రత్యేక కాలిబాటలు, సైక్లింగ్ మార్గాలు ఏర్పాటు ప్రజారోగ్యాన్ని కాపాడడంలో కీలకం. వంటనూనె వినియోగాన్ని తగ్గించడం వంటి వ్యక్తిగత చర్యలు ఊబకాయపు చక్రంలో ఒక చిన్న భాగం మాత్రమే. ప్రభుత్వాలు చేయాల్సింది చాలా ఉంది.

వ్యాసకర్త సైన్స్ వ్యవహారాల వ్యాఖ్యాత

## శిక్ష తప్పదు!

జ్యోతిర్మయం

ఇది రామాయణ ఇతిహాసానికి చెందిన సంఘటన. ఒక రోజు శ్రీరామచంద్రుడు సభలో కూర్చుని ఉన్నాడు. ఆ సమయంలో ఓ శునకం సభకు వచ్చింది. దాని తలకు గాయమై రక్తం కారుతోంది. సభలో ఉన్నవారందరూ దాని వంక ఆశ్చర్యంగా చూస్తున్నారు. రాముడు కూడా దానిని చూశాడు. 'నువ్విక్కడికి ఏ పని మీద వచ్చావు... ఏం జరిగింది. జరిగిందేదైనా సరే ధైర్యంగా చెప్పుకో. భయపడకు' అన్నాడు రాముడు.

అప్పుడా శునకం... 'అయ్యా, నేను వీధిలో వెళ్తున్నాను. మార్గ మధ్యంలో వేదశాస్త్రాలు చదువుకున్న ఒక పెద్దా యన ఎదురొచ్చాడు. ఆయన ఏ కారణమూ లేకుండా తన దగ్గరున్న కర్రతో నా తల మీద దెబ్బ వేశాడు. అందువల్ల రక్తం కారుతోంది. ఈ వ్యవహారంలో తగిన తీర్పు ఇవ్వండి' అంది శునకం. రాముడు వెంటనే తన భటులను పంపించి నిందితుణ్ణి రప్పించాడు. అతడు 'నేను వీధిలో వస్తుండగా ఈ కుక్క నాకు అడ్డొచ్చింది. అందువల్ల దానిని కొట్టాను. శాస్త్రాలు చదవుకున్నా... నేను హద్దు మీరాను. నాకు మీరు ఏ శిక్ష వేసినా సరే' అన్నాడు. రాముడు శునకాన్నే అడిగాడు ఏ శిక్ష విధించాలని. అందుకు ఆ శునకం 'ఆయనను ఏదైనా గుడికి ధర్మకర్తగా నియమించండి. అదే ఆయనకు సరైన శిక్ష' అన్నది. అది విన్న రాముడు చిరునవ్వు నవ్వాడు. కానీ అక్కడున్న వారికి ఆశ్చర్యమేసింది. 'అదేలాగూ... తప్పు చేసిన వారికి శిక్ష విధించడమే సముచితం. కానీ అది మానేసి అతనికి ధర్మకర్త హోదా కల్పించమని కోరడమేమిటీ' అని వారు ఆ శునకాన్నే అడిగారు. దానికి శునకం... 'నేను క్రితం జన్మలో ఓ ఆలయానికి ధర్మకర్తగా ఉండేదానిని. ఎంతో అప్రమత్తంగానే నా విధులను నిర్వహిస్తూ వచ్చాను. అయినా మానవ సహజమైన కక్కుర్తితో ఆలయ సంపదను తప్పుగా అనుభవించాను. ఫలితంగా మరుజన్మలో కుక్కగా జన్మించి అవస్థలు పడుతున్నాను. ఇవే అవస్థలు ఈ పెద్దమనిషి కూడా పడాలి' అని పలికింది. హిందువుల్లో తప్పు చేసినవారు ఈ జన్మలో కాకపోయినా మరో జన్మలోనైనా శిక్ష అనుభవించాల్సిందే అనే నమ్మకం ఉంది. ప్రజల్లో నైతికత, ధర్మం వర్ధిల్లడానికి ఇటువంటి నమ్మకాలు దోహదం చేస్తాయి. సమాజానికి ఈ తరహా నీతి బోధనలు చేయడమే పురాణ కథల లక్ష్యం. – యామిజాల జగదీశ్



## కుంభమేళాకు రైళ్లలో 4.24 కోట్ల మంది

పండుగలు, వేసవి కాలం లాంటి సందర్భాల్లో మనదేశంలో ప్రయాణాలు ఎక్కువగా జరుగుతాయి. రైల్వే స్టేషన్లు జనాలతో కిక్కిరిసిపోతాయి. ఆ రద్దీని తట్టుకునేందుకు ప్రత్యేక రైళ్లు నడుపుతుంది రైల్వే శాఖ. కొత్త రైళ్ల కోసం 2024–25 ఫిబ్రవరి నాటికి 6,485 కొత్త కోచ్‌లను తయారుచేసింది.

**13,523** 2024లో వేసవి, హోలీ రద్దీని తట్టుకునేందుకు ప్రత్యేక రైళ్లు తిరిగిన ట్రిప్పులు

**7,990** 2024 అక్టోబరు 1 నుంచి నవంబర్ 30 వరకు దసరా, దీపావళి వంటి పండుగల రద్దీ నేపథ్యంలో ప్రత్యేక ట్రిప్పులు

**1.8** కోట్ల మంది దసరా, దీపావళి సమయంలో రైళ్లలో ప్రయాణించినవారు

**17,300** ఇటీవల ముగిసిన మహా కుంభమేళాకు రైల్వే శాఖ నడిపిన ప్రత్యేక రైళ్లు

**4.24** కోట్ల మంది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 28 వరకు జరిగిన కుంభమేళా సందర్భంగా ప్రయాణించినవారు

ఆధారం: లోక్‌సభలో రైల్వే శాఖ

## ఈ నెల 19న అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్ర

### అగ్రిగోల్డ్ బాధితుల సంఘం గౌరవ అధ్యక్షుడు నాగేశ్వరరావు

**సాక్షి, అమరావతి:** ఈ నెల 19న అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ బాధితుల సంఘం గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. విజయవాడలోని రైల్వేస్టేషన్ నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం మీదుగా ధర్నాచౌక్ వరకు పాదయాత్ర నిర్వహించి సభ నిర్వహిస్తామని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాలకు చెందిన 32 లక్షల మంది రూ.6,380కోట్లు డిపాజిట్లు చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలైనా అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేలా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, ఇప్పటికైనా బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సత్వర న్యాయ పరిష్కారం కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# పుట్టెడు దుఃఖంలో ఉన్న పేదలపై భారం

- ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి మృతదేహాల తరలింపునకు వాహనాలు కరువు
- సగం మృతదేహాలను మాత్రమే ఇళ్లకు చేరుస్తున్న మహాప్రస్థానం వాహనాలు
- మిగిలినవాటికి ప్రైవేటు అంబులెన్స్‌లే దిక్కు.. రూ.వేలల్లో డ్రైవర్ల డిమాండ్
- 53 వాహనాలు సమకూరుస్తున్నామని ప్రకటనలతో కూటమి ప్రభుత్వం కాలక్షేపం




**సాక్షి, అమరావతి:** ఓవైపు అయినవారిని కోల్పోయి పుట్టెడు దుఃఖం.. మరోవైపు వారి మృతదేహాల తరలింపు భారం.. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకుల దోపిడీ..! ప్రమాదాలకు గురై, అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మరణించినవారి మృతదేహాలను స్వస్థలాలకు చేర్చేందుకు బంధువులు ఎదుర్కొంటున్న కష్టం ఇది. ప్రైవేట్ ఆసుపత్రులలో సొంత డబ్బుతో చికిత్స చేయించుకునే స్థోమత లేకనే ప్రభుత్వ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న పేద, మధ్య తరగతికి ఇబ్బందులు పరిపాటిగా మారాయి. మందులు, వైద్యులు, సిబ్బంది కొరతతో పాటు మృతదేహాలను తరలించే వాహనాల కొరత కూడా అధికంగా ఉంటోంది. ప్రైవేటు అంబులెన్స్ వారు చెప్పిందే ధర..! వారు అడిగినంత ఇవ్వకపోయినా, మరో వాహనంలో తరలింపునకు ప్రయత్నించినా అడ్డుకుని గొడవకు సైతం దిగుతున్నారు. వీరితో ఆసుపత్రుల్లోని కొందరు సిబ్బంది సైతం చేతులు కలిపి.. వార్డుల్లో ఎవరైనా మృతి చెందితే సమాచారం చేరవేస్తున్నారు. అంబులెన్స్ నిర్వాహకులు నేరుగా వార్డుల్లోకి వెళ్లి మరీ బాధిత కుటుంబ సభ్యులతో బేరాలకు దిగుతున్నారు.

- జిల్లాల పరిధిలో అయితే 50 కిలోమీటర్ల వరకు అంబులెన్స్ అద్దె, డ్రైవర్ బేటా/బత్తా, డీజిల్‌కు రూ.5 వేల నుంచి రూ.7 వేల మేర వసూలు చేస్తున్నారు. 50 నుంచి 100 కి.మీ.కు రూ.10 వేలపైన, వంద కి.మీ. పైగా ఉన్న దూరానికి రూ.15 వేల నుంచి రూ.20 వేలు అంతకంటే ఎక్కువ కూడా ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు.

### సగం మంది సొంత ఖర్చుతోనే..

పెద్ద ఆసుపత్రుల్లో నమోదైన మరణాల్లో మృతదేహాలను ఉచితంగా స్వస్థలాలకు చేరవేసే మహాప్రస్థానం వాహనాలకు తీవ్ర కొరత ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 17 చోట్ల 54 వాహనాలు ఉండగా సగం మృతదేహాలను మాత్రమే ప్రభుత్వం ఉచితంగా తరలిస్తోంది. మిగిలిన సగంవాటికి ప్రైవేట్ అంబులెన్స్‌లను ఆశ్రయించక తప్పడం లేదు. గత ఏడాది ఏప్రిల్–ఆగస్టు మధ్య 17 చోట్ల 25,094 మరణాలు నమోదవగా, 13 వేల కేసుల్లోనే మహాప్రస్థానం వాహనాల్లో మృతదేహాలను తరలించారు. నంద్యాల, విజయనగరం, మచిలీపట్నంలో కేవలం ఒక్కటి చొప్పునే వాహనాలు ఉన్నాయి. వైఎస్సార్, ఏలూరు, ఒంగోలు, రాజమహేంద్రవరం, నెల్లూరుల్లో రెండేసి వాహనాలే ఉన్నాయి. అప్పటికే ఇవి మృతదేహాల తరలింపునకు వెళ్తే తిరిగి వచ్చేదాక ఎదురుచూడాల్సి ఉంటోంది.

- గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, కర్నూలు, కాకినాడ వంటి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో రోజువారీ మరణాలకు, అందుబాటులో ఉన్న వాహనాలకు పొంతన లేదు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్యే మృతదేహాలను తరలించాలనే నిబంధనలున్నాయి. రాత్రివేళ చనిపోతే.. మృతదేహాలను మార్చురీల్లో భద్రపరిచి, మరుసటి ఉదయం తరలించాల్సి వస్తోంది. అప్పటికి మృతుల సంఖ్య పెరిగి వాహనాలకు తీవ్ర డిమాండ్ నెలకొంటోంది.

### ప్రకటనలతో కాలక్షేపం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వ ఆసుపత్రులకు మహాప్రస్థానం వాహనాలు సమకూరుస్తున్నామంటూ పలుసార్లు మంత్రి సత్యకుమార్ ప్రకటనలు చేశారు. డిసెంబరులో 53 వాహనాలకు సీఎం ఆమోదం తెలిపారని వెల్లడించారు. కానీ, అంబులెన్స్‌లు అందుబాటులోకి వచ్చిన దాఖలాలు లేవు. కాగా, ప్రభుత్వం సమకూరుస్తామని చెబుతున్న వాహనాలు ప్రస్తుత అవసరాలకు సరిపోవని, ఇంకా పెంచాలని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు కోరుతున్నారు.

**ప్రస్తుతం అందుబాటులో ఉన్న మహాప్రస్థానం వాహనాలు**

| ప్రాంతం | ప్రస్తుతం | వైద్య శాఖ సిఫార్సు చేసినవి |
|---|---|---|
| విజయవాడ | 5 | 2 |
| గుంటూరు | 7 | 7 |
| ఏలూరు | 2 | 3 |
| ఒంగోలు | 2 | 2 |
| మచిలీపట్నం | 1 | 2 |
| కాకినాడ | 7 | 3 |
| రాజమండ్రి | 2 | 1 |
| విశాఖ | 6 | 7 |
| విజయనగరం | 1 | 0 |
| శ్రీకాకుళం | 2 | 2 |
| అనంతపురం | 3 | 3 |
| కర్నూలు | 6 | 10 |
| కడప | 2 | 3 |
| నంద్యాల | 1 | 1 |
| కుప్పం | 1 | 0 |
| తిరుపతి | 4 | 6 |
| నెల్లూరు | 2 | 2 |

**జీజీహెచ్‌ల వద్ద ప్రైవేట్ అంబులెన్స్‌లు ఇలా**

| నగరం | వాహనాలు |
|---|---|
| విశాఖ (కేజీహెచ్) | 65 |
| గుంటూరు | 60 |
| కర్నూలు | 60 |
| నెల్లూరు | 45 |
| ఏలూరు | 40 |
| అనంతపురం | 40 |

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



జాతీయ రహదారి వెంబడి చెత్తను ఎత్తుతున్న పెమ్మసాని

**నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్):** పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని నిషేధించడంలో ప్రభుత్వానికి సహకరించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కాకాని రోడ్ వై జంక్షన్ వద్ద జరిగిన జాతీయ రహదారి పరిశుభ్రత కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రజారోగ్యానికి కేన్సర్ వంటి వ్యాధుల కారకంగా మారిందని, ప్రజలు, ప్రభుత్వం సంయుక్త కార్యాచరణ ద్వారానే దీనిని అడ్డుకోగలమని చెప్పారు. విద్యార్థులు, అధికారులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి, జాతీయ రహదారి వెంబడి వ్యర్థాలను వారితో కలిసి శుభ్రం చేశారు.

## 'వివేకా హత్య కేసు'లో సపోర్టు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది

### సీబీఐ దర్యాప్తులో చాలా లోపాలు: నర్రెడ్డి సునీత

**పులివెందుల:** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు విషయంలో సపోర్టు ఇస్తామని ప్రభుత్వం చెప్పినట్లు ఆయన కుమార్తె నర్రెడ్డి సునీత వెల్లడించారు. నిందితులను, సాక్షులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వివేకా వర్ధంతి సందర్భంగా శనివారం వైఎస్సార్ జిల్లా పులివెందులలోని వివేకా సమాధి వద్ద సునీత, రాజశేఖరరెడ్డి దంపతులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సునీత మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ వివేకా హత్య జరిగి ఆరేళ్లు అవుతోందన్నారు. ఈరోజు నిందితుల్లో ఒకరు తప్ప.. మిగిలిన వాళ్లంతా బయట తిరుగుతున్నారని చెప్పారు. సీబీఐ దర్యాప్తు ఆగిపోయిందని.. ట్రయల్ ఇంకా మొదలు కాలేదన్నారు. నిందితుల కంటే తమ కుటుంబానికి ఎక్కువ శిక్ష పడుతున్నట్లుగా ఉందన్నారు. సీబీఐ మళ్లీ దర్యాప్తు మొదలుపెడుతుందనే నమ్మకంతో ఉన్నామని చెప్పారు. దర్యాప్తులో చాలా లోపాలు జరిగాయన్నారు.

# బాలినేనీ.. నీ జల్సాలకేగా ఆస్తులు పోయింది

### వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరు రవిబాబు

**ఒంగోలు టౌన్:** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జల్సాలు, పేకాటకే ఆస్తులు పోగొట్టుకొన్నారని, రాజకీయాల్లోకి వచ్చి నాన్న సంపాదించిన ఆస్తులను అమ్ముకున్నానంటూ అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని వైఎస్సార్‌సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరు రవిబాబు చెప్పారు. రవిబాబు శనివారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అధికారాన్ని అడ్డు పెట్టుకొని బాలినేని వేల కోట్ల రూపాయలు పోగేసుకున్నారని చెప్పారు. ఆయన వియ్యంకుడికి ఆస్తులు



ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. ఆయన బాలినేని బినామీ కాదా అని ప్రశ్నించారు. బాలినేని చేసిన రాజకీయాలు, జల్సాలకు ఎన్నిసార్లు వారి నాన్న ఆస్తులను అమ్ముకోవాలో చెప్పాలన్నారు. విలాసాల కోసం ప్రత్యేక విమానంలో రష్యా వెళ్లి పేకాట ఆడే శక్తి ఆయన నాన్న ఆస్తితోనే వచ్చిందా అని నిలదీశారు. శ్రీలంక, గోవా క్లబ్బుల్లో ఆడిన కోట్ల రూపాయల పేకాటలకు ఆయన నాన్న ఆస్తి ఒక్క రోజుకు సరిపోతుందా అని ప్రశ్నించారు. సౌమ్యుడినని పైకి చెప్పుకొనే ఆయన.. ఎవరి జోలికీ రాని బ్రాహ్మణులు, వైశ్యుల మాన ప్రాణాలను, ఆస్తులను దెబ్బతీశారని, ఆ శాపం వల్లే ఇవాళ ఆయనకీ దుస్థితి వచ్చిందని చెప్పారు. ఆయన హయాంలో జరిగిన భూ కబ్జాల మీద అప్పటి ప్రభుత్వం విచారణ కోసం సిట్ వేస్తే అడ్డుకోవడానికి ప్రయత్నించారని, ఆయన అవినీతి మీద ఎమ్మెల్యే విచారణ కోరుతున్నారన్న భయంతోనే పార్టీ మారారని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు బాలినేని టీడీపీకి కోవర్టుగా పనిచేసి, జిల్లాలో ఎంతమంది వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను ఆ పార్టీలోకి పంపించారో ప్రజలందరికీ తెలుసునని చెప్పారు. జగనన్న కోసం మంత్రి పదవిని త్యాగం చేశారనడం అబద్ధమేనన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించిన తరువాత అప్పటి మంత్రులు కొండా సురేఖ, పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాత్రమే రాజీనామా చేశారని తెలిపారు. రోశయ్య సీఎంగా ఉన్నంత కాలం బాలినేని మంత్రి పదవిని అంటిపెట్టుకొని ఉన్నారని, ఆయన సమర్థత మీద నమ్మకం లేక కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్లోకి తీసుకోలేదని వివరించారు. అప్పటికీ 2 నెలలు మంత్రి పదవి కోసం పడిగాపులు కాసి, రాదని తెలిసిన తరువాతే రాజీనామా చేశారని చెప్పారు. వైఎస్ జగన్ పాదయాత్రలో కూడా ముఖం చాటేసి, ఇవ్వాళ త్యాగం చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. జగన్ గెలుపోటములను నిర్ణయించే శక్తి, స్థాయి ఆయనకు లేవని చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి లేకుండా బాలినేని వైఎస్సార్‌కు బంధువు ఎలా అవుతారో చెప్పాలన్నారు. ఓడిపోయిన ప్రతిసారీ పారిపోయే బాలినేని లీడరే కాదని తేల్చి చెప్పారు.

# మూతిపై మైకు

**లేడీ రిపోర్టర్ అత్యుత్సాహం ● కోపంగా లుక్కిచ్చిన ట్రంప్**





**వాషింగ్టన్:** ఓ లేడీ రిపోర్టర్ అత్యుత్సాహం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇబ్బందికర పరిస్థితి తెచ్చిపెట్టింది. శుక్రవారం వాషింగ్టన్ డీసీలో గాజాపై మీడియా ప్రశ్నలకు బదులిస్తుండగా ఒక రిపోర్టర్ తన మైక్‌ను ట్రంప్‌కు మరీ దగ్గరగా పెట్టేందుకు ప్రయత్నించింది. దాంతో అది కాస్తా అనుకోకుండా ఆయన మూతికి తాకింది. దాంతో అధ్యక్షుడు తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఆమెకేసి ఆగ్రహంగా చూడటమే గాక ఇదేం పని అన్నట్టుగా కనుబొమ్మలు ఎగరేశారు. 'ఏం చేశావ్ నువ్వు!' అంటూ నిలదీశారు. తర్వాత మీడియా ప్రశ్నలకు బదులిస్తూ, 'ఈ రాత్రి ఆమె టీవీ షోగా, బిగ్ స్టోరీగా మారిపోయింది' అంటూ తనదైన శైలిలో స్పందించారు. ఈ ఉదంతంపై నెటిజన్లు విపరీతంగా స్పందిస్తున్నారు. వారి జోకులు, కామెంట్లతో ఇంటర్నెట్ హోరెత్తిపోతోంది. ''ఇందులోనూ కుట్ర కోణముందేమో! మైక్‌కు ప్రాణాంతక ఆంత్రాక్స్ పొడి, ఫెంటానిల్ డ్రగ్ వంటివేమైనా రుద్దారేమో. ఏమైనా దీన్నంత తేలిగ్గా తీసుకోరాదు'' అని ఒక ఎక్స్ యూజర్ చెణుకు విసిరాడు. 'ట్రంప్ గనుక మరికొన్ని గంటల్లో అనుమానాస్పదంగా మరణిస్తే అందుకు ఆ లేడీ రిపోర్టరే కారకురాలు' అని మరొకరు, ''మైక్‌పై విషం పూసి ఉండొచ్చు. కాస్త అతిగా అనిపించినా సరే, దీనిపై లోతైన విచారణ జరగాల్సిందే'' అని ఇంకొకరు రాసుకొచ్చారు. ఇది క్షమించరాని భద్రతా లోపమంటూ ట్రంప్ మద్దతుదారులు ఆగ్రహిస్తున్నారు. రిపోర్టరైనా సరే, మైక్‌తో అంత దగ్గరికి ఎలా రానిస్తారని ప్రశ్నిస్తున్నారు.

# ఇష్టం లేకున్నా నవ్వాల్సిందే పాపం!

**భార్య ఉషను ఉద్దేశించి వాన్స్ వ్యాఖ్యలు ● చౌకబారు హాస్యమంటూ నెటిజన్ల ధ్వజం**



భర్త వాన్స్ మాటలకు నవ్వుతున్న ఉష

**వాషింగ్టన్:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషా చిలుకూరిని ఉద్దేశించి చేసిన సరదా వ్యాఖ్యలు కాస్తా గురి తప్పి బెడిసికొట్టాయి. మిషిగాన్‌లో ఒక కార్యక్రమానికి ఆయన భార్యాసమేతంగా హాజరయ్యారు. తన భార్య అమెరికా సెకండ్ లేడీగా గొప్పగా బాధ్యతలు నిర్వర్తిస్తోందంటూ పొగడ్తలు కురిపించారు. పనిలో పనిగా, ''అయితే ఒక్కటి మాత్రం నిజం. నేనెంత అర్థంపర్థం లేని మాటలు మాట్లాడినా ఆమె నవ్వాల్సిందే పాపం! ఎందుకంటే చుట్టూ కెమెరాలుంటాయి! నవ్వుతూ నాతో శ్రుతి కలపాలి. మరో దారి లేదు''అంటూ చెణుకులు విసిరారు. కానీ ఆ కామెంట్లు విమర్శలకు దారితీశాయి. తనకు సెన్సాఫ్ హ్యూమర్ అస్సలు లేదని వాన్స్ మరోసారి నిరూపించుకున్నారంటూ నెటిజన్లు తప్పుబడుతున్నారు. చౌకబారు వ్యాఖ్యలతో భార్యను చీర్‌లీడర్‌గా చిత్రించారంటూ తూర్పారబడుతున్నారు. హాస్యం అనుకుని వాన్స్ చేసే కామెంట్లు ఎప్పుడూ ఇలాగే గురి తప్పుతూ ఉంటాయంటూ ఎద్దేవా చేశారు. వాన్స్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు కూడా ఉష ఎప్పట్లాగే ఆయన వెనకాల నుంచుని నవ్వుతూ చూస్తుండిపోవడం విశేషం! గత ఉపాధ్యక్షునిగా వాన్స్ ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయనకేసి ఉష ఆప్యాయంగా, గర్వంగా, చిరునవ్వుతో చూస్తున్న ఫొటోలు, వీడియోలు వైరల్ కావడం తెలిసిందే. తెలుగు మూలాలున్న ఉష 2014లో వాన్స్‌ను పెళ్లాడారు. వారికి ముగ్గురు పిల్లలు. వాన్స్ దంపతులు ఈ నెలాఖర్లో భారత్ రానున్నారు. సెకండ్ లేడీ హోదాలో ఉషకు ఇది తొలి భారత పర్యటన.

# సునీత వచ్చేస్తోంది!

**ఎట్టకేలకు ఐఎస్ఎస్‌కు బయల్దేరిన స్పేస్‌ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్**



నింగిలోకి దూసుకెళ్తున్న స్పేస్‌క్రాఫ్ట్ (ఇన్‌సెట్‌లో సునీత)

**కేప్ కెనావెరాల్:** సుదీర్ఘ నిరీక్షణకు తెరపడే సమయం వచ్చేసింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో తొమ్మిది నెలలుగా చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఎట్టకేలకు భూమికి తిరిగి రానున్నారు. వారిని వెనక్కు తీసుకురావడానికి స్పేస్‌ఎక్స్ సంస్థ 'నాసా' సహకారంతో క్రూ–10 మిషన్ ప్రారంభించింది. అమెరికాలోని కెనెడీ స్పేస్ సెంటర్ నుంచి స్థానిక కాలమానం ప్రకారం శనివారం తెల్లవారుజామున ఫాల్కన్–9 రాకెట్ ద్వారా డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌ను అంతరిక్షంలోకి పంపింది. ఇందులో నలుగురు వ్యోమగాములు అన్నె మెక్‌క్లెయిన్, నికోల్ అయేర్స్ (అమెరికా), తుకుయా ఒనిషీ (జపాన్), కిరిల్ పెస్కోవ్ (రష్యా)లున్నారు. వారు ఆర్నెల్లపాటు ఐఎస్ఎస్‌లోనే ఉంటారు. గత సెప్టెంబర్‌లో స్పేస్‌ఎక్స్ వ్యోమనౌకలో ఐఎస్ఎస్‌కు వెళ్లిన ఇద్దరు వ్యోమగాములతో కలిసి సునీత, విల్మోర్ తిరిగొస్తారు. వాతావరణం అనుకూలిస్తే ఆ నలుగురూ వారం రోజుల్లో తిరిగొచ్చే అవకాశం ఉంది. వారు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో దిగుతారు.

### వారం అనుకుంటే...

బోయింగ్ సంస్థ అభివృద్ధి చేసిన స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్ తొలి మానవసహిత అంతరిక్ష ప్రయోగంలో భాగంగా 2024 జూన్ 5న సునీత, విల్మోర్ ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఎనిమిది రోజుల్లో వెనక్కి రావాలి. కానీ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అది వీలవలేదు. స్పేస్‌షిప్ థ్రస్టర్లు విఫలమవడంతో పాటు హీలియం గ్యాస్ లీకవుతున్నట్లు గుర్తించారు. మరమ్మత్తులకు ప్రయత్నించినా లాభం లేకపోయింది. దాంట్లో వారిని వెనక్కు తీసుకురావడం ప్రాణాలకే ప్రమాదమని నిపుణులు హెచ్చరించడంతో స్టార్‌లైనర్ ఖాళీగానే తిరిగొచ్చింది. తర్వాత వారిని తీసుకొచ్చేందుకు పలుమార్లు ప్రయత్నించినా కుదర్లేదు. చివరికి ఇటీవలి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఈ అంశం ప్రచారాస్త్రంగా మారింది. తాము అధికారంలోకి వస్తే సునీత, విల్మోర్‌ను సాధ్యమైనంత త్వరగా రప్పిస్తామని జో బైడెన్, డొనాల్డ్ ట్రంప్ ఇద్దరూ ప్రకటించారు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వారిని తీసుకొచ్చేందుకు స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ సాయం కోరారు. మస్క్ చొరవతో క్రూ–10 మిషన్ ప్రారంభమైంది. అంతా అనుకున్నట్టు జరిగితే వారం రోజుల్లో సునీత, విల్మోర్ మళ్లీ భూమిపై అడుగుపెడతారు.



శుక్రవారం క్రూ–10 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు బయలుదేరిన వ్యోమగాములు వీరే...

# మీ దేశానికో నమస్కారం!

**అమెరికాకు భారత విద్యార్థిని గుడ్‌బై**

- పాలస్తీనాకు మద్దతిచ్చిందంటూ ట్రంప్ సర్కారు కన్నెర్ర
- ఉగ్రవాద సానుభూతిపరురాలంటూ స్టూడెంట్ వీసా రద్దు
- సెల్ఫ్ డిపోర్టేషన్ ద్వారా స్వచ్ఛందంగా తిరిగొచ్చిన రంజని



భారత్‌కు బయల్దేరే ముందు న్యూయార్క్ ఎయిర్‌పోర్టులో రంజని

**న్యూయార్క్/వాషింగ్టన్:** డిపోర్టేషన్. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ అంతటా మారుమోగుతున్న పదం. అక్రమంగా చొరబడ్డారంటూ భారతీయులతో సహా ఎంతోమందిని ఎడాపెడా తిప్పి పంపిన వైనం రేపిన కలకలం అంతా ఇంతా కాదు. కరడుగట్టిన నేరస్తుల్లా కాళ్లూ చేతులకు సంకెళ్లు వేసి, సరుకు మూటల మాదిరిగా సైనిక విమానాల్లో కుక్కి మరీ రవాణా చేసిన అమానుషత్వంపై వెల్లువెత్తిన విమర్శలు అన్నీ ఇన్నీ కాదు. అలాంటి ట్రంప్ సర్కారుకు రంజనీ శ్రీనివాసన్ అనే భారత విద్యార్థిని మర్చిపోలేని షాకిచ్చారు. పాలస్తీనా ఆందోళనలకు మద్దతిచ్చిందంటూ అమెరికా ప్రభుత్వం ఆమెపై ఉగ్రవాద సానుభూతిపరురాలు అనే ముద్ర వేసింది. ఆ అభియోగాలకు రుజువులేమీ చూపకుండానే తన ఎఫ్–1 స్టూడెంట్ వీసాను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో చిర్రెత్తుకొచ్చిన రంజని, మితిమీరిన దురభిమానంతో మతిలేని దూకుడు ప్రదర్శిస్తున్న ట్రంప్ సర్కారుకు దిమ్మతిరిగే నిర్ణయం తీసుకున్నారు. 'నువ్వు నన్ను వెళ్లగొట్టేదేమిటి? నేనే నీ దేశంలో ఉండదలచుకోలేదు పో'మ్మంటూ తనను తానే డిపోర్ట్ చేసుకున్నారు! విద్యార్థులంతా అపురూపంగా భావించే అమెరికా స్టూడెంట్ వీసాను 'ఆఫ్ట్రాల్' అంటూ వదులుకుని స్వచ్ఛందంగా భారత్ తిరిగొచ్చారు. వలసదారులను తిప్పి పంపే ప్రక్రియను వేగవంతం చేసేందుకు ట్రంప్ సర్కారు ఇటీవల ఏరికోరి అందుబాటులోకి తెచ్చిన సెల్ఫ్ డిపోర్టేషన్ సదుపాయాన్నే రంజని ఇందుకు ఉపయోగించుకోవడం విశేషం! తద్వారా అమెరికా తీరును ప్రతీకాత్మకంగా ఎండగట్టారామె. కొలంబియా వర్సిటీ కొన్నాళ్లుగా గాజా అనుకూల నిరసన ఉద్యమానికి కేంద్రబిందువుగా తయారవడం తెలిసిందే. అక్కడి విద్యార్థులు హమాస్ ఉగ్ర సంస్థకు పరోక్షంగా మద్దతిస్తూ దాని సానుభూతిపరులుగా మారారని ట్రంప్ సర్కారు తీవ్ర ఆగ్రహంతో ఉంది. రంజని కూడా హమాస్‌కు మద్దతిచ్చే కార్యకలాపాల్లో పాలుపంచుకున్నారని ఇటీవల అభియోగాలు మోపింది. ఆమె ఎఫ్–1 స్టూడెంట్ వీసాను రద్దు చేస్తూ హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగం మార్చి 5న నిర్ణయం తీసుకుంది. దాంతో కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) హోం యాప్‌లోని సెల్ఫ్ డిపోర్టేషన్ సదుపాయం ద్వారా రంజని మార్చి 11న స్వచ్ఛందంగా అమెరికాను వీడారు. న్యూయార్క్ విమానాశ్రయంలో ఆమె హడావుడిగా బోర్డింగ్ కేసి వెళ్తున్న వీడియోను హోమ్‌లాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోయెమ్ ఎక్స్‌లో షేర్ చేశారు.

### ఏమిటీ స్వీయ బహిష్కరణ యాప్?

కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) హోం యాప్‌ను ప్రయాణ, రవాణా సదుపాయాల నిమిత్తం బైడెన్ సర్కారు 2022లో అందుబాటులోకి తెచ్చింది. తర్వాత శరణార్థుల దరఖాస్తులను కూడా ప్రాసెస్ చేసేలా దాని పరిధిని పెంచారు. ట్రంప్ వచ్చాక 'దేశం వీడాలని భావిస్తున్నా' అంటూ సెల్ఫ్ డీపోర్ట్ ఆప్షన్ కొత్తగా చేర్చారు. ప్రభుత్వం తిప్పి పంపేయాల్సిన పని లేకుండా తమంత తాముగానే దేశం వీడటానికి వీలు కల్పించే ఈ ఆప్షన్‌ను మార్చి 10న అందుబాటులోకి తెచ్చారు. అదే రోజు రంజని దాన్ని వినియోగించుకున్నారు. ఆ మర్నాడే న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో విమానమెక్కి అమెరికాను వీడారు.

### ఎవరీ రంజని?

భారత్‌కు చెందిన రంజని అహ్మదాబాద్‌లో సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్లానింగ్, టెక్నాలజీ యూనివర్సిటీలో డిగ్రీ చేశారు. తర్వాత ఫుల్‌బ్రైట్ నెహ్రూ, ఇన్‌ల్యాక్స్ స్కాలర్‌షిప్‌లపై అమెరికా వెళ్లి ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో డిజైన్ విభాగంలో మాస్టర్ డిగ్రీ చేశారు. తర్వాత న్యూయార్క్‌లోని ప్రఖ్యాత కొలంబియా వర్సిటీలో ఎం.ఫిల్ చేశారు. తర్వాత అక్కడే గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, ప్లానింగ్, ప్రిజర్వేషన్ విభాగంలో డాక్టోరల్ విద్య అభ్యసిస్తున్నారు. వాతావరణ మార్పులకు తొలుత ప్రభావితమయ్యే వర్గాలకు కాపాడేందుకు వాషింగ్టన్ కేంద్రంగా పని చేసే ఓ స్వచ్ఛంద సంస్థలోనూ రంజని పని చేశారు. ప్రఖ్యాత మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వెస్ట్ ఫిలడెల్ఫియా ల్యాండ్‌స్కేప్ ప్రాజెక్ట్‌లో పరిశోధకురాలిగా కూడా సేవలందించారు. 'బంగారం, సైనేడ్: కుటుంబం, కులం, కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్(కేజీఎఫ్)లో ఖనిజ తవ్వకాల తర్వాత అక్కడి కులరాజకీయాలు'' అంశంపై పరిశోధన చేశారు. 'భారత్‌లో పట్టణ సమీప ప్రాంతాల్లో భూములు–కూలీల మధ్య సంబంధాలు, నిరుద్యోగం' అంశంపై అమెరికాలో పరిశోధన చేస్తున్నారు.

# తిండి పెట్టకుండా కొట్టారు

- తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకున్నారు
- బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన రన్యారావు ఆరోపణలు
- డీఆర్ఐ డీజీకి లేఖ రాసిన నటి



**బెంగళూరు:** బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అక్రమంగా బంగారం తరలిస్తూ పట్టుబడిన కేసులో నిందితురాలు, కన్నడ నటి రన్యా రావు తాజాగా రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులపై ఆరోపణలు గుప్పించారు. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ)కు మార్చి ఆరో తేదీన హర్షవర్ధిని రన్యా పేరిట ఆమె రాసిన లేఖ తాజాగా బహిర్గతమైంది. పరప్పన అగ్రహార జైలు చీఫ్ సూపరింటెండెంట్ ద్వారా ఆమె ఈ లేఖను డీఆర్ఐకు పంపించారు. దుబాయ్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నప్పుడు తాను బంగారాన్ని తీసుకురాలేదని ఆ లేఖలో పేర్కొన్నారు. కస్టడీలో ఉన్న సమయంలో రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు పలుమార్లు చెంప దెబ్బ కొట్టారని, తెల్ల కాగితాలపై బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని చెప్పారు. ''ఈ అంశంలో నేను నిరపరాధినని వివరించేందుకు ఎంత ప్రయత్నించినా అధికారులు నా మాటల్ని వినిపించుకోలేదు. ఎయిర్‌పోర్ట్ బయటకాకుండా విమానంలోనే నన్ను అరెస్ట్‌చేశారు. కోర్టులో హాజరుపరచడానికి ముందు వరకు అధికారులు మొత్తంగా 10, 15 సార్లు చెంపదెబ్బ కొట్టారు. కొట్టినా, చెంపదెబ్బ తిన్నాసరే వాళ్లు టైప్‌చేసిన పేజీలపై సంతకాలు చేయబోనని చెప్పా. దీంతో అన్యాయంగా మా తండ్రి పేరును ఈ కేసులోకి లాగి పరువు తీస్తామని బెదిరించారు. తీవ్రమైన ఒత్తిడి కారణంగా వాళ్లు చెప్పినపనిచేశా. దాదాపు 60 టైప్‌చేసిన పేజీలపై, 40 తెల్లకాగితాలపై సంతకాలు చేశా''అని అన్నారు. రన్యా రావు సవతి తండ్రి కె.రామచంద్రరావు ప్రస్తుతం కర్ణాటక రాష్ట్ర పోలీసుల గృహ, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. ''మూడో తారీఖు సాయంత్రం అరెస్టయితే నాలుగో తేదీ రాత్రి కోర్టులో హాజరుపరిచేదాకా నన్ను నిద్రపోనివ్వలేదు, తిండి పెట్టలేదు. ఆరోజు ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల్లా నటించిన కొందరు వ్యక్తులు ఆ విమానంలోని కొందరు ప్రయాణికులను రక్షించేందుకు నన్ను ఈ కేసులో అన్యాయంగా ఇరికించారు. జడ్జి ఎదుట హాజరుపరిచేందుకు కారులో తీసుకెళ్తేటప్పుడూ అధికారులు బెదిరించారు. కొట్టిన విషయం చెప్తే నాన్న సంగతి, నా సంగతి చూస్తామని బెదిరించారు. రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల కస్టడీలో ఉన్నకాలంలో బలవంతంగా తీసుకున్న నా వాంగ్మూలాలకు విలువ ఇవ్వకండి''అని డీఆర్ఐకు లేఖలో విజ్ఞప్తి చేశారు. కస్టడీలో ఉన్న కాలంలో కళ్ల కింద నల్లని చారలతో, నిస్సత్తువగా ఉన్న రన్యా రావు ఫొటో ఒకటి వైరల్‌గా మారిన విషయం తెల్సిందే. మూడ్రోజులు రెవెన్యూ ఇంటెలిజెన్స్ కస్టడీలో ఉన్న ఆమెను ఆ తర్వాత జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. గతంలో రన్యా రావు భిన్న వాదనలు చేశారు. అరెస్టసమయంలో తన నుంచి పోలీసులు 17 బంగారు కడ్డీలను స్వాధీనం చేసుకున్నారని ఏడోతేదీన వాంగ్మూలంలో ఒప్పుకున్నారు. అధికారులు ఇష్టమొచ్చినట్టు తిట్టారని పదో తేదీన కోర్టులో ఆమె చెప్పారు. అయితే కొట్టలేదని ఒప్పుకున్నారు. మరోవైపు, రన్యారావు సవతి తండ్రి రామచంద్రరావును కర్ణాటక ప్రభుత్వం తాజాగా సెలవుపై పంపించింది. ఈ మేరకు శనివారం నిర్ణయం తీసుకుంది.

# ట్రంప్ ప్రతిపాదనతో ఆటలొద్దు

**శాంతి ప్రయత్నాలకు విఘాతం కలిగించొద్దు**

- పుతిన్‌కు యూకే ప్రధాని కియర్ స్టార్మర్ హెచ్చరిక



**లండన్:** ఉక్రెయిన్– రష్యా మధ్య శాంతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన ఒప్పందంతో ఆటలాడొద్దని రష్యా అధినేత పుతిన్‌ను యునైటెడ్ కింగ్‌డమ్(యూకే) ప్రధాన మంత్రి కియర్ స్టార్మర్ హెచ్చరించారు. పుతిన్ నిజంగా శాంతిని కోరుకుంటే అది చాలా సులభంగా సాధ్యమవుతుందని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాలని, ఉక్రెయిన్‌పై వెంటనే దాడులు నిలిపివేయాలని చెప్పారు. శాంతి ప్రయత్నాలకు విఘాతం కలిగించాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని తేల్చిచెప్పారు. 30 రోజులపాటు కాల్పుల విరమణ పాటించాలంటూ డొనాల్డ్ ట్రంప్ చేసిన చక్కటి ప్రతిపాదనకు రష్యా ప్రభుత్వం అడ్డుపుల్లలు వేస్తోందని మండిపడ్డారు. శాంతియుత పరిస్థితులు నెలకొనడం పుతిన్‌కు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. ఇలాగే మొండిగా వ్యవహరిస్తే రష్యాపై ఆర్థిక ఆంక్షలు తీవ్రతరం చేస్తామని, అప్పుడు మరో గత్యంతరం లేక ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించక తప్పదని వెల్లడించారు. ఉక్రెయిన్‌తో చర్చలకు పుతిన్ సిద్ధమైతే, రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం సజావుగా కొనసాగేలా తాము బాధ్యత తీసుకుంటామని స్టార్మర్ తెలిపారు. ఆయన శనివారం యూరప్‌తో పాటు మిత్రదేశాల అధినేతలతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈ భేటీలో 25 దేశాల నేతలు పాల్గొన్నారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం, తాజా పరిణామాలపై, పుతిన్ వైఖరిపై చర్చించారు. రెండు దేశాల మధ్య శాశ్వతంగా శాంతి నెలకొనాలని ఈయూ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్ తదితర దేశాలన్నీ కోరుకుంటున్నట్లు స్టార్మర్ తెలిపారు. రష్యా మెడలు వంచడానికి అవసరమైతే సైన్యాన్ని సైతం రంగంలోకి దించడానికైనా సిద్ధమేనని సంకేతాలిచ్చారు. ప్రాక్టికల్ ప్లానింగ్‌తో 'ఆచరణ దశ'ప్రారంభించేలా ముందుకు సాగుతున్నామని ఉద్ఘాటించారు. వర్చువల్ సమావేశంలో ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ పాల్గొన్నారు. ఉక్రెయిన్–రష్యా మధ్య కాల్పుల విరమణ ప్రక్రియ ఎప్పుడో ప్రారంభం కావాల్సి ఉండగా, రష్యా మొండి వైఖరితో ఆగిపోయిందని జెలెన్‌స్కీ విమర్శించారు. కాల్పుల విరమణను అడ్డుకోవడానికి రష్యా కుట్రలు సాగిస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉండగా, శాంతి కోసం మరింత చొరవ తీసుకోవాలని యూరప్ దేశాలు నిర్ణయానికొచ్చాయి. కాల్పుల విరమణకు అంగీకరించేలా పుతిన్‌పై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా ఏం చేయాలన్న దానిపై చర్చించడానికి యూరప్ దేశాల మిలిటరీ ప్లానింగ్ సమావేశం వచ్చేవారం జరగబోతోంది.

### అమెరికాలో పెను తుపాను

**17 మంది దుర్మరణం**

**ఓక్లహామా సిటీ (యూఎస్):** అమెరికాలో ప్రకృతి ప్రకోపించి 17 మంది ప్రాణాలను బలితీసుకుంది. కొన్ని రాష్ట్రాలు పెను తుపాను బారినపడితే మరికొన్ని చోట్ల టోర్నడోలు విజృంభించాయి. మరికొన్ని చోట్ల కార్చిచ్చు ఘటనలు స్థానికులను కకావికలం చేస్తున్నాయి. మిస్సోరీ రాష్ట్రంలో టోర్నడో కారణంగా 11 మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. శుక్రవారం రాత్రి అర్కాన్సాస్‌లో ముగ్గురు, టెక్సాస్‌లో సిటీలో దుమ్ము తుపాను కారణంగా జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు.


### మయన్మార్‌లో సైన్యం దాడి..

**30 మంది మృతి**

**బ్యాంకాక్:** మయన్మార్‌లోని సైనిక ప్రభుత్వం ప్రజాస్వామ్య అనుకూల రెసిస్టెన్స్ గ్రూప్‌పై జరిపిన వైమానిక దాడిలో కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 30 మంది వరకు గాయపడ్డారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. దేశంలోని రెండో అతి పెద్ద నగరం మాండలేకు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న సింగు టౌన్‌షిప్ సమీప లెట్ పన్ హ్లా గ్రామంపై శుక్రవారం సాయంత్రం ఈ వైమానిక దాడి జరిగిందని ప్రతిపక్షాలకు చెందిన ఆన్‌లైన్ మీడియా వెల్లడించింది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. మార్కెట్ వద్ద జరిగిన దాడిలో 10 నివాసాలు నేలమట్టమయ్యాయని తెలిసింది.

# అస్సాంలో అశాంతికి కాంగ్రెసే కారణం

**ప్రధాని మోదీ హయాంలో శాంతి, అభివృద్ధి ● హోం మంత్రి అమిత్ షా వెల్లడి**



**దెర్‌గావ్‌/ఐజ్వాల్:** అస్సాంలో శాంతియుత వాతావరణం నెలకొల్పి, మౌలిక వనరులను అభివృద్ధి చేసింది ప్రధాని మోదీయేనని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించిందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో శాంతి నెలకొనకుండా అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. అప్పట్లో రాష్ట్రానికి ఎటువంటి గ్రాంట్లు అందకపోవడంతో ఆందోళనలు, హింసాత్మక కార్యక్రమాలకు, వెనుకబాటుకు మారుపేరుగా మారిందని విమర్శించారు. శనివారం మంత్రి అమిత్ షా గోలాఘాట్ జిల్లా దెర్‌గావ్‌లోని లచిత్ బార్‌ఫుకాన్ పోలీస్ అకాడెమీ పునరుద్ధరణ మొదటి దశ పనులను ప్రారంభించడంతోపాటు రెండో దశ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'అస్సాంలో 10 వేల మందికి పైగా యువకులు ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో గత పదేళ్లుగా రాష్ట్రంలో శాంతి నెలకొంది. ఆందోళనలు, హింస, వేర్పాటువాదానికి పేరున్న అస్సాంలో నేడు రూ.27 వేల కోట్లకు పైగా పెట్టుబడితో అత్యాధునిక సెమీ కండక్టర్ పరిశ్రమ నడుస్తోంది. ఇది అస్సాం భవిష్యత్తునే మార్చనుంది'అని అన్నారు. ఇటీవల ముగిసిన అడ్వాంటేజ్ అస్సాం 2.0లో మరో రూ.3 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ప్రతిపాదనలు అందాయి. ఇవి ఏర్పాటైతే యువతకు ఎన్నో అవకాశాలు అందుబాటులోకి వస్తాయి'అని మంత్రి చెప్పారు. మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌లతో ఉన్న సరిహద్దు వివాదాలను పరిష్కరించామన్నారు. విద్యార్థిగా ఉండగా అస్సాంకు వచ్చినప్పుడు జరిగిన పరిణామాలను ఆయన గుర్తు చేసుకుంటూ.. 'అప్పట్లో కాంగ్రెస్ నేత హితేశ్వర్ సైకియా సీఎంగా ఉండేవారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. అరెస్టయిన వారిలో నేనూ ఉన్నా. అస్సాం జైలులో వారం పాటు నన్ను ఉంచారు'అని తెలిపారు. అప్పటి కాంగ్రెస్ హయాంతో, ఇప్పటి బీజేపీ పాలనతో పోల్చుకుంటే అస్సాంలో గుర్తు పట్టలేనన్ని మార్పులు సంభవించాయన్నారు. వచ్చే ఐదేళ్లలో లచిత్ బార్‌ఫుకాన్ పోలీస్ అకాడెమీ దేశంలోనే అగ్రగామిగా మారనుందని చెప్పారు. అనంతరం అమిత్ షా మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో అస్సాం రైఫిల్స్ క్యాంప్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. మిజోరంలో అభివృద్ధి పనుల పురోగతిపై స్వయంగా ప్రధాని మోదీయే సమీక్ష చేస్తున్నారని ఆయన అన్నారు. అస్సాం రైఫిల్స్ క్యాంప్‌ను ఐజ్వాల్ వెలుపలికి మార్చడం కీలక పరిణామంగా పేర్కొన్నారు. మిజో ప్రజల అభీష్టానికి అనుగుణంగా కేంద్రం పనిచేస్తుందనడానికి ఇదే ఉదాహరణ అని ఆయన తెలిపారు. 2014కు పూర్వం ప్రధానమంత్రులంతా కలిసి ఈశాన్య రాష్ట్రాలకు వచ్చింది 21 సార్లు మాత్రమే రాగా, ప్రధాని మోదీ ఈ ప్రాంతంలో 78 పర్యాయాలు పర్యటించారని అమిత్ షా చెప్పారు.

### ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు 4 శాతం కోటా

**కేటీపీపీ చట్ట సవరణకు కర్ణాటక కేబినెట్ అంగీకారం**

**బెంగళూరు/న్యూఢిల్లీ:** కర్ణాటక మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్లకు 4 శాతం కోటా కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం కర్ణాటక ట్రాన్స్‌పరెన్సీ ఇన్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్(కేటీపీపీ) చట్టంలో సవరణ చేయడానికి అంగీకారం తెలియజేసింది. ఈ చట్ట సవరణతో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 4 శాతం పనులు ముస్లింలకే లభిస్తాయని అధికార వర్గాలు వెల్లడించాయి. కర్ణాటక మంత్రివర్గం శుక్రవారం సమావేశమైంది. కర్ణాటక గ్రామ స్వరాజ్, పంచాయతీరాజ్ (సవరణ) బిల్లుకు ఆమోదం తెలిపింది. దీనిప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో అనధికారిక ఆస్తులకు 'బి'ఖాతాలు కేటాయిస్తారు. ఇలాంటి ఆస్తుల సంఖ్య 90 లక్షల వరకు ఉండొచ్చని అంచనా. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్(కేపీఎస్సీ)లో చేపట్టాల్సిన సంస్కరణలపై కేబినెట్ భేటీలో చర్చించారు.

**ముస్లింలకు కోటా రాజ్యాంగ విరుద్ధం: బీజేపీ**

ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం కోటా కేటాయిస్తూ కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ శనివారం ఆగ్రహం వ్యక్తంచేశారు. ముస్లింలకు కోటా ఇవ్వడం రాజ్యాంగవిరుద్ధమని తేల్చిచెప్పారు.

# 214 మందిని చంపేశాం

**బలూచిస్తాన్ మిలిటెంట్ల ప్రకటన**

**ఇస్లామాబాద్:** తాము హైజాక్ చేసిన జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని 214 మందిని చంపేశామని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్ఏ) మిలిటెంట్లు ప్రకటించారు. మృతుల్లో పాకిస్తాన్ సైనికులతోపాటు సాధారణ ప్రయాణికులు ఉన్నట్లు వెల్లడించారు. పాక్ జైళ్లలో ఖైదీలుగా ఉన్న తమ సహచరులను విడుదల చేయాలంటూ ప్రభుత్వానికి ఇచ్చిన 48 గంటల గడువు శుక్రవారంతో ముగిసినట్లు పేర్కొన్నారు. వారి విడుదల విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో తమ వద్ద బందీలుగా ఉన్న 214 మందిని అంతం చేసినట్లు తెలియజేశారు. అయితే, దీనికి వారు ఎలాంటి ఆధారాలు చూపలేదు. క్వెట్టా నుంచి పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును బీఎల్ఏ మిలిటెంట్లు మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో రైలులో 440 మంది ప్రయాణికులు ఉన్నారు. మిలిటెంట్ల దాడిలో 21 మంది పౌరులు, నలుగురు సైనికులు మరణించినట్లు తొలుత వార్తలొచ్చాయి. రైలును హైజాక్ చేసిన మిలిటెంట్లందరినీ హతమార్చి ప్రయాణికులను విడుదల చేసినట్లు పాక్ సైన్యం వెల్లడించింది. అయితే, సైన్యం ప్రకటనను మిలిటెంట్లు కొట్టిపారేశారు. కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయని స్పష్టంచేశారు. మరోవైపు పాకిస్తాన్ సైనిక ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి స్పందిస్తూ... 33 మంది మిలిటెంట్లను అంతం చేశామని, 354 మంది ప్రయాణికులను రక్షించామని చెప్పారు. మిలిటెంట్ల దాడిలో 23 మంది సైనికులు, ముగ్గురు రైల్వే ఉద్యోగులు, ఐదుగురు ప్రయాణికులు.. మొత్తం 31 మంది మృతిచెందారని వివరించారు.

# ఐఎస్ కీలక నేత హతం

**ఇరాక్ ప్రధాని వెల్లడి**

**బాగ్దాద్:** ఉగ్ర సంస్థ ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఇరాక్, సిరియా చీఫ్‌ను మట్టుబెట్టామని ఇరాక్ ప్రధాన మంత్రి మహ్మద్ షియా అల్–సుడానీ ప్రకటించారు. అమెరికా సారథ్యంలోని మిత్ర దేశాల బలగాల సాయంతో ఇరాక్ నేషనల్ ఇంటెలిజెన్స్ సభ్యులు జరిపిన ఆపరేషన్‌లో అబ్దుల్లా మకీ మొస్లెహ్ అల్–రిఫయ్ అలియాస్ అబూ ఖదీజా హతమయ్యాడని ఆయన శుక్రవారం 'ఎక్స్'లో తెలిపారు. ఇరాక్ మాత్రమే కాదు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఉగ్రవాదుల్లో ఇతడొకడని తెలిపారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాక్ ప్రభుత్వం, స్థానిక కుర్దిష్ ప్రభుత్వం సహకారంతో తమ బలగాలు అలుపెరగకుండా కొనసాగించిన వేటలో ఐఎస్ నేత హతమైనట్లు ఆయన పేర్కొన్నారు.కాగా, ఇరాక్ పశ్చిమ ప్రాంతంలోని అన్బార్ ప్రావిన్స్‌లో గురువారం రాత్రి జరిపిన వైమానిక దాడిలో అల్–రిఫయ్ హతమైనట్లు అధికారులు శుక్రవారం ధ్రువీకరించారు. ఐఎస్ అంతమే లక్ష్యంగా ఇరాక్, సిరాయా, జోర్డాన్, లెబనాన్, తుర్కియేలు కలిసి అమ్మాన్‌లో ఏర్పాటు చేసిన ఆపరేషన్స్ రూం త్వరలోనే పని ప్రారంభించనుందని ఇరాక్ ప్రకటించింది.




## నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గగుడిలో నిత్యాన్నదానానికి శనివారం పోరంకికి చెందిన మాగంటి కొండయ్య కుటుంబం రూ.1,00,116 విరాళాన్ని అందజేసింది.



## హుండీ ఆదాయం రూ.7.12 లక్షలు

పామర్రు: ఉండ్రపూడి వీరాంజనేయస్వామి ఆలయంలోని హుండీలో కానుకలు లెక్కించగా రూ.7.12లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో పీవీఎస్వీ ప్రసాదరావు తెలిపారు.




## న్యూస్‌రీల్

### పీఎస్‌కు వాహనం బహూకరణ



నాగాయలంక: ప్రకృతి విపత్తులకు గురవుతున్న తీరప్రాంతమైన మండలంలో శాంతి భద్రతలు, ప్రజా సంరక్షణ సులభతరం కావడానికి నాగాయలంక పోలీస్‌స్టేషన్‌కు లిఖిత ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రై.లిమిటెడ్ అధినేత గడ్డపాటి శ్రీనివాసరావు రూ.13 లక్షల విలువైన వాహనం బహూకరించారు. తమ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో ఈ వాహనాన్ని సమకూర్చారు. దాత శ్రీనివాసరావుకు ఎస్పీ గంగాధరరావు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో దాత గడ్డిపాటి శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. వాహనానికి ఎస్పీ, దాత జెండా ఊపి నాగాయలంక పంపించారు. స్థానిక స్టేషన్‌కు ఆధునిక వాహనం అందజేసిన శ్రీనివాసరావును కలిదిండి ఎస్ఐ రాజేష్, సిబ్బంది, గ్రామ ప్రముఖులు, ప్రజలు అభినందించారు.

### 18న జాబ్‌మేళా

గన్నవరం/చిలకలపూడి(మచిలీపట్నం): స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 18వ తేదీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ ఆధ్వర్యాన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్‌కుమార్ శనివారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. దీనిలో బజాజ్ క్యాపిటల్, ఫ్లిప్‌కార్ట్, శ్రీరామసాయి ఆఫీస్ సొల్యూషన్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. టెన్త్, డిప్లమో, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుంచి 30 ఏళ్ల లోపు వారు జాబ్‌మేళాకు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఆసక్తికరమైన వేతనం, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నైపుణ్యాభివృద్ధి వెబ్‌సైట్‌లో రిజిస్టర్ కావడం, బయోడేటా ఫాంతో పాటు పాన్‌కార్డ్, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో మంగళవారం హాజరుకావాలని సూచించారు. ఇతర సమాచారానికి 94940 05725 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

### సొరంగం లీకేజీలకు మరమ్మతులు



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): విజయవాడలోని చిట్టినగర్ సొరంగంలో లీకేజీలకు మరమ్మతులు చేపట్టారు. సొరంగంలో లీకవుతున్న నీటిధారలు వాహనచోదకులు, పాదచారులపై పడుతున్నాయి. దీనికోసం కొద్ది రోజుల క్రితం నీటిధారలు పడుతున్న ప్రాంతంలో గడ్డర్లు ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం వాటి వద్ద మరమ్మతులు చేపట్టారు. దీంతో సాయంత్రం 6 గంటల నుంచి సొరంగం మీదగా రాకపోకలను నిలిపివేశారు. కాలేజీలు, ట్యూషన్ల నుంచి వచ్చే వారు కబేళా, పాల ప్రాజెక్టు మీదగా తిరిగి రావాల్సి వచ్చింది. పాదచారులు, సైకిల్‌పై వచ్చే వారిని మాత్రం సొరంగం లోపల నుంచి అనుమతించారు. కార్పొరేషన్ అధికారులు ముందస్తుగా ఎటువంటి సూచనలు లేకుండా రాకపోకలు నిలిపివేయడంపై వాహనచోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉదయానికి మరమ్మతులు పూర్తవుతాయని కార్పొరేషన్ సిబ్బంది పేర్కొంటున్నారు.

### సారా కట్టడికి కఠిన చర్యలు



తిరువూరు: కాపు సారా నిర్మూలనకు మరింత కఠినంగా వ్యవహరించాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ తిరువూరు ఎక్సైజ్ అధికారుల్ని ఆదేశించారు. శనివారం తిరువూరు ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన అధికారులకు, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. నవోదయం అమలు, సారా నిర్మూలన విషయంలో అలసత్వం వద్దని సూచించారు. పదే పదే నేరాలు చేసే నిందితులపై పీడీ చట్టం నమోదు చేయాలని శర్మ తెలిపారు. అనంతరం వేమిరెడ్డిపల్లి తండాలో జరిగిన నవోదయంలో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుబాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాంశివ, తిరువూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పచ్చబంగారం.. నేలచూపు

- జిల్లాలో మొదలైన పసుపు దుంప తవ్వకాలు
- దిగుబడులు ఆశాజనకం
- మార్కెట్‌లో తగ్గుతున్న ధర
- రేటు పెరుగుతుందనే ఆశతో రైతులు



కంకిపాడు మండలం గొడవర్రులో పసుపు దుంప వేరు చేస్తున్న కూలీలు

కంకిపాడు: పసుపును బంగారంతో పోలుస్తారు. పసిడి ధర మాత్రం ఆకాశాన్నంటుతుంటే పచ్చ బంగారం మాత్రం నేలచూపులు చూస్తోంది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా గిట్టుబాటు ధర లేక ఆరుగాలం శ్రమించి పంటను కాపాడుకున్న రైతు ఆందోళన చెందుతున్నాడు. నాణ్యమైన దిగుబడులకు మంచి ధర వస్తుందనే ఆశతో అన్నదాతలు సాగు పనుల్లో నిమగ్నమవుతున్నారు. పచ్చబంగారంగా పిలిచే పసుపు పంట ప్రధాన వాణిజ్య పంటల్లో ఒకటి. ఈ ఏడాది కృష్ణా జిల్లా వ్యాప్తంగా 5,031 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలోని 707 ఎకరాల్లో పసుపు సాగు జరిగింది. కడప, మైదుకూరు, ప్రగతి, శీలం, స్థానిక విత్తన రకాలను రైతులు సాగుకు ఎంపిక చేసుకున్నారు. పంట కాలం పూర్తికావడంతో గడిచిన 20 రోజులుగా రైతులు పసుపు ఆకుతీత, దుంప తవ్వకం పనులను చేపడుతున్నారు.

### ఖర్చు అధికం

ఈ ఏడాది పసుపు సాగు ఖర్చులు భారీగా పెరిగాయి. ఎకరాకు ఆరు పుట్లు పసుపు విత్తనం కొనుగోలు చేసి సాగు చేసుకున్నారు. గతంలో రూ.3,500 నుంచి రూ.4 వేలకు విత్తనం పసుపు కొమ్ములు లభించేవి. విత్తనం కొమ్ములు లభ్యత లేకపోవడంతో డిమాండ్ పెరిగింది. ఆరు పుట్లు విత్తనం కొనుగోలుకే రూ.60 వేల నుంచి రూ.65 వేలు వరకూ పెట్టుబడులు పెట్టారు. కౌలు ఒప్పందం రూ. 35 వేల నుంచి రూ.40 వేలు ఉంది. పంట సాగు, యాజమాన్యానికి మరో రూ.60 వేల వరకూ పెట్టుబడులు పెట్టారు. పంట కాలంలో కురిసిన భారీ వర్షాలు, ఏటిపాయ వెంట సాగు చేపట్టిన పసుపు పొలాలు దెబ్బతిన్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీనికి తోడు వర్షాలకు పసుపు చేలల్లో నీరు నిలిచి దుంప కుళ్లు ఆశించింది. దీంతో పంట సంరక్షణ చర్యలకు రైతులు నానా పాట్లు పడ్డారు. ప్రస్తుతం ఆకుతీత, దుంప తవ్వకం పనులు చేపట్టేనాటికి రూ.1.50 లక్షల నుంచి రూ.1.70 లక్షల వరకూ పెట్టుబడులు పెట్టారు.



పసుపు దిగుబడి

### దిగుబడులు ఆశాజనకమే

భారీ వర్షాలు, తెగుళ్ల సమస్యతో దిగుబడులు తగ్గుతాయని రైతులు భావించారు. దుంప కుళ్లు ఆశించిన ప్రాంతాల్లో మినహా దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు చెబుతున్నారు. ఎకరాకు పచ్చి కొమ్ములు 65నుంచి70 పుట్లు (పుట్టు 225 కిలోలు) వస్తుందంటున్నారు. వంట పూర్తి చేసి, ఎండబెట్టిన తర్వాత ఎకరాకు సుమారుగా 20 నుంచి 26 క్వింటాళ్ల వరకూ దిగుబడి చేతికందే అవకాశం ఉందని ఆశిస్తున్నారు.

### ధర రోజు రోజుకీ తగ్గుముఖం

పసుపు పంట ధర చూసి రైతులు నీరసించిపోతున్నారు. మార్కెట్‌లో రోజు రోజుకీ ధర తగ్గుముఖం పడుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ఇదే సీజన్‌లో క్వింటా పసుపు కొమ్ముల ధర రూ.14,500 నుంచి రూ. 15,000 పలికింది. క్రమంగా రేటు తగ్గుతూ వచ్చింది. సిండికేట్ మాయాజాలం కారణంగా చాలా రోజులు క్వింటా ధర రూ.12 వేలు దాటని దుస్థితి. ప్రస్తుతం పంట చేతికొస్తోంది. ఈ పరిస్థితుల్లో రైతులు మార్కెట్‌లో గంపెడాశతో ఉన్నారు. క్వింటా రూ.13 వేలు చేరుతుందని ఆశించారు. అయితే మార్కెట్‌లో మాత్రం రూ.9500–రూ.9800 లోపు పలుకుతోంది. నాణ్యమైన పంట దిగుబడులు ఉన్నాయని, మార్కెట్‌లో మంచి ధర లభిస్తే పెట్టుబడులు పూర్తిగా చేతికొచ్చి సాగు లాభదాయకంగా ఉంటుందని రైతులు ఆశిస్తున్నారు. వంట పనులు చేసేనాటికి ధర ఆశాజనకంగా ఉండొచ్చని ఆశలు భావిస్తున్నారు.

### ఎంతో ఆశతో ఉన్నాం



రెండెకరాల్లో పసుపు పంట సాగు చేశాను. విత్తనం ధర భారీగా పెరగడంతో పెట్టుబడులు కూడా రూ.1.60 లక్షలు ఎకరానికి అయ్యాయి. వంట పూర్తై, ఎండ బెట్టిన కొమ్ములు మార్కెట్‌కు వచ్చే నాటికి మరో రూ.50 వేలు దాటుతుంది. ధర క్వింటా రూ.9600 అంటున్నారు. దిగుబడి నాణ్యంగా ఉంది. ధర కూడా పెరుగుతుందనే ఆశతో ఉన్నాం.

– దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రైతు, చలివేంద్రపాలెం

# విజయోస్తు..

- రేపటి నుంచి 'పది' పరీక్షలు
- కృష్ణాలో 22,341 మంది, ఎన్టీఆర్ జిల్లాలో 31,231 మంది టెన్త్ విద్యార్థులు
- ఉమ్మడి జిల్లాలో 313 కేంద్రాలు
- ఎన్టీఆర్ జిల్లాలో ఆరు సమస్యాత్మక కేంద్రాలు
- రెగ్యులర్‌తో పాటే ఓపెన్ స్కూల్ 'పది' పరీక్షలు



విజయవాడలోని కేంద్రంలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు(ఫైల్)

పటమట(విజయవాడపశ్చిమ): పదో తరగతి పరీక్షలు ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో 31,231 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీటి కోసం 168 కేంద్రాలను ఏర్పాటుచేశారు. బాలురు 14,212 మంది, బాలికలు, 17,019 మంది పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ఏపీ సార్వత్రిక విద్యాపీఠం విద్యార్థులు 1,743 మంది పరీక్షకు హాజరుకానున్నారు. కృష్ణా జిల్లాలో వివిధ విద్యాసంస్థల నుంచి 22,341 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. 145 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లోనే ఓపెన్ పది పరీక్ష రాయనున్నారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలిసారి పబ్లిక్ పరీక్షలు అనగానే విద్యార్థుల్లో తెలియని ఆందోళన. తెలిసిన సమాధానాలే అయినా పేపర్ పెట్టేటప్పుడు సతమతమవుతారు. ఆ చిన్న అవరోధాన్ని అధిగమిస్తే విజయం సొంతమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

### 2,136 మంది సిబ్బంది

ఎన్టీఆర్ జిల్లాలో జరిగే పరీక్షలకు సుమారుగా 2,136 మంది ఉపాధ్యాయులను వినియోగిస్తున్నారు. అందులో డిపార్ట్‌మెంటల్ అధికారులుగా 168 మందిని, చీఫ్ సూపరింటెండెంట్లుగా 168 మందిని, కస్టోడియన్లుగా 50 మందిని, ఇన్విజిలేటర్లుగా 1,750 మంది సేవలందిస్తున్నారు. సబ్జెక్ట్ టీచర్లకు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు జరిగే రోజున విధులను మార్పు చేస్తారు.

### ప్రశ్నపత్రానికి క్యూఆర్ కోడ్

ఈ ఏడాది సైతం సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పరీక్షలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి ప్రశ్నపత్రానికి ఒక క్యూఆర్ కోడ్‌ను ఇవ్వడంతో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా చర్యలు తీసుకున్నారు. నో మొబైల్ జోన్‌గా పరీక్ష కేంద్రాలను, 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అధికారులు ప్రకటించారు.

### సీసీ కెమెరాల ఏర్పాటు

ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లోని ఆరు పరీక్ష కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి అప్రమత్తం చేస్తున్నారు. తిరువూరు, నందిగామలోని శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలతో పాటు జగ్గయ్యపేటలోని చేగు విద్యాలయం, మైలవరంలోని ఎస్ఎస్‌కే ఉన్నత పాఠశాలను సమస్యాత్మక కేంద్రాలుగా అధికారులు గుర్తించారు. గుర్తించిన కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్లు పరిశీలించనున్నాయి.

# వినియోగదారులు హక్కులను పరిరక్షించుకోవాలి



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వినియోగదారులు హక్కులపై తప్పనిసరిగా అవగాహన పెంపొందించుకుని పరిరక్షించుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పౌర సరఫరాల శాఖ దీపం 2 పథకం, ఆహార భద్రత ప్రమాణాలు, తూనికలు–కొలతల శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన వస్తువు నాణ్యత, పరిమాణం, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించే హక్కు వినియోగదారు హక్కు అని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వినియోగదారులేనని, నిత్య జీవితంలో రోజూ ఏదో ఒక వస్తువును కొనుగోలు చేస్తుంటారన్నారు. ప్రజలు మోసానికి గురైతే పోనీలే అనే నిర్లిప్త ధోరణిని వీడి వినియోగదారుల హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ ఏడాది సుస్థిర జీవనశైలికి మార్పు ఇతివృత్తంతో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని వివరించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థలు కీలక భాగస్వాములవుతున్నాయని తెలిపారు. అధికారులు కూడా ఫిర్యాదు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా అప్రమత్తతతో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషిచేయాలన్నారు. మారుతున్న అవసరాలు, మార్కెట్ ధోరణులు, సాంకేతికత అనుసంధాన ఈ–కామర్స్, ఆన్‌లైన్ లావాదేవీలకు అనుగుణంగా వినియోగదారుల రక్షణ చట్టాలు అమలవుతున్నాయని జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యులు శశికళ వివరించారు. యూఎన్‌వో మార్గదర్శకాలు తదనంతరం చట్టాల రూపకల్పన, 1986 నాటి చట్టం, 2019 చట్టంలోని ముఖ్యాంశాలు తదితరాలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఎస్‌వో ఎ.పాపారావు, లీగల్ మెట్రాలజీ అధికారి ఎ.కృష్ణచైతన్య, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన భక్తప్రహ్లాద నాటక ప్రదర్శన

విజయవాడ కల్చరల్: ఏపీ సాంస్కృతిక శాఖ, సృజనాత్మక సమితి, దక్షిణమండల సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యాన 6 రోజుల పాటు నిర్వహించే సురభి నాటకోత్సవాలు దుర్గాపురంలోని సంగీత కళాశాలలో శనివారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు శ్రీ వెంకటేశ్వర సురభి థియేటర్, విజయ భారతి నాట్యమండలి ఆధ్వర్యాన సురభి జయచంద్రవర్మ పర్యవేక్షణలో భక్తప్రహ్లాద నాటకాన్ని రసరమ్యంగా ప్రదర్శించారు. ఒకే కుటుంబానికి చెందిన 50 మంది చిన్నా పెద్దా కళాకారులు పాల్గొనడం విశేషం. తొలుత నాటకోత్సవాలను గ్రీవెన్స్ అధికారి చిన్నారావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సురభి నాటకాలకు 140 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. భాషా సాంస్కృతిక శాఖ ఉప సంచాలకుడు పెంచలయ్య సురభి నాటకంపై మాట్లాడారు. నర్తనం ప్రధాన సంపాదకురాలు మాధవి పురాణం సురభి నాటక ప్రస్తానం అంశంగా ప్రసంగించారు. కార్యక్రమాన్ని అంతర్జాతీయ నాట్యాచారిణి స్వర్ణలత నిర్వహించారు.



భక్తప్రహ్లాద నాటకంలో ఓ సన్నివేశం

# అన్ని రంగాల్లో అగ్రగామిగా 'ఎన్టీఆర్'

సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాను అన్ని రంగాల్లోను అగ్రగామిగా నిలపాలని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ), జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆయా శాఖల ప్రగతిని జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రాధాన్యతా రంగాలు, కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి నెలా ముందస్తు టూర్ ప్రోగ్రామ్‌ను నిర్దేశించుకొని పర్యటిస్తే క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సమన్వయంతో పరిష్కరించవచ్చన్నారు. ప్రజలు అందజేస్తున్న అర్జీలకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్, మైన్స్, తదితర శాఖలు జిల్లా స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాబ్ మేళా నిర్వహణ, ఉద్యోగ కల్పన తదితర లక్ష్యాలను పూర్తిచేశామన్నారు. సమావేశంలో వీఎంసీ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో శ్రీలత, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరుపతమ్మ రథోత్సవం



పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ చిన్న తిరునాళ్లలో రెండో రోజు శనివారం రాత్రి గోపయ్యసమేత తిరుపతమ్మ రథోత్సవం వైభవంగా జరిగింది. తొలుత ఉత్సవమూర్తులను అలంకరించిన రథంపై ఉంచారు. రథం ముందు రజకులు, శాలివాహనులు కుంభం పోసిన అనంతరం డప్పు వాయిద్యాలు, మేళతాళాల మధ్య రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈఓ బీహెచ్‌వీఎస్ఎన్ కిషోర్‌కుమార్, చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఈఈ ఎల్.రమ, పాలకవర్గసభ్యులు బెజవాడ శ్రీనివాసరావు, పాలాది వెంకటరమణ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రథోత్సవం సాగింది. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.శాంతిలక్ష్మి, ఏఈలు ఉమాపతి, తిరుమలేశ్వరరావు, ఏఈ రాజు, చుంచు రమేష్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి గం.9.05 గంటలకు దివ్య ప్రభోత్సవం జరుగుతుందని ఈఓ తెలిపారు.

# ప్రజాప్రతినిధులకు సమాచారమివ్వండి

- బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్చేందుకు సమ్మర్‌లో క్యాంపెయిన్ నిర్వహించాలి
- చేనేత కార్మికులకు రుణాలపై బ్యాంకర్లతో మాట్లాడండి
- స్థాయీ సంఘ సమావేశాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక




మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ హారిక, సీఈవో కన్నమనాయుడు, డెప్యూటీ సీఈవో ఆనందకుమార్

చిలకలపూడి(మచిలీపట్నం): ఉమ్మడి కృష్ణా జిల్లాలో అధికారులు క్షేత్రస్థాయిలో కార్యక్రమం చేసేటప్పుడు ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ హాల్లో శనివారం స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. తొలుత స్వర్ణాంధ్రలో భాగంగా సభ్యులు, అధికారులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘ సమావేశంలో ఉపాధి కల్పన అధికారి విక్టర్‌బాబు నిరుద్యోగులకు జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నామన్నారు. జాబ్ మేళాలపై తమకు సమాచారమిస్తే గ్రామాల్లో తెలియజేస్తామని, చెప్పకుండా నిర్వహిస్తే ఎలా అని జెడ్పీటీసీ సభ్యులు వాపోయారు. దీనిపై చైర్‌పర్సన్ స్పందిస్తూ జాబ్‌మేళా నిర్వహించేటప్పుడు మైక్ ఎనౌన్స్‌మెంట్, టాంటాం ద్వారా తెలియజేయాలన్నారు. ఎంపీడీవోలకు కూడా సమాచారమివ్వాలన్నారు.

### పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడండి

విద్య, వైద్య స్థాయి సంఘ సమావేశంలో చైర్‌పర్సన్ హారిక మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి జరగనున్న 'పది' పరీక్షల్లో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. స్ఫూర్తి మెటీరియల్, పౌష్టికాహారంతో విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలని అప్పుడే తాము కేటాయించిన నిధులకు సార్థకత చేకూరుతుందన్నారు. వైస్‌చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు మాట్లాడుతూ నూజివీడు మండలంలో మూగ, చెవుడు, అంగవైకల్యం కలిగిన విద్యార్థులు సుమారు 50 మంది వరకు ఉన్నారని వీరికి ప్రత్యేక ఉపాధ్యాయులను కేటాయించలన్నారు. చైర్‌పర్సన్ స్పందిస్తూ రాబోయే విద్యాసంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేసి సబ్జెక్టు ఉపాధ్యాయులు ఉండేలా సర్దుబాటు చేయాలన్నారు. పిల్లలను పాఠశాలలకు పంపడానికి సమ్మర్‌లో క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు.

### నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకోండి

కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయని అందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారని చైర్‌పర్సన్ అడిగారు. పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి చిన నరసింహులు మాట్లాడుతూ బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకిన ప్రాంతాల్లో పటిష్ఠ చర్యలు తీసుకున్నామన్నారు. కొన్నిప్రాంతాల్లో బొబ్బలు వచ్చి దూడలు చనిపోతున్నాయని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి కాపాడాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. పీఎం సూర్యఘర్ ద్వారా సౌర ఫలకాల ఏర్పాటుకు అవగాహన కల్పించాలన్నారు. మత్స్యకార భరోసా కింద వేట నిషేధ భృతిని అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు ష్యూరిటీ లేకుండా ముద్ర రుణాలు అందేలా బ్యాంకు అధికారులతో మాట్లాడాలన్నారు. గూడూరు జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ మాట్లాడుతూ గూడూరు సీహెచ్‌సీలో గతంలో ఓపీ 200 పైగా ఉండేదని ప్రస్తుతం 50 మంది కూడా రావడం లేదన్నారు. ఎక్స్‌రే తీయడానికి సీఆర్ మిషన్ లేక వినియోగంలో లేదని దాన్ని వాడుకలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం స్త్రీ, శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, పనులు, ఆర్థిక స్థాయీ సంఘ సమావేశాల్లో పలు అంశాలను సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, డెప్యూటీ సీఈవో ఆర్‌సీ ఆనందకుమార్, జెడ్పీటీసీ సభ్యులు ఊట్ల నాగమణి, కూనపరెడ్డి స్వరూపరాణి, భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సీహెచ్ అనూష, సువర్ణరాజు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### పెట్రోలియం ట్యాంకర్స్ ఆపరేటర్ల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**లబ్బీపేట(విజయవాడతూర్పు):** ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ట్యాంకర్ల ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో శనివారం జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో మూడేళ్ల పదవీ కాలానికి నూతన కమిటీ ఎన్నికైంది. అసోసియేషన్ చైర్మన్‌గా వై.వి.ఈశ్వరరావు, అధ్యక్షుడిగా డి.ఆర్.ప్రసాద్, ఉపాధ్యక్షులుగా జి.రమేష్, కె.పెదకాపు, ఎస్.విజయభాస్కర రెడ్డి, కార్యదర్శిగా ఎం.కుమారస్వామి, సహాయ కార్యదర్శులుగా జి.రాము, సయ్యద్ షమీర్ హుస్సేన్, కుమ్మరి వెంగళరావు, కోశాధికారిగా ఆర్.వెంకట రమణామూర్తిరాజు, కో ఆప్టెడ్ ఉపాధ్యక్షుడిగా గళ్లా శ్రీధర్, కో ఆప్టెడ్ సహాయ కార్యదర్శిగా పిట్టా నాగభూషణం ఎన్నికయ్యారు.

### గుండేరు డ్రెయిన్‌లో పడి వ్యక్తి మృతి



**దేవరకోట(ఘంటసాల):** బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు గుండేరు డ్రెయిన్‌లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఘంటసాల మండలం దేవరకోట గ్రామానికి చెందిన కొడాలి రవి కుమార్ అలియాస్ డేవిడ్ (45) ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. శనివారం దేవరకోట గ్రామంలోని గుండేరు డ్రెయిన్ సమీపంలో బహిర్భూమికి వెళ్లాడు. ఫిట్స్ వచ్చి ప్రమాదవశాత్తు డ్రెయిన్‌లో పడి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు డేవిడ్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నలుగురితో కలివిడిగా ఉండే డేవిడ్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌తో అనర్థాలు

**భూపరిపాలన చీఫ్ కమిషనర్ జయలక్ష్మి**



ర్యాలీలో పాల్గొన్న సీసీఎల్‌ఏ కమిషనర్ జయలక్ష్మి, కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత

**ఇబ్రహీంపట్నం:** సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌తో అనేక అనర్థాలను ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర భూపరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) జి.జయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని జూపూడిలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌ను తిరిగి వినియోగించకుండా మనం చేసే చిరు ప్రయత్నం భావి తరాల బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతుందన్నారు. వాడేసిన ప్లాస్టిక్ లోని మైక్రో ప్లాస్టిక్‌తో క్యాన్సర్ వంటి రోగాలు వస్తాయని హెచ్చరించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. స్వచ్ఛత ఔన్నత్యాన్ని చాటి చెప్పి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను తిరిగి వినియోగించకుండా పెద్దఎత్తున అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధంతో ఆస్పత్రులు, పారిశ్రామిక యూనిట్లు, పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, మార్కెట్ యార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు ఇలా ప్రతి చోటా స్వచ్ఛతా పరిమళాలు వెల్లివిరియాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నిషేధాన్ని ఓ ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్టు తయారీ, విక్రయాల ప్రక్రియను పరిశీలించి మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నిషేధం పై ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, సర్పంచ్ కె.దేవమాత, డీపీఓ పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ సునీతశర్మ, ఈఓపీఆర్డీ మనోజ్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువగళం హామీలు అమలు చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**గాంధీనగర్(విజయవాడసెంట్రల్):** విద్యార్థులు, యువతకు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని లెనిన్ సెంటర్ వద్ద ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం ధర్నా జరిగింది. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ 77 రద్దు, పీజీ కామన్ ఎంట్రెన్స్ పరీక్షను పాత పద్ధతుల్లో నిర్వహించాలని, వెటర్నరీ విద్యార్థుల స్టైపెండ్ రూ.25 వేలకు పెంచాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే 107, 108 జీఓలను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ ధర్నాను ఉద్దేశించి శివారెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పీజీ కామన్ ఎంట్రన్స్ పరీక్షలు రద్దు చేసి, ఆయా యూనివర్సిటీలు సొంతగా ప్రవేశ పరీక్షలు నిర్వహించే వెసులుబాటు కల్పించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు, బందెల నాసర్ జీ మాట్లాడుతూ.. పశువైద్య విద్యార్థుల డిమాండ్లు పరిష్కరించాలన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కుళ్లాయిస్వామి, సాయికుమార్, చలపతి, నాగభూషణం, ఫణీంద్ర, షాబీర్ బాషా, నవ్య శ్రీ, రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**గాంధీనగర్(విజయవాడసెంట్రల్):** నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజకీయ పార్టీల సలహాలు సూచనలను ముఖ్య ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్తామని ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో భారత ఎన్నికల సంఘం నిర్వహించిన సమావేశంలో ఎన్నికల నిర్వహణను బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగా గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలతో ప్రతినెలా సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు స్వీకరించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ లక్ష్మీశ జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయా పార్టీల ప్రతినిధులు సలహాలు, సూచనలు తీసుకున్నారు. కొత్త ఎపిక్ కార్డులు జారీ చేయాలని కలెక్టర్‌ను పలువురు కోరారు. పోలింగ్ జరిగే సమయంలో ప్రజాప్రతినిధులు పోలింగ్ కేంద్రంలోకి రాకుండా నివారించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### టిప్పర్ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

**మచిలీపట్నంఅర్బన్:** నగరంలోని బైపాస్ రోడ్డులో టిప్పర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. ఈ ప్రమాదం శనివారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. డ్రైవర్స్ కాలనీకి చెందిన అబ్దుల్ ఉస్మాన్ (70) మసీదులో నమాజ్ ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరాడు. చర్చి వద్ద మలుపు తిరిగేందుకు ప్రయత్నిస్తుండగా వెనుక నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఉస్మాన్ టిప్పర్ వెనుక టైరు కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతిచెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఉస్మాన్ కుమారుడు అబ్దుల్ కరీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

**కంచికచర్ల:** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడు గడ్డి మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ రాజు కథనం మేరకు.. కంచికచర్లకు చెందిన జాలిపర్తి వీర మనోహర్(33) ఐదు నెలల క్రితం వీరులపాడు మండలంలోని జమ్మవరం గ్రామానికి చెందిన శ్రావణితో వివాహం జరిగింది. వీరమనోహర్ విజయవాడలోని ఓ ఆస్పత్రిలో మెయింటెనెన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల ఏడో తేదీన తన తల్లి, చెల్లి, బావ మధ్య ఆస్తి విషయంలో గొడవ జరిగింది. మనస్తాపం చెందిన మనోహర్ గడ్డి మందు తాగాడు. దీనిని గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన అతడిని వైద్యం కోసం విజయవాడలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతిచెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# స్వచ్ఛ చల్లపల్లి రాష్ట్రానికే ఆదర్శం

**కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ**



చల్లపల్లిలో అధికారులు, స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి వీధులను శుభ్రం చేస్తున్న కలెక్టర్ బాలాజీ

**చల్లపల్లి:** స్వచ్ఛ సుందర చల్లపల్లి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని, రానున్న నెల రోజుల్లో ప్లాస్టిక్ క్యారీబాగుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తెల్లవారుజామున కలెక్టర్ బాలాజీ స్థానిక అధికారులు, స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలతో కలిసి గ్రామాల్లోని వీధులను శుభ్రం చేశారు. ఎంపీడీఓ కార్యాలయం, చల్లపల్లి ప్రధాన సెంటర్, షాబుల్‌బజార్ వీధిలో చీపురు చేతపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. ప్రజల నుంచి వేరువేరుగా సేకరిస్తున్న చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఎక్కడే లేని విధంగా కొన్ని సంవత్సరాల నుంచి నిత్యం తెలవారుజామున స్వచ్ఛ కార్యకర్తలు వీధులను శుభ్రం చేస్తుండటంతో చల్లపల్లికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. దుకాణాల్లో ప్లాస్టిక్ క్యారీబ్యాగుల విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. వ్యాపారులు కూడా వినియోగదారులకు ప్లాస్టిక్ క్యారీబ్యాగులకు ప్రత్యామ్నాయాలను వాడాలని సూచించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లిని తీర్చిదిద్దడంతో కృషి చేస్తున్న సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావును అభినందించారు. స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డి.ఆర్.కె. ప్రసాద్, పద్మావతి దంపతులు, స్వచ్ఛ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎ.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ ప్రధాన పరీక్షలు



విజయవాడలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థినులు

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం ప్రధాన పరీక్షలు శనివారంతో ముగిశాయి. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మూడు పరీక్షలు మినహా మిగిలిన పరీక్షలన్నీ పూర్తయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 103 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షలలో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 80,272 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో ఒకేషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు 2,285 మంది ఉన్నారు. ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరైన వారిలో మొదటి ఏడాది విద్యార్థులు 40,008 మంది కాగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 37,979 మంది పరీక్షకు హాజరయ్యారు. ఒకేషనల్, బ్రిడ్జి కోర్సులకు సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మూడు చొప్పున పరీక్షలు జరగాల్సి ఉంది. వీటికి హాజరయ్యే వారి సంఖ్య చాలా స్వల్పంగా కొన్ని కేంద్రాల్లో మాత్రమే పరీక్షలు జరగనున్నాయి.

**స్వస్థలాలకు బయలుదేరుతున్న విద్యార్థులు**

శనివారం పరీక్ష రాసిన తరువాత పరీక్ష కేంద్రం నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు సందడి చేశారు. పరీక్షలు పూర్తికావటంతో హాస్టళ్లను ఖాళీచేసి స్వస్థలాలకు బయలుదేరారు. ప్రధానంగా విజయవాడ పరిసర ప్రాంతాల్లో అనేక వేల మంది విద్యార్థులు హాస్టల్స్‌లో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇంటర్మీడియెట్ మొదటి ఏడాది విద్యార్థులు గురువారమే తమ ఊర్లకు వెళ్లిపోయారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శనివారం బయలుదేరారు.

# రౌడీషీటర్ దారుణ హత్య

- వెంకటేష్‌ను హతమార్చిన మిత్రులు
- మద్యం మత్తులో వివాదమే కారణం



వెంకటేష్ మృతదేహం



జరబల వెంకటేష్ (ఫైల్)

**ఇబ్రహీంపట్నం:** రౌడీషీటర్ జరబల వెంకటేష్ (42) తన స్నేహితుల చేతుల్లో దారుణ హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో జరిగిన వివాదంలో మిత్రులు బండ రాళ్లు, కర్రలతో వెంకటేష్‌పై దాడి చేశారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ లాంచీ రేవు సమీపంలో శనివారం తెల్లవారుజాము రెండు గంటల సమయంలో జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎస్ఐ విజయలక్ష్మి కథనం మేరకు.. కంచికచర్లకు చెందిన జరబల వెంకటేష్ ఐదేళ్లుగా ఇబ్రహీంపట్నం ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్నాడు. టీడీపీ సానుభూతి పరుడిగా ఉండే వెంటేష్ స్థానికులతో పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి స్నేహితులు పెరుమాల వేణు, సీహెచ్.వీరాంజనేయులు, కొప్పనాతి వీర్రాజుతో కలసి మద్యం తాగాడు. మద్యం మత్తులో నలుగురు మధ్య తలెత్తిన గొడవ ఘర్షణకు దారితీసింది. వేణు, వీరాంజనేయులు, వీర్రాజు బండరాళ్లు, కర్రలతో దాడిచేసి వెంటేష్‌ను తీవ్రంగా గాయపర్చారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న వెంకటేష్‌ను చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అతను మృతి చెందాడు. మృత దేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం తరలించారు. నిందితులు వేణు, వీరాంజనేయులు, వీర్రాజును గంటల వ్యవధిలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యకు గల కారణాలపై విచారణ చేస్తున్నారు. ఏడేళ్ల క్రితం అప్పటి టీడీపీ ప్రభుత్వంలో కంచికచర్లకు చెందిన యార్లగడ్డ విజయ్ హత్యకేసులో వెంకటేష్ నిందితుడు కావడంతో పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. వెంకటేష్ హత్యపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు.

# వడ్డీతో బీమా మొత్తం చెల్లించండి

**చిలకలపూడి(మచిలీపట్నం):** ఖాతాదారునికి వడ్డీ సహా బీమా మొత్తాన్ని 30 రోజుల్లో చెల్లించాలని వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు చింతలపూడి కిషోర్‌కుమార్, సభ్యులు నందిపాటి పద్మారెడ్డి, శ్రీలక్ష్మి రాయల శనివారం తీర్పు చెప్పారు. విజయవాడకు చెందిన ఎస్.వి.సాంబశివ రావు 2020వ సంవత్సరంలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ విజయవాడ బ్రాంచ్‌లో రూ.30 లక్షలకు ఆరోగ్య బీమా తీసుకున్నారు. ఈ బీమా మార్చి 2021 వరకు చెల్లుబాటులో ఉంది. ఈ పాలసీకి సాంబశివరావు తన భార్య మధుబాలను నామినీగా చేర్చారు. 2020 జూలై 17వ తేదీన ద్విచక్రవాహనంపై ప్రయాణం చేస్తుండగా ఆయన తీవ్ర గాయలపాలయ్యాడు. చికిత్స కోసం ఆస్పత్రిలో చేరగా పరీక్షలు చేసిన వైద్యులు అతనికి కరోనా ఉందని నిర్ధారించారు. అనంతరం చికిత్స పొందుతూ సాంబశివ రావు 2020 జూలై 27వ తేదీన మరణించాడు. మరణానంతరం భార్య మధుబాల ఇన్సూరెన్స్ కంపెనీని ఆశ్రయించగా కరోనా రావటంతో బీమా వర్తించదని క్లయిమ్‌ను తిరస్కరించారు. దీంతో ఆమె వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించగా పూర్వాపరాలను విచారించిన అనంతరం సభ్యులు క్లయిమ్‌ను తిరస్కరించిన నాటి నుంచి బోనస్‌తో రూ.31,25,625, తొమ్మిది శాతం వడ్డీతో చెల్లించాలని, క్లయిమ్‌ను తిరస్కరించి, మానసిక వేదనకు గురిచేసినందుకు రూ.2 లక్షలు, ఖర్చుల నిమిత్తం మరో రూ.10 వేలు ఫిర్యాదుదారుకు చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

# వణుకూరులో వ్యక్తి అనుమానాస్పద మృతి

**పెనమలూరు:** మండలంలోని వణుకూరులో ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. ఈ ఘటనపై పెనమలూరు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ రాజేష్ కథనం మేరకు.. చిన్నం సంపత్ కుమార్ (40)కు వివాహం కాలేదు. అతని సోదరి వేముల కల్యాణి యనమలకుదురులో భర్తతో నివసిస్తోంది. వారి తల్లిదండ్రులు గతంలో మృతి చెందారు. సంపత్‌కుమార్ వణుకూరు గ్రామానికి చెందిన ఓ మహిళతో చింతా జ్యోతితో పరిచయం ఏర్పడి ఆమె వద్దే ఉంటున్నాడు. జ్యోతికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంపత్‌కుమార్ ఆస్తి విక్రయించగా వచ్చిన సొమ్ము, తన తల్లి బంగారాన్ని జ్యోతికి ఇచ్చాడు. సంపత్‌కుమార్ ఇటీవల సోదరి కల్యాణి ఇంటికి ఇటీవల వచ్చి తనను జ్యోతి ఇంటికి రానివ్వటం లేదని, ఇబ్బంది పెడుతోందని చెప్పి బాధపడ్డాడు. ఆ తరువాత వణుకూరుకు తిరిగి వెళ్లాడు. శుక్రవారం సంపత్‌కుమార్ వణుకూరు లైబ్రరీ వరండాలో ఉరి వేసుకుని ఉన్నాడని స్థానికుల ద్వారా కల్యాణికి సమాచారం అందింది. ఆమె వెళ్లి చూడగా సంపత్‌కుమార్ చనిపోయి ఉన్నాడు. ఈ ఘటనపై కల్యాణి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇవిగో పూత రేకులు.. ఏదీ తీపి కబురు?

**మంత్రి నిమ్మలకు పూత రేకులు పంపిన వలంటీర్లు**

**గాంధీనగర్(విజయవాడసెంట్రల్):** జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వలంటీర్లు పూత రేకులు పంపారు. ఎన్నికల ముందు కూటమి అధికారంలోకి వస్తే వలంటీర్ల గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ఎన్నికల ప్రచారంలో మంత్రి రామానాయుడు వలంటీర్ల వద్ద ప్రస్తావించారు. అధికారంలోకి రాగానే రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తామని, తనకు పూత రేకులు తెచ్చివ్వాలని అప్పట్లో వలంటీర్లతో అన్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరలైంది. కూటమి అధికారం చేపట్టాక గౌరవ వేతనం పెంచకపోగా వలంటీర్ వ్యవస్థనే రద్దు చేసింది. తమకు ఇచ్చిన హామీ అమలు చేయాలని వలంటీర్లు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వలంటీర్లు విజయవాడలో పూత రేకులు కొనుగోలు చేసి మంత్రి నిమ్మలకు కొరియర్ ద్వారా పంపారు. వలంటీర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ.. 'వలంటీర్లకు ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించింది. ఏకంగా వ్యవస్థనే రద్దు చేసింది. మేము మాత్రం మంత్రికి పూతరేకులు పంపుతున్నాం. మాకు తీపి కబురు ఎప్పుడు చెబుతారు?' అంటూ ప్రశ్నించారు. పూత రేకులు పంపిన వారిలో వలంటీర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు మాధవి, వలంటీర్లు కళ్యాణ్, రమేష్, స్వప్న, నరేష్ తదితరులు ఉన్నారు.

### ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడి అరెస్టు



**సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్):** ఎస్ఎస్‌పురం పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నాలుగు వాహనాలను సీజ్ చేశారు. సీఐ లక్ష్మీనారాయణ కథనం మేరకు.. సత్యనారాయణపురంలోని పలు ప్రాంతాలలో వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. ఈ చోరీలపై బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా చోరీలకు పాల్పడింది వించిపేటకు చెందిన గేదెల యోసోబు అలియాస్ జాన్‌బాబుగా గుర్తించారు. శనివారం నిందితుడిని అరెస్టు చేసి చోరీ చేసిన నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.

## క్లుప్తంగా

### 18న న్యూమరికా-2025



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఈ నెల 18వ తేదీన సిద్ధార్థ ఆడిటోరియంలో న్యూమరికా-2025 పేరుతో గణిత శాస్త్రం చదువుతున్న విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలను నిర్వహించనున్నట్లు పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ తెలిపారు. ఈ పోటీల పోస్టర్‌ను కళాశాల సెమినార్ హాలులో శనివారం ఆవిష్కరించారు. రమేష్ మాట్లాడుతూ గణితానికి సంబంధించిన క్విజ్, గణిత రిలే రేస్, ట్రెజర్‌హంట్, గణిత కళ అండ్ ఒరిగామి, క్రియేటివ్ ఫొటోగ్రఫీతోపాటు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అదేరోజు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కళాశాల డీన్ రాజేష్ సీ జంపాల, గణిత విభాగాధిపతి ఐవీ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### క్యాన్సర్‌పై అవగాహన పెరగాలి

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఎముకలు, కండరాల్లో వచ్చే క్యాన్సర్‌లపై ప్రజల్లో అవగాహన పెరగాలని ప్రముఖ ఆర్థోపెడిక్ అంకాలజిస్ట్ డాక్టర్ కిషోర్ బీ రెడ్డి అన్నారు. పుష్పా హోటల్ సమీపంలోని ఓ ఆస్పత్రిలో నిర్వహించిన శిబిరంలో ఆయన ఎముకలు, కండరాల్లో వచ్చే క్యాన్సర్‌లు, ఎముకల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్స్, వాటి నివారణ గురించి రోగులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌లను మొదటి, రెండో స్టేజ్‌లో గుర్తిసే నయం చేయవచ్చన్నారు. ఇప్పుడు అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అంతేకాకుండా డయాబెటిస్ ఇన్‌ఫెక్షన్‌లకు సైతం కాలు తొలగించకుండా నయం చేయవచ్చునని తెలిపారు.

### కార్మికులను పట్టించుకోని కూటమి ప్రభుత్వం



ఆటోనగర్(విజయవాడతూర్పు): కార్మికుల సమస్యలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబురావు ఆరోపించారు. ఆటోనగర్‌లో సీపీఎం ప్రజా చైతన్య యాత్రను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ జవహర్ ఆటోనగర్ ఏర్పడి సుమారు 60ఏళ్లు అవుతున్నప్పటికి ఇక్కడి కార్మికులకు కనీసం తాగునీరు కూడా లేని విధంగా ఉందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. సీపీఎం తూర్పునగర కార్యదర్శి పీ కృష్ణ, బీ చిన్నారావు, టీ చంద్రశేఖర్, కే రమణ, రవీంద్ర, వీబీ రాజు, నాగేశ్వరరావు, గురుమూర్తి, వరప్రసాద్ పాల్గొన్నారు.

### సెలవు రోజుల్లో పన్నులు చెల్లించవచ్చు

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలకసంస్థకు చెల్లించాల్సిన ఆస్తి, ఖాళీస్థలాలు, నీటి పన్ను చెల్లింపులు సెలవు దినాల్లో కూడా చెల్లించవచ్చని, క్యాష్ కౌంటర్లు అందుబాటులోనే ఉంటాయని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు తమ పన్నులను వీఎంసీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అన్ని క్యాష్ కౌంటర్లలో ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈనెల 31 వరకు నగర ప్రజలు తమ తమ అసెస్మెంట్లకు ఉన్న పన్నులు త్వరితగతిన చెల్లించి, వడ్డీ లేకుండా సకాలంలో చెల్లించాలని కోరారు. ఎక్కువ కాలం నుంచి పన్నులు చెల్లించని వారికి డ్రెయినేజ్ కనెక్షన్, తాగునీటి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరించారు.

### వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): చిట్టినగర్ సొరంగం కొండ ప్రాంతంలో వేంచేసిన శ్రీ స్వయంబు శ్రీవల్లీదేవసేన సమేత కళ్యాణ సుబ్రహ్మణ్యస్వామి వారి కల్యాణాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి ఆలయ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలలో భాగంగా తెల్లవారుజామున స్వామి వారికి సుప్రభాత సేవ, అనంతరం గోపూజ, 8గంటలకు గణపతి పూజ, పుణ్యావచనం, రక్షాబంధన, నవగ్రహ మండపారాధన, చతుర్ధ కలశ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని వేదిక వద్ద స్వామివారిని అమ్మవార్లను పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. ఆలయ ప్రాంగణంలో అర్చకులు లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమాలను నిర్వహించగా, పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త తొత్తడి నాగరాజు దంపతుల పర్యవేక్షణలో గాడే సురేంద్రరెడ్డి దంపతులు, మాజీ కార్పొరేటర్ కొరికాని అనురాధ, మల్లేశ్వరరావులతోపాటు ఉభయదాతలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# చిరు వ్యాపారులపై ఎల్లో ట్యాక్స్

- రోడ్డు పక్కన వ్యాపారం చేయాలంటే కప్పం కట్టాల్సిందే
- అడిగినంత ఇవ్వకుంటే ఖాళీ చేయిస్తున్న వైనం



లబ్బీపేటలోని నందమూరిరోడ్డులో వ్యాపారాలు చేసుకుంటున్న చిరువ్యాపారులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): బతుకు దెరువు కోసం రోడ్ల పక్కన వ్యాపారం చేసుకునే వారిని పచ్చ తమ్ముళ్లు పీడిస్తున్నారు. నెలనెలా తమకు ముడుపులు చెల్లిస్తేనే మీరు సజావుగా వ్యాపారాలు చేసుకోగలుగుతారంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇలా లబ్బీపేటతోపాటు పలు ప్రాంతాల్లో కూటమిలోని కీలక పార్టీకి చెందిన నేతలు ఎల్లో ట్యాక్స్ వసూలు చేస్తున్నట్లు పలువురు చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేమంటే ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉందంటూ స్టాల్స్‌ను తొలగిస్తూ మా వ్యాపారాలను దెబ్బకొడుతున్నారని పలువురు వాపోతున్నారు. ఇలా తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు.

**ఇవే నిదర్శనం**

- బృందావనకాలనీలోని నందమూరి రోడ్డులో కొన్నేళ్లుగా కొందరు రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇప్పుడు వారికి పోటీగా కొందరు అక్కడ స్టాల్స్ ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన వారి నుంచి ముందుగా కొంత మొత్తం తీసుకోవడంతోపాటు, నెలనెలా ఎల్లో ట్యాక్స్ చెల్లించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది.
- లబ్బీపేట పైడియ్య వీధిలో ఆరు నెలల్లో పదికి పైగా రోడ్డు పక్కన స్టాల్స్ వెలిశాయి. వారి నుంచి కూడా కూటమి పార్టీలో కీలక నేత ఒకరు ముడుపులు తీసుకుని ఏర్పాటు చేయించినట్లు తెలిసింది. అంతేకాదు నెలనెలా ఎల్లో ట్యాక్స్ చెల్లిస్తున్నట్లు చెబుతున్నారు.

ఇలా ఈ రెండు ప్రాంతాల్లోనే కాదు తూర్పు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో వీధి వ్యాపారులు ఎల్లో ట్యాక్స్ చెల్లించాల్సి వస్తోంది. ఒకవేళ ఎవరైనా ఇవ్వకపోతే వారిపై వేధింపులకు పాల్పడి, ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు.

**ప్రాంతాన్ని బట్టి రేటు**

చిరు వ్యాపారులకు స్థలం కేటాయించేందుకు ప్రాంతాన్ని బట్టి ఓ ధర వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. రద్దీగా ఉండే ప్రాంతమైతే ఒక రేటు, రద్దీ తక్కువగా ఉండే ప్రాంతమైతే ఒక రేటు చొప్పున వసూళ్లు చేస్తున్నారు. అంతేకాదు పలు కూడళ్లలో ఏర్పాటు చేసే ఫుడ్‌స్టాల్స్ వద్ద కూడా కూటమి నేతలు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాము బతుకుదెరువు కోసం చిరు వ్యాపారాలు చేసుకుంటుంటే, మా వద్దకు వచ్చి వసూళ్లు చేయడమేంటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కప్పం కట్టాల్సి వస్తోంది**



రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకోవాలంటే చిరు వ్యాపారులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంది. రైతు బజారులో స్టాల్స్ కేటాయించాలన్నా, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకోవాలన్నా నేతలకు కప్పం కట్టాల్సి వస్తోంది. ఎన్నడూ లేని విధంగా ప్రాంతాన్ని బట్టి వసూళ్లు చేస్తున్నారు. దీంతో బతుకుదెరువు కోసం వ్యాపారాలు చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉంది.

– గద్దే కళ్యాణ్‌రామ్, పటమటలంక

# ప్లాస్టిక్ నిషేధం ప్రజల సహకారంతోనే సాధ్యం

**మేయర్ భాగ్యలక్ష్మి**



ప్రతిజ్ఞ చేయిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

పటమట(విజయవాడతూర్పు): సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం ప్రజల సహకారంతోనే సాధ్యమని వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. వన్‌టౌన్, పంజాసెంటర్‌లో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల సహకారంతో దేశంలోనే ఉత్తమ స్థానాలను స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌ను నగరపాలకసంస్థ అందుకుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు అహర్నిశలు శ్రమిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం అభినందనీయమని అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించారని సూచించారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ పర్యావరణానికి హాని కలిగిస్తాయని, భూమిలో కలవడానికి కొన్ని వందల ఏళ్లు పడుతుందని తెలిపారు. డ్రెయిన్‌లలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకూడదని చెప్పారు. అనంతరం వన్ ఎర్త్-వన్ లైఫ్ వారు పెట్టిన ప్రత్యేక స్టాల్‌ను వీక్షించారు. ప్రజలు ఇంటి వద్దనే ఎరువులు తయారు చేసే విధానంలో వారు చేస్తున్న కృషిని అభినందించారు. అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డీ చంద్రశేఖర్, చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీ ఎస్‌వీ ప్రసాద్, ఇన్‌చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డెప్యూటీ కమిషనర్ రెవెన్యూ జీ సృజన, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, సూపరింటెండింగ్ ఇంజినీర్లు పీ సత్యనారాయణ, పీ సత్యకుమారి, వన్ ఎర్త్-వన్ లైఫ్ అడ్మిన్ లీలాకుమారి బందం, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**కృష్ణలంకలో..**

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణలంకలోని శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల వద్ద వీఎంసీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ర్యాలీ నిర్వహించారు. 20వ డివిజన్ కార్పొరేటర్, కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ అడపాశేషు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఈఈ సామ్రాజ్యం, ఏఈ నాగసాయి, 20, 21వ డివిజన్ల వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



చుట్టుగుంటలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుభ్రం చేస్తున్న ఏఈ వెంకట్రావ్, సిబ్బంది



స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తున్న పటమట పోలీసులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రమేష్ ఆసుపత్రి రోడ్డులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం జరిగింది. కళాశాల ఆవరణలోని పరిసరాలను అధ్యాపకులు, విద్యార్థులు శుభ్రం చేశారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామంటూ విద్యార్థులు, అధ్యాపకులతో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజయసారథి ప్రతిజ్ఞ చేయించారు. చుట్టుగుంటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్రా నిర్వహించారు. సబ్‌స్టేషన్ ఏఈ బీ వెంకట్రావ్, సిబ్బంది స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు.

పటమట(విజయవాడతూర్పు): పటమట పోలీస్‌స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఎస్‌ఐలు హరికృష్ణ, కృష్ణవర్మ, రేవతి పాల్గొన్నారు.

ఆటోనగర్(విజయవాడతూర్పు): స్థానిక రామలింగేశ్వరనగర్ 71వ సచివాలయం పరిధిలోని గాంధీ కాలనీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ స్వచ్ఛాంధ్ర గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. స్పెషల్ ఆఫీసర్ సోమరాజు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం

**డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని**



నగరంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో మొక్కను నాటుతున్న డాక్టర్ సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): మనం పనిచేసే ప్రదేశంతోపాటు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుదామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని శనివారం ఆమె చేపట్టారు. ఇందులో భాగంగా కార్యాలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత వస్తువులనే వినియోగిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, డీపీఎంఓ డాక్టర్ నవీన్, గణాంక అధికారి లక్ష్మోజీ, ఆఫీసు సూపరింటెండెంట్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా యువతికి అరుదైన గుండె శస్త్రచికిత్స



మీడియా సమావేశంలో రోగితో పాటు వైద్య బృందం

లబ్బీపేట (విజయవాడ తూర్పు): పుట్టుకతోనే క్లిష్టతరమైన గుండె సమస్యలున్న ఒడిశాకు చెందిన 26 ఏళ్ల యువతికి విజయవాడలోని ఆస్టర్ రమేష్ ఆస్పత్రిలో క్లిష్టతరమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ భరత్ సిద్ధార్థ ఆపరేషన్ వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రంలోని జాజ్‌పూర్ జిల్లాకు చెందిన రీనాకు సెన్నింగ్ రిపేర్, కరెక్టెడ్ ట్రాన్స్‌పొజిషన్ ఆఫ్ ది గ్రేట్ ఆర్టరీస్, గుండె రక్తప్రవాహ మార్గాలు తప్పుగా అనుసంధానమై ఉన్నట్లు గుర్తించారు. ఇలా పలు సమస్యలున్న యువతికి క్లిష్టతరమైన శస్త్రచికిత్సను 12 గంటల పాటు శ్రమించి విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇది అత్యంత అరుదైన శస్త్రచికిత్స అని తెలిపారు. సమావేశంలో పీడియాట్రిక్ కార్డియాలజిస్టులు డాక్టర్ వాసుదేవ్, డాక్టర్ జ్యోతిప్రకాష్, డాక్టర్ కే అనూష తదితరులు పాల్గొన్నారు.

## సంగీతార్చన

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో వనిత సురేష్ బృందం శనివారం సంగీతార్చన నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై వనతి సురేష్ గాత్రకచేరీ భక్తులను విశేషంగా అలంకరించింది. వనిత సురేష్‌కు మల్లాది శివానంద్ మృదంగంపై, సింధు రాగేశ్వరి వయోలిన్‌పై వాద్య సహకారం అందించారు.

## దుర్గమ్మకు నృత్య నీరాజనం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో శనివారం విజయవాడకు చెందిన శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ అకాడమీకి చెందిన కళాబృందం నృత్య నీరాజనాలను అర్పించింది. నాట్యాచార్య చింతా వెంకట శివరామకృష్ణకుమార్ ఆధ్వర్యంలో 25మంది కళాకారులు పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చారు. అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం ఆలయ ప్రాంగణంలోని ధర్మపథం వేదికపై చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం కళాకారులకు అమ్మవారి దర్శనం కల్పించిన ఆలయ అధికారులు వారికి ప్రసాదాలను అందజేశారు.



# 27 నుంచి కంప్యూటర్ ట్రైనింగ్ సమ్మర్ క్యాంప్

కృష్ణలంక(విజయవాడతూర్పు): గవర్నర్‌పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న కంప్యూటర్ ట్రైనింగ్ కేంద్రంలో ఈ నెల 27వ తేదీ నుంచి సమ్మర్ కంప్యూటర్ ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనున్నట్లు కంప్యూటర్ విభాగం ఇన్‌చార్జి టీ క్రాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, సీ లాంగ్వేజ్, కోరల్ డ్రా, ట్యాలీ కోర్సుల్లో శిక్షణ ఇస్తామని చెప్పారు. 45 రోజుల పాటు క్లాసులు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో వేసవి సెలవుల్లో కంప్యూటర్ బేసిక్స్ నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీలోగా ఆసక్తి కలిగిన వారు రాఘవయ్య పార్కు సమీపంలోని తమ కార్యాలయంలో గానీ, 90145 41958, 73821 93413 నంబర్లలో గానీ సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

# 23న ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం మహాసభ



పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఆటో, మోటారు కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తమ సంఘం 12వ నగర మహాసభను ఈ నెల 23వ తేదీన బందరురోడ్డు రాఘవయ్య పార్కు సమీపంలో ఉన్న మాకినేని బసవపున్నయ్య భవన్‌లో నిర్వహించనున్నట్లు ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం నగర అధ్యక్షుడు డీ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సున్నపుబట్టీల సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో మహాసభ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడను ఆటోలకు ఎటువంటి ఆంక్షలు లేని ఫ్రీ జోన్‌గా చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఏవిధమైన పోరాటాలు చేయాలనే విషయాలపై ఈ మహాసభల్లో చర్చిస్తామని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు డీ శ్రీధర్‌బాబు, పింగళి రమణ, రఫీఖాన్, యాదగిరి, సుబ్బారావు, వలి తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న పూర్ణిమ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఏ పూర్ణిమ పేర్కొన్నారు. స్థానిక రావిచెట్టు సెంటర్‌లో ఉన్న జనశిక్షణ సంస్థాన్ ఆవరణలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. పూర్ణిమ మాట్లాడుతూ వస్తువును కొనుగోలు చేసిన తర్వాత వాటి సేవల విషయంలో ఏదైనా అసౌకర్యం కలిగితే వినియోగదారుల కోర్టులను ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చునని తెలిపారు. వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరిగా అడిగి తీసుకోవాలని సూచించారు. జనశిక్షణ సంస్థాన్ రీసోర్స్ పర్సన్ భవానీదేవి, పీ వరలక్ష్మి, కే రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలు



గుణదలలో కేక్ కట్ చేస్తున్న అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గుణదలలోని పార్టీ కార్యాలయంలో నేతలు కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. పార్టీ ట్రేడ్ యూనియన్‌లో పాటు, అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, మండల పార్టీ అధ్యక్షుడు, సోషల్ మీడియా కార్యకర్తలు, అభిమానులు కేక్‌కట్ చేశారు. కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, అనుబంధ విభాగాల అధ్యక్షులు గొట్టిపాటి హరీష్, చందా కిరణ్, ఏలూరి శివాజీ, శెటికం దుర్గాప్రసాద్, కోమల్‌సాయి, దండమూడి రాజేష్, పులిపాటి దుర్గారెడ్డి పాల్గొన్నారు.

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణలంక 21వ డివిజన్‌లోని సత్యంగారి హోటల్ సెంటర్‌లో జిల్లా వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి పులిపాటి దుర్గారెడ్డి ఆధ్వర్యాన శనివారం జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ జన్మదినోత్సవం నిర్వహించారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి, నాయకులు మేడా రమేష్, టీపీ రెడ్డి, పీ సాయి, సాయి కృష్ణారెడ్డి, గొర్ల గోవింద్, రమణారెడ్డి పాల్గొన్నారు.

# యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కోటిరెడ్డి

ఆటోనగర్(విజయవాడతూర్పు): కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈల ద్వారా వివిధ పథకాలకు రాయితీలు ఇస్తూ యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తోందని కేవీఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ కోటిరెడ్డి అన్నారు. ఆటోనగర్‌లోని ఏపీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీయల్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు వారి ఆలోచనలతో నూతనంగా పరిశ్రమలను స్థాపించడం ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఈఓ జీ మహేశ్వరరావు, పీ వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బీ వినోద్‌కుమార్, యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ● ముగిసిన ఇంటర్ పరీక్షలు









ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ముగిశాయి. విద్యార్థులు చివరి రోజు పరీక్ష రాసి కేంద్రాల సంతోషంతో కేరింతలు కొడుతూ బయటకు వచ్చారు. రెండేళ్లు కలిసిమెలసి ఉన్న విద్యార్థులు ఒక పక్క సంతోషంగా, మరోపక్క ఫ్రెండ్స్‌ను విడిచిపోతున్నామనే బాధతో సొంత ఊర్లకు పయనమయ్యారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్ విద్యార్థులతో నిండిపోయింది.

సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

## కాస్త పెరిగిన టమాటా ధరలు



వైరా: రాష్ట్రంలోని మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల్లో ఒకటైన వైరా జలాశయం..

సుమారు 25 వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తోంది. కల్పతరువుగా నిలుస్తున్న ఈ జలాశయాన్ని స్వాతంత్ర్యానికి ముందు నైజాం నవాబు నిర్మించారు.

### వృథా నీటిని అరికట్టేలా..

తొలినాళ్లలో ఇల్లెందు, కారేపల్లి, కామేపల్లి అటవీ ప్రాంతం నుంచి ప్రవహించే నిమ్మవాగు, ఏన్కూరు మండలం నుంచి ప్రవహించే గండివాగు, గిన్నెలవాగు, పెద్ద వాగుల నుంచి వచ్చే మరో ఏరు.. వైరా సమీపాన కలిసి అతిపెద్ద ప్రవాహంగా తయారై వృథాగా పోయేది. ఈ పరిస్థితుల్లో ప్రవాహానికి అడ్డుకట్ట నిర్మించి వేలాది ఎకరాల బీడు భూములకు సాగునీరు అందించాలని.. నాటి పాలకుడైన నైజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ ఆలోచన చేశారు. దీంతో సాయిద్ జాదా నవాబ్ అలావత్‌జంగ్ బహదూర్ 1923వ సంవత్సరంలో శంకుస్థాపన చేయగా అప్పటి నిజాం ప్రభుత్వ కార్యదర్శి నీటిపారుదల శాఖ ఇంజనీర్ అయిన నవాబ్ అలీ, నవాబ్ జంగ్ బహదూర్ పర్యవేక్షణలో సుమారు రూ.36 లక్షలతో ఏడేళ్లలో నిర్మాణం పూర్తి చేశారు. డంగు సున్నం, రాయితో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా.. 274 చదరపు మైళ్ల భూమి ముంపునకు గురైంది. అలాగే, 130 చదరపు మైళ్ల భూమిని రైతుల నుంచి సేకరించి.. అప్పట్లోనే సుమారు రూ.3 లక్షలకు పైగా నష్టపరిహారం చెల్లించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 18.3 అడుగులుగా ఉన్నప్పుడు మొత్తం 60 వేల క్యూసెక్కుల నీరు నిల్వ ఉంటుంది. ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తు 88 అడుగులు కాగా, పొడవు 5,800 అడుగులుగా ఉంది. ఈ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలు 19 మైళ్ల దూరం ప్రవహిస్తూ.. 25 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాయి. కుడి కాల్వ 15 మైళ్ల దూరం ప్రవహించి 29 ఉపకాల్వల ద్వారా 16 వేల ఎకరాలు, ఎడమ కాల్వ ఐదు మైళ్ల దూరం ప్రవహిస్తూ 22 ఉప కాల్వల ద్వారా తొమ్మిది వేల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చింది. 1930లో కేవలం 12 వేల ఎకరాల భూములను సాగులోకి తెచ్చేలా డిజైన్ చేసినా ప్రస్తుతం రెండింతలుగా సాగవుతుండడం విశేషం.

### దాహార్తి తీరుస్తూ..

ఖమ్మం జిల్లాలోని వైరా, బోనకల్, మధిర, ఎర్రుపాలెం, కల్లూరు, వేంసూరు, కొణిజర్ల, చింతకాని, ఏన్కూరు, పెనుబల్లి తదితర 11 మండలాల్లోని 420 గ్రామాల ప్రజలకు ఈ ప్రాజెక్టు ద్వారానే తాగునీరు అందుతోంది. మిషన్ భగీరథ పథకం ద్వారా ఈ రిజర్వాయర్ నుంచి ఫ్లోరైడ్ రహిత తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

### వైఎస్సార్ కృషితో మహర్దశ..

జలయజ్ఞంలో భాగంగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక కృషి వల్ల ఈ జలాశయం రూపురేఖలు మారాయి. తొలిసారిగా ఈ ప్రాజెక్టు ఆధునికీకరణకు అప్పట్లో రూ.51 కోట్లు మంజూరు చేయగా మహర్దశ పట్టింది. జలాశయం ఆధునికీకరణలో భాగంగా కుడి, ఎడమ కాల్వల్లో పూడిక తీత, సిమెంట్‌తో లైనింగ్ చేయించి కాల్వలు పటిష్టం చేశారు. దీంతో ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నం ఫలించింది.



వైరా రిజర్వాయర్ అలుగు అందాలు



వైరా రిజర్వాయర్ అందాలు

### పర్యాటకంగానూ అభివృద్ధి

రిజర్వాయర్ కట్టపై పచ్చిక బయళ్లు.. అందమైన పూల తోటలు.. చుట్టూ నీరు.. కొండపై నుంచి చూస్తే రమణీయమైన ప్రకృతి దృశ్యాలు ఇక్కడ మైమరిపింపజేస్తాయి. ఈ సుందర దృశ్యాలను చూస్తూ.. అందమైన సాయంత్రాలు గడిపేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. సూర్యోదయం లేదా సాయంసంధ్య వేళల్లో ఇక్కడి దృశ్యాలను తిలకించేందుకు రెండు కళ్లు సరిపోవనే చెప్పాలి. ఈమేరకు పర్యాటక అభివృద్ధిలో భాగంగా పిల్లల పార్క్ నిర్మించి.. పూలతోటలు అభివృద్ధి చేయడమే కాక ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు. ఇందుకోసం 2006లో పర్యాటక శాఖ రూ.70 లక్షలు వెచ్చించింది. ఇక్కడ పలు టీవీ సీరియళ్ల షూటింగ్ కూడా జరగడం విశేషం.

### మత్స్యకారులకు జీవనోపాధి

వైరా రిజర్వాయర్‌పై కొణిజర్ల, వైరా, తల్లాడ మండలాలకు చెందిన సుమారు 500 మత్స్యకార కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడానికి.. ముందు నుంచే మత్స్యకారులు చేపలు, రొయ్య పిల్లలు వేసి ఏటా ఫిబ్రవరి నుంచి జూన్ వరకు వేటతో జీవనం సాగిస్తుంటారు.



రిజర్వాయర్ నుంచి విడుదలవుతున్న కాల్వ




రిజర్వాయర్ సామర్థ్యం, వివరాలు తెలిపే శిలా ఫలకం

# సినిమా



మహేశ్‌బాబు

ప్రభాస్

# అనగనగా ఒక కథ

- టాలీవుడ్‌లో పదికిపైగా పీరియాడికల్ చిత్రాలు
- ఈ జానర్‌పై ఆసక్తి చూపుతున్న అగ్ర హీరోలు

తెలుగు సినిమాల కలెక్షన్స్ స్పీడ్‌గా ముందుకెళుతున్నాయి.
కానీ తెలుగు సినిమా కథలు మాత్రం వెనక్కి వెళ్తున్నాయి.
అరవై - డెబ్బై ఏళ్ల క్రితం నాటి కథలతో ప్రేక్షకులను మెప్పించేందుకు
తెలుగు హీరోలు పాత కాలం కథలను ఓకే చేస్తున్నారు.
ఇలా 'కట్ చేస్తే... అనగనగా ఒక కథ' అంటూ కొందరు
స్టార్ హీరోలు చేస్తున్న పీరియాడికల్ ఫిల్మ్స్ గురించి తెలుసుకుందాం...

## అడవిలో అడ్వెంచర్

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో అంతర్జాతీయ స్థాయిలో ఓ పీరియాడికల్ యాక్షన్ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది ఫారెస్ట్ అడ్వెంచరస్ యాక్షన్ డ్రామాగా సాగే పీరియాడికల్ ఫిల్మ్ అని సమాచారం. రామాయణంలోని కొన్ని ముఖ్య ఘటనల స్ఫూర్తితో ఈ చిత్రకథను, రచయిత విజయేంద్రప్రసాద్ రెడీ చేశారనే ప్రచారం సాగుతోంది. ఇక ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం ఒడిశాలో జరుగుతోంది. మహేశ్‌బాబు, ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొంటుండగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు రాజమౌళి. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 ప్రారంభంలో రిలీజ్ అవుతుందనే టాక్ వినిపిస్తోంది.

## సైనికుడి స్టోరీ

ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజి' (ప్రచారంలో ఉన్న టైటిల్) అనే చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ఇమాన్వీ ఎస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కాగా ఈ సినిమా 1940 నేపథ్యంలో సాగుతుంది. ఈ సినిమాలో ప్రభాస్ ఓ సైనికుడిగా కనిపిస్తారనే టాక్ తెరపైకి వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న 'ఫౌజీ' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. మిథున్ చక్రవర్తి, జయప్రద, అనుపమ్‌ఖేర్ కీలక పాత్రల్లో యాక్ట్ చేస్తున్నారు. 2026లో ఈ సినిమా విడుదల కానుందని తెలిసింది. మరోవైపు ప్రభాస్ చేస్తున్న హారర్ అండ్ కామెడీ ఫిల్మ్ 'రాజా సాబ్'. మారుతి డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ మూవీ కూడా పీరియాడికల్ చిత్రమే. నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్ ఈ మూవీలో హీరోయిన్స్‌గా చేస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తి కావొచ్చింది. 'రాజా సాబ్' సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని గతంలో యూనిట్ ప్రకటించింది. కానీ ఈ చిత్రం ఏప్రిల్‌లో రిలీజ్ కావడం లేదని, త్వరలోనే మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తారని తెలిసింది.



ఎన్టీఆర్

రామ్‌చరణ్

## డ్రాగన్ వార్

హీరో ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా కాన్సెప్ట్ పోస్టర్‌పై 1969 అని కనిపిస్తోంది. సో... ఈ 'డ్రాగన్' పీరియాడికల్ యాక్షన్ మూవీ అని ఆల్మోస్ట్ ఖరారైపోయినట్లే. కథ ప్రధానంగా కోల్‌కత్తా నేపథ్యంలో సాగుతుందని తెలిసింది. ఓ పెద్ద డ్రగ్స్ మాఫియా ఈ సినిమాలోని మరో ముఖ్య అంశమని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై కల్యాణ్ రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు ఈ సినిమా నిర్మిస్తున్నారు. 2026 జనవరి 9న 'డ్రాగన్' సినిమాను రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ ఆల్రెడీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఆటగాడు

'క్రికెట్, కుస్తీ, కబడ్డీ'... ఈ మూడు స్పోర్ట్స్ ఆడుతున్నారట రామ్ చరణ్. మరి... మల్టీస్పోర్ట్స్ పర్సన్‌గా రామ్‌చరణ్ ఎందుకు మారారు? అనేది 'పెద్ది' (ప్రచారంలో ఉన్న టైటిల్) సినిమాలో చూడాలి. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ పీరియాడికల్ మల్టీస్పోర్ట్స్ డ్రామా రూపొందుతున్న సంగతి తెలిసిందే. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా చేస్తున్న ఈ మూవీలో కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 1970 -1980 నేపథ్యంలో ఈ మూవీ కథనం సాగుతుందని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో క్రికెట్ బ్యాక్‌డ్రాప్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. కానీ ఈ చిత్రకథలో... కుస్తీ, కబడ్డీ.. ఖోఖో ఆటల ప్రస్తావన కూడా ఉంటుందట. అయితే మెయిన్ స్పోర్ట్‌గా కబడ్డీ ఉంటుందట. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కాగా 'పెద్ది' సినిమాను ఈ ఏడాదే రిలీజ్ చేయాలనుకుంటున్నారట. ఈ నెల 27న రామ్‌చరణ్ బర్త్ డే. ఆ రోజున ఈ సినిమా టీజర్ రిలీజ్ అవుతుందని, ఆ సమయంలోనే ఈ మూవీ రిలీజ్‌పై కూడా ఓ స్పష్టత వస్తుందని సమాచారం.



శర్వానంద్


విజయ్ దేవరకొండ

## విలేజ్‌లో యాక్షన్

విలేజ్‌లో యాక్షన్‌కు సై అన్నారు శర్వానంద్. సంపత్ నంది దర్శకత్వంలో శర్వానంద్ హీరోగా ఓ రూరల్ పీరియాడికల్ ఫిల్మ్ తెరకెక్కనుంది. కేకే రాధామోహన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ రూరల్ యాక్షన్ డ్రామా ఫిల్మ్ 1960 నేపథ్యంలో సాగుతుంది. ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర- తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా కథనం ఉంటుంది. ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో ఓ పెద్ద సెట్‌ను క్రియేట్ చేశారు. అలాగే శర్వానంద్ హీరోగా అభిలాష్ కంకర డైరెక్షన్‌లో ఓ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమా మూడు తరాల నేపథ్యంలో సాగుతుంది. ఈ సినిమాలోని మేజర్ సీన్స్ 1990లో ఉంటాయని తెలిసింది. విక్రమ్ సమర్పణలో వంశీ - ప్రమోద్ నిర్మిస్తున్నారు. కాగా ఈ సినిమాలో శర్వానంద్ ఓ బైక్ రేసర్‌గా నటిస్తున్నారు.

## కింగ్‌డమ్

హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ 'కింగ్‌డమ్'. ఈ పీరియాడికల్ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారని తెలిసింది. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్ పాత్రలో విజయ్ దేవరకొండ కనిపిస్తారని తెలిసింది. అలాగే విజయ్ దేవరకొండ క్యారెక్టరైజేషన్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయట. ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. ఈ మూవీని మే 30న రిలీజ్ చేయనున్నట్లుగా ఆల్రెడీ మేకర్స్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఈ మూవీతో పాటు రవికిరణ్ కోలా డైరెక్షన్లో 'రౌడీ జనార్ధన' అనే మూవీ చేయనున్నారు విజయ్ దేవరకొండ. ఈ రూరల్ యాక్షన్ డ్రామా కూడా పీరియాడికల్ చిత్రమే అని తెలిసింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుంది.



సాయి దుర్గాతేజ్

రోషన్

## మాస్ సంబరాలు

సాయిదుర్గా తేజ్ కెరీర్‌లోనే అత్యధిక భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమా 'సంబరాల యేటిగట్టు'. రూ. 125 కోట్ల బడ్జెట్‌తో కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ పీరియాడికల్ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాతో రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఐశ్వర్యా లక్ష్మీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో జగపతిబాబు, సాయి కుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల, సంజయ్ దత్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలిసింది. కాగా ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలవుతుందనే ప్రచారం సాగుతోంది. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో 'సంబరాల యేటిగట్టు' మూవీ సెప్టెంబరు 25న విడుదల కానుంది.

## చాంపియన్

బ్రిటిష్ పరిపాలన కాలంలో ఓ యువ ఫుట్‌బాల్ ఆటగాడి జీవితం ఏ విధంగా సాగిందనే కథాంశంతో రూపొందుతున్న సినిమా 'ఛాంపియన్'. శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా చేస్తున్న ఈ పీరియాడికల్ స్పోర్ట్స్ మూవీకి ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ మూవీకి చెందిన ఇతర వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ ఇటీవల తెలిపారు.

ఇలా పీరియాడికల్ ఫిల్మ్స్ చేస్తున్న మరికొంతమంది హీరోలు ఉన్నారు.

- ముసిమి శివాంజనేయులు

# విష్ణు మంచు ప్రత్యేక పూజలు

- భక్త కన్నప్ప స్వగ్రామం వెళ్లిన 'కన్నప్ప' చిత్రయూనిట్



విష్ణు మంచు

శివ భక్తుడు భక్త కన్నప్ప జీవితం ఆధారంగా రూపొందుతున్న సినిమా 'కన్నప్ప'. ఈ చిత్రంలో విష్ణు మంచు హీరోగా నటిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్మెంట్స్ పతాకాలపై మోహన్‌బాబు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 25న విడుదల కానుంది. అయితే 'కన్నప్ప' రిలీజ్ లోపు ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటానని విష్ణు మంచు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన భక్త కన్నప్ప సొంతూరికి వెళ్లారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలంలోని ఊటుకూరు గ్రామానికి వెళ్లారు. గ్రామస్తులు, ఆలయ సిబ్బంది విష్ణు మంచుకి, 'కన్నప్ప' టీమ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ కన్నప్ప స్వగృహాన్ని విష్ణు మంచుతో సహా 'కన్నప్ప' టీమ్ సందర్శించింది. అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాన్ని అభివృద్ధి చేస్తానని కూడా విష్ణు మంచు హామీ ఇచ్చారు. ప్రీతీ ముకుందన్ హీరోయిన్‌గా మోహన్‌బాబు, ఆర్. శరత్‌కుమార్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం ఇతర పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళీ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది.

# ఢిల్లీ రిటర్న్స్



కార్తీ, లోకేశ్ కనగరాజ్

ఢిల్లీ రిటర్న్స్ అని హీరో కార్తీ అంటున్నారు. హీరో కార్తీ, దర్శకుడు లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో రూపొందిన 'ఖైదీ (2019)' సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రంలో ఢిల్లీ అనే ఖైదీ పాత్రలో కార్తీ మంచి నటన కనబరిచారు. ఇక ఈ సినిమాకు సీక్వెల్‌గా 'ఖైదీ 2' చేయాలని కార్తీ, లోకేశ్ ఎప్పట్నుంచో ప్లాన్ చేస్తున్నారు. కానీ లోకేశ్‌కు ఉన్న ఇతర కమిట్‌మెంట్స్ కారణంగా 'ఖైదీ 2' చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. కాగా ఈ ఏడాది 'ఖైదీ 2' చిత్రీకరణ ప్రారంభం అవుతుందన్నట్లుగా 'ఎక్స్'లో 'ఢిల్లీ రిటర్న్స్' అంటూ పేర్కొన్నారు కార్తీ. 'ఖైదీ' సీక్వెల్ 'ఖైదీ 2' సినిమాను డ్రీమ్ వారియర్ పిక్చర్స్, కేవీన్ ప్రొడక్షన్స్ సంస్థలు నిర్మించనున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమా పనులతో బిజీగా ఉన్నారు లోకేశ్ కనగరాజ్. 'సర్దార్ 2' మూవీతో బిజీగా ఉన్నారు కార్తీ... వీరిద్దరూ వారి వారి కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత 'ఖైదీ 2' చిత్రం సెట్స్‌పైకి వెళ్తుందని ఊహించవచ్చు.

# అమ్మా... నాన్నా... ఒక రాహా!



ఆలియా భట్, రణ్‌బీర్ కపూర్, రాహా

'అమ్మాయి పుట్టాక మా ఆయనలో పూర్తిగా మార్పు వచ్చింది' అనే మాట అక్కడక్కడా వింటుంటాం. అంటే... ఎప్పుడూ ఫైర్‌బ్రాండ్‌లా ఉండే భర్త శాంతమూర్తిగా మారిపోతాడు. వ్యసనాల బారిన పడిన భర్త ఆ చీకటి నుంచి బయటికి వస్తాడు. ఒక్క ముక్కలో చెప్పాలంటే... పిల్లలకు ఉండే పవర్ అదే!

తాజా విషయానికి వస్తే... ఒక ఇంటర్వ్యూలో భర్త రణ్‌బీర్ కపూర్ గురించి చెప్పారు ఆలియా.

'రాహా పుట్టిన తరువాత రణ్‌బీర్ మారిపోయాడు' అనడమే కాదు 'రాహాను ఎంటర్‌టైన్ చేయడానికి చాలా క్రియేటివ్‌గా ఆలోచిస్తాడు' అని ప్రశంసలు కురిపించారు ఆలియా.

మరి ముద్దుల కూతురు మాటేమిటి? 'రాహా కూడా రణ్‌బీర్‌ను బాగా ఎంటర్‌టైన్ చేస్తుంది' అని చెప్పారామె. 'వారిద్దరూ మాట్లాడుకుంటుంటే తండ్రీ కూతుళ్ల మాట్లాడుకున్నట్లుగా కాకుండా ఇద్దరు స్నేహితులు మాట్లాడుకుంటున్నట్లుగా ఉంటుంది' అని మురిసిపోతారు ఆలియా. 'వాళ్లిద్దరూ మాట్లాడుకుంటున్నప్పుడు తీసిన వీడియోలు నాకు భవిష్యత్ కాలంలో అపూర్వమైన నిధులు' అని కూడా అంటారామె.

ఇంతకీ రాహా వల్ల రణ్‌బీర్‌లో వచ్చిన మార్పు ఏమిటి?

ఆలియా సూటిగా చెప్పకపోయినా ఆమె మాటలను బట్టి అర్థమయ్యేదేమిటంటే....

'మునుపటితో పోల్చితే చాలా ప్రశాంతంగా కనిపిస్తున్నాడు'

'ఇతరులతో మాట్లాడే విధానంలో మార్పు వచ్చింది'

మార్పు... మంచిదే కదా! థ్యాంక్స్.... రాహా!

రాహా అంటే స్వాహిలీ భాషలో 'సంతోషం' అని అర్థం.

# అప్పు... ఆర్థిక భద్రతకు ముప్పు!

- 2024-25 జీడీపీలో 57.1 శాతం
- 2031 నాటికి 50 శాతానికి తిరిగి తీసుకువస్తామంటున్న కేంద్రం
- సవాళ్లున్నా... సానుకూలతలూ ఉన్నాయని భరోసా







ఇప్పుడు ఆర్థికవేత్తల చర్చల్లో కీలకాంశం.. భారత్ స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ), దానితో పోల్చితే భారత్ రుణ నిష్పత్తి. ఒక కుటుంబానికి తీర్చగలిగిన స్థాయిలోనే అప్పు ఎలా ఉండాలో.. ఒక దేశానికి తన ఆర్థిక వ్యవస్థ స్థాయికి తగినట్లుగానే రుణం ఉండాలి. ఒక కుటుంబం ఆదాయం- అప్పు ఎలా బేరీజు వేసుకోవాలో దేశం కూడా తన జీడీపీని, అందులో రుణ నిష్పత్తిని తూకం వేసుకోవాలి. ఒక దేశం ఆర్థిక 'ఆరోగ్యానికి' చక్కటి సూచిక జీడీపీ-రుణ నిష్పత్తి. విస్తృత స్థాయిలో ఆమోదం పొందిన ఈ సూచీని అదుపులో పెడతామని కేంద్రం ఇస్తున్న హామీ ఇప్పుడు ఆర్థిక వర్గాలకు ఊరటనిస్తోంది. అయితే ఇది అంత తేలిక్కాదని వాస్తవ పరిస్థితులు అద్దం పడుతున్నాయి. ప్రత్యేకించి కేంద్ర ప్రభుత్వ అప్పు (సెంట్రల్ గవర్నమెంట్ డెట్) కొంత అదుపులో ఉన్నా.. రాష్ట్రాలను కూడా కలుపుకుంటే (జనరల్ గవర్నమెంట్ డెట్) ఆందోళన కలిగిస్తున్న విషయం ఇక్కడ గమనార్హం. ఆయా అంశాలపై చర్చించిందే ఈ కథనం.

– సాక్షి, బిజినెస్ డెస్క్

కేంద్రానికి రుణ–జీడీపీ నిష్పత్తి 2024–25 ఆర్థిక సంవత్సరంలో 57.1 శాతం. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే రానున్న 2025–26లో 56.1 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ నిర్దేశించుకుంది. ప్రభుత్వ ఆదాయాలు–వ్యయాలకు మధ్య ఉన్న నికర వ్యత్యాసం– ద్రవ్యలోటును తగ్గించుకోవడం... ఆర్థికాభివృద్ధి ద్వారా జీడీపీలో రుణ నిష్పత్తిని గణనీయంగా తగ్గించుకోవాలన్న సంకల్పాన్ని బడ్జెట్ ఉద్ఘాటించింది. తద్వారా ఈ నిష్పత్తిని 2031 మార్చి 31 నాటికి ఒక శాతం అటుఇటుగా 50 శాతానికి చేర్చాలని ప్రణాళికలను వెల్లడించింది. అంటే జీడీపీలో రుణ నిష్పత్తిని 2031 నాటికి ఏడాదికి ఒక శాతం చొప్పున తగ్గించుకుంటూ వెళ్లాలన్నది కేంద్రం లక్ష్యం. ఇందుకు రెండు ప్రధానదారులు ఒకటి ద్రవ్యలోటు కట్టడికాగా, స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి మరొకటి. 2024–25లో ద్రవ్యలోటు 4.9 శాతం ఉండాలని బడ్జెట్ నిర్దేశించుకున్నప్పటికీ, ఇది సవరించిన అంచనాల ప్రకారం మరింత మెరుగ్గా 4.8 శాతానికి తగ్గించుకోగలిగింది. రానున్న ఆర్థిక సంవత్సరంలో (2025–26) ఈ రేటును 4.4 శాతానికి తగ్గించుకోవాలని కూడా తాజా బడ్జెట్ నిర్దేశించుకుంది. లక్ష్యాలకు అనుగుణంగా నడుస్తూ, జీడీపీ- రుణ నిష్పత్తిని లక్ష్యాల మేరకు తగ్గించుకుంటామని కేంద్రం స్పష్టం చేస్తోంది. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే ఇది బాండ్ మార్కెట్, ప్రభుత్వం చెల్లించాల్సిన రుణ వడ్డీరేట్లు స్థిరత్వానికి తద్వారా దేశ ఎకానమీ పురోగతికి దోహదపడే అంశమనడంలో సందేహాలే అక్కర్లేదు.



## తొమ్మిదేళ్లలో రూ.93.26 లక్షల కోట్ల నుంచి రూ.200.16 లక్షల కోట్లు

లోక్‌సభలో ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి ప్రకటన ప్రకారం ఫిబ్రవరి 10వ తేదీన 2018–19లో కేంద్ర ప్రభుత్వ రుణం 93.26 లక్షల కోట్లు. నిర్దిష్ట ఆర్థిక సంవత్సరం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)తో పోల్చితే ఇది 49.3 శాతమే. మహమ్మారి కోవిడ్ ప్రభావిత ఆర్థిక సంవత్సరం 2020–21లో రుణ భారం ఏకంగా 121.86 లక్షల కోట్లకు ఎగసింది. జీడీపీలో ఇది 61.4 శాతానికి చేరింది. కరోనా పరిస్థితుల్లో దేశ ఎకానమీ తీవ్రంగా దెబ్బతినడం దీనికి నేపథ్యం. అయితే అటు తర్వాత ఆర్థిక సంవత్సరాలు చూస్తే, (2021–22 నుంచి ఇటీవల బడ్జెట్ 2025–26) జీడీపీలో రుణ నిష్పత్తులు వరుసగా తీవ్ర స్థాయిల్లో (వరుసగా 58.8 శాతం, 57.9 శాతం, 58.1 శాతం, 7.1%, 56.1 శాతం)నే కొనసాగాయి తప్ప, తిరిగి 2018–19 నాటి స్థితికి (49.3 %) చేరుతుందన్న ఆశలు మాత్రం కల్పించలేదు. రూపాయిల్లో చూస్తే, గడచిన తొమ్మిది ఆర్థిక సంవత్సరాల్లో రుణ పరిమాణం 93.26 లక్షల కోట్ల నుంచి రెట్టింపుకన్నా అధికంగా 200.16 లక్షల కోట్లకు చేరింది. అయితే తిరిగి వచ్చే ఆరేళ్లలో జీడీపీలో ఒక శాతం అటుఇటుగా 50 శాతానికి రుణ నిష్పత్తిని తీసుకువెళతామని తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం ఎకానమీ పరంగా కొంత ఊరటనిచ్చే అంశం.

**2018-19 నుంచి కేంద్ర ప్రభుత్వ రుణం- రుణ: జీడీపీ నిష్పత్తి**

| ఆర్థిక సంవత్సరం | రుణం (రూ.లక్షల కోట్లు) | జీడీపీలో శాతం |
|---|---|---|
| 2018-19 | 93.26 | 49.3 |
| 2019-20 | 105.07 | 52.3 |
| 2020-21 | 121.86 | 61.4* |
| 2021-22 | 138.66 | 58.8 |
| 2022-23 | 156.02 | 57.9 |
| 2023-24 | 171.70 | 58.1 |
| 2024-25* | 185.11 | 57.1 |
| 2025-26* | 200.16 | 56.1 |



* కోవిడ్ 19 మహమ్మారి ఎఫెక్ట్. * సవరిత అంచనాలు. * బడ్జెట్ అంచనాలు
ఆధారం: 2025 ఫిబ్రవరి 10న పార్లమెంటులో ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి ప్రసంగం



## విదేశీ రుణ భారం.. ఊరట

అయితే 2018–19 ఆర్థిక సంవత్సరం జీడీపీలో 2.5 శాతంగా ఉన్న భారత్ ప్రభుత్వ రుణ భారం (రూ.4.74 లక్షల కోట్లు), 2025–26కు సంబంధించి ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లోనూ 2.5 శాతంగా (రూ.8.92 లక్షల కోట్లు) యథాతథంగా కొనసాగడం కొంత ఊరటనిచ్చే అంశం. విదేశీ రుణ భారాలను స్థిరంగా ఉంచాలన్న కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని ఇది సూచిస్తోంది.

**2018-19 నుంచి కేంద్ర ప్రభుత్వ విదేశీ రుణం- విదేశీ రుణ: జీడీపీ నిష్పత్తి**

| ఆర్థిక సంవత్సరం | విదేశీ రుణం (రూ.లక్షల కోట్లు) | జీడీపీలో శాతం |
|---|---|---|
| 2018-19 | 4.74 | 2.5 |
| 2019-20 | 5.44 | 2.7 |
| 2020-21 | 6.15 | 3.1 |
| 2021-22 | 6.58 | 2.8 |
| 2022-23 | 7.48 | 2.8 |
| 2023-24 | 7.96 | 2.7 |
| 2024-25 | 8.46 | 2.6 |
| 2025-26 | 8.92 | 2.5 |

## లక్ష్య సాధన తేలిక్కాదు

బడ్జెట్‌లో నిర్దేశించుకున్నట్లు 2031 నాటికి జీడీపీలో రుణ నిష్పత్తిని నిజంగానే తిరిగి 50 శాతానికి చేర్చడం సాధ్యమేనా అన్నది ఇక్కడ బిలియన్ డాలర్ల ప్రశ్న. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాలు భారత్ ఎకానమీకి ప్రస్తుతం తీవ్ర ప్రతికూలంగా ఉన్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ సమస్యలతో తీవ్ర అనిశ్చితిలో ఉన్న ప్రపంచ ఆర్థిక పరిస్థితులు ట్రంప్ తాజా పాలనా కాలంలో మరింత క్షీణించాయి. టారిఫ్‌ల యుద్ధం కూడా దాదాపు ప్రారంభమైంది. ఒకపక్క అమెరికా టారిఫ్‌ల యుద్ధం, మరోపక్క చైనాకి విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తరలిపోవడం వంటి అంశాలు భారత్ ఎకానమీపై తీవ్ర ఇప్పుడు తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి లక్ష కోట్ల ఎఫ్ఐఐ పెట్టుబడులు భారత్ నుంచి వెనక్కు మళ్లాయి. వీటిలో అధిక భాగం చైనా ఆకర్షించడం గమనార్హం. బలహీనమైన ప్రపంచ డిమాండ్, ఉత్పాదక రంగంపై ఒత్తిళ్లు, డాలర్ మారకంలో రూపాయి మారకపు విలువలో తీవ్ర అనిశ్చితి, భారత్ ఎకానమీకి తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి. అయితే పటిష్ఠ దేశీయ డిమాండ్, ప్రైవేటు వినియోగం, ద్రవ్యలోటు వంటి అంశాల్లో క్రమశిక్షణ, పటిష్ఠ విదేశీ మారకద్రవ్యాలు, సేవల రంగంలో మిగులు, చక్కటి రెమిటెన్సుల (ఎన్ఆర్ఐలు దేశానికి పంపే విదేశీ డబ్బు) వృద్ధి భారత్ ఎకానమీకి మూలస్తంభాలని, ఈ దన్నుతో ఎకానమీ పురోగతి సాధ్యమేనని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. దేశ పౌరునిగా అంతా మంచే జరగాలని మనమూ కోరుకుందాం.

### రుణ భారం ఎక్కువైతే...

- మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, విద్య వంటి ముఖ్యమైన రంగాలకు కేటాయింపుల కంటే వడ్డీ చెల్లింపులపై ప్రభుత్వం ఎక్కువగా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతాయి.
- భవిష్యత్ తరాలకు ప్రయోజనం చేకూర్చే పెట్టుబడుల నుండి ప్రభుత్వం దూరంగా జరిగి.. వడ్డీ వ్యయాలకు అధిక మొత్తాన్ని కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది.
- తీసుకున్న రుణం ఎక్కడికి వెళుతోందన్న అంశమూ కీలకం. ఇది వృద్ధికి దోహదపడే దీర్ఘకాలిక ప్రాజెక్టుల వ్యయాల్లో భాగం కావాలి. అసమానత, పేదరికం, నిరుద్యోగం సమస్యల పరిష్కారానికి దోహదపడే వ్యయాలు ఎకానమీ పురోగతికి బాటలు వేస్తాయి.



## అమెరికాకు 123 శాతం ఉంటే.. భారత్‌కు 56 శాతం.. భయమెందుకు!



జీడీపీలో అమెరికాసహా కొన్ని అగ్ర దేశాల రుణ నిష్పత్తులు 100 శాతం దాటిపోతే భారత్‌ది 56 శాతమేగా భయమెందుకు? అన్న సందేహాలు కొందరికి కలగవచ్చు. ఇక్కడ ఒక్కటే సమాధానం. కోట్ల ఆస్తి ఉన్న వ్యక్తి ఎంత డబ్బు అయినా అప్పు తీసుకోవచ్చు. అది ఆ వ్యక్తి తేలిగ్గా తీర్చేయగలడు. ధనికుడు అప్పు అడగడంతోనే ఇచ్చేవాడూ వెనకాముందూ చూడకుండా ఇచ్చేస్తాడు. మరి పేదవాడు అప్పుచేస్తే అది ఎంత ఎక్కువుంటే.. అతనికి అంత కష్టం. ఇదీ అంతే. అమెరికా, జపాన్ వంటివి అగ్ర దేశాలు. వాటి ఎకానమీలు స్వల్పకాలంలో ఆటుపోట్లకు గురైనా.. అవి అత్యంత శక్తివంతమైనవి. అయితే ఆయా దేశాల అప్పులనూ అంత తేలిగ్గా తీసిపారేయవద్దని, ఇది అవి మునగడంతోపాటు, ప్రపంచ దేశాలనూ ముంచే వ్యవహారమనీ.. విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి.

**కొన్ని ముఖ్య దేశాల రుణ: జీడీపీ నిష్పత్తి (2025 నాటికి అంచనాలు)**

| దేశం | నిష్పత్తి |
|---|---|
| జపాన్ | 263 |
| ఇటలీ | 138 |
| అమెరికా | 123 |
| కెనడా | 107 |
| ఫ్రాన్స్ | 110 |
| బ్రిటన్ | 100 |
| చైనా | 84 |
| దక్షిణాఫ్రికా | 76 |
| జర్మనీ | 62 |
| ఆస్ట్రేలియా | 49 |
| రష్యా | 15 |




## రాష్ట్రాలనూ కలుపుకుంటే.. కలవరమే!

భారతదేశ ఆర్థిక వ్యవస్థపై అప్పుల భారం ఇప్పటికే తీవ్రంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ అప్పుతో పాటు రాష్ట్రాల రుణ భారం కలుపుకొని చూస్తే, పరిస్థితి మరింత ఆందోళన కలిగించేలా మారుతోంది. దీనిని 'జనరల్ గవర్నమెంట్ డెట్' (జీజీడీ) అని వ్యవహరిస్తారు. ప్రస్తుతం ఇది జీడీపీలో 80 శాతానికి పైగా స్థిరంగా కొనసాగుతుండటం ఆర్థిక నిపుణులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ వర్గాలు 2030-31 నాటికి ఈ నిష్పత్తిని 70 శాతం లోపుకు తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు చెబుతున్నా, ఇది అంత తేలికైన విషయం కాదని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్రవ్య లోటు (వ్యయాలు - ఆదాయాల మధ్య వ్యత్యాసం) జీడీపీలో 5 శాతానికి దిగువన కొనసాగుతుందనే అంచనా ఉంది. అయితే రాష్ట్రాల అప్పును కలుపుకుంటే ఈ నిష్పత్తి 7 శాతం పైగా పెరిగే అవకాశం ఉంది, ఇది ఆర్థిక స్థిరత్వానికి హానికరమైన అంశం. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సహా పలు ఆర్థిక సంస్థలు భారత సాధారణ ప్రభుత్వ అప్పు జీడీపీకి 100 శాతానికి మించిపోవచ్చని ఇప్పటికే హెచ్చరించాయి. ఈ పరిణామాలు భారత సావరిన్ రేటింగ్‌లపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంది. మూడీస్, ఎస్అండ్‌పీ, ఫిచ్ వంటి అంతర్జాతీయ రేటింగ్ సంస్థలు భారత్‌కు ఇస్తున్న సావరిన్ రేటింగ్.. 'జంక్' స్థాయి కన్నా కేవలం ఒక అంచె ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇది విదేశీ పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపి, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటును దెబ్బతీస్తోంది.

## ముందుచూపు అవసరం

భారత ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలంటే రాజకీయ పార్టీలు పొదుపు విధానాలను అలవర్చుకోవడంతో పాటు, అప్పులను సమర్థంగా నిర్వహించాలి. వృద్ధిని పెంచే సంస్కరణలను ప్రోత్సహించడంతో పాటు, ప్రభుత్వ వ్యయాలను సద్వినియోగం అయ్యేలా చూడ్డం అత్యవసరం. ఇకపై ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు దేశ ఆర్థిక భద్రతను నిర్దేశించనున్నాయి!




## రేసింగ్‌కు టీవీఎస్, పెట్రోనాస్ జట్టు

భాగస్వామ్య పటిష్టతకు సై



చెన్నై: ద్విచక్ర వాహన దిగ్గజం టీవీఎస్ మోటార్ కంపెనీ పెట్రోనాస్ లూబ్రికెంట్స్ ఇంటర్నేషనల్‌తో భాగస్వామ్యాన్ని పటిష్ట పరచుకుంటోంది. తద్వారా దేశీయంగా మోటార్ స్పోర్ట్స్‌ను ప్రోత్సహించడంలో పరస్పరం కట్టుబడి ఉన్నట్లు సంస్థలు పేర్కొన్నాయి. భాగస్వామ్యంలో భాగంగా రానున్న మూడేళ్ల కాలానికి టీవీఎస్ రేసింగ్ టీమ్ టైటిల్ స్పాన్సర్‌గా టీవీఎస్ మోటార్, పెట్రోనాస్ లూబ్రి కెంట్స్ వ్యవహరించనున్నాయి. 2022–23 సీజన్‌లో టీవీఎస్ రేసింగ్‌కు టైటిల్ స్పాన్సర్‌గా పెట్రోనాస్ లూబ్రికెంట్స్ ఇండియా వ్యవహరించింది. ఇండియన్ నేషనల్ సూపర్‌క్రాస్ చాంపియన్‌షిప్, ఇండియన్ నేషనల్ ర్యాలీ చాంపియన్‌షిప్, ఇండియన్ నేషనల్ మోటార్‌సైకిల్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లలో రేసింగ్ టీమ్ పాల్గొనేందుకు మద్దతివ్వనున్నాయి.

**కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)**

**16-3-2025**

| | |
|---|---|
| విశాఖ | 400-00 |
| చిత్తూరు | 443-00 |
| ఈస్ట్, వెస్ట్ గోదావరి | 395-00 |
| విజయవాడ | 420-00 |
| రిటైల్ ధర (డజను) | 60.00 |
| హైదరాబాద్ | 385-00 |
| వరంగల్ | 387-00 |
| రిటైల్ ధర | 4.45 |

## కార్మిక శక్తిలో కనబడని మహిళా ప్రాతినిధ్యం

- బ్లూ కాలర్ ఉద్యోగాల్లో 20 శాతమే
- వేతనాల్లో వ్యత్యాసంతో నిరుత్సాహం
- మహిళా కార్మికులకు ప్రతికూల పని పరిస్థితులు
- జాబ్ పోర్టల్ ఇండీడ్ సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ: చేతివృత్తులు, నైపుణ్యాలతో కూడిన కార్మికశక్తిలో (బ్లూకాలర్ ఉద్యోగాలు) మహిళల భాగస్వామ్యం ప్రతి ఐదుగురిలో ఒకరిగానే (20 శాతం) ఉన్నట్టు జాబ్ ప్లాట్‌ఫామ్ 'ఇండీడ్' నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ముఖ్యంగా వేతనాల్లో తీవ్ర అంతరాలు, పనిచేసే చోటు పారిశుద్ధ్య పరిస్థితులు దారుణంగా ఉండడం వంటి సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుండడం మహిళలను పనులకు దూరం చేస్తోంది. టైర్ 1, 2 పట్టణాల్లో 14 రంగాల్లోని 4,000 కంపెనీలు, ఉద్యోగులను ఇండీడ్ సర్వే చేసింది.

**సర్వే అంశాలు..**

- 2024లో 73 శాతం కంపెనీలు బ్లూ కాలర్ ఉద్యోగాల్లోకి మహిళలను నియమించుకున్నట్టు తెలిపాయి. బ్లూకాలర్ ఉద్యోగాలన్నీ శ్రామికశక్తితో కూడినవే.
- రిటైల్, హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, నిర్మాణం, రియల్ ఎస్టేట్, రవాణా, ఆతిథ్య పరిశ్రమలో మహిళల ప్రాతినిధ్యం సగటున 30 శాతం స్థాయిలో ఉంది.
- అదే టెలికమ్యూనికేషన్స్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ), ఐటీ/ఐటీఈఎస్ రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం 10 శాతం కంటే తక్కువగా ఉంది.
- ఆర్థిక స్వాతంత్ర్యం కోసం మహిళలు బ్లూకాలర్ ఉద్యోగాలు కోరుకుంటున్నారు. కానీ, పని పరిస్థితులు కఠినంగా ఉంటున్నట్టు చెబుతున్నారు.
- ఉద్యోగ వేళలు (షిఫ్టులు) అనుకూలంగా లేవని సగం మందికి పైగా తెలిపారు. కఠినమైన పనివేళల కారణంగా మహిళలు ఉద్యోగం, వ్యక్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకోలేకపోతున్నారు.
- పురుషులతో పోల్చితే 42 శాతం మంది మహిళలు తమకు తక్కువ వేతనం చెల్లిస్తున్నట్టు చెప్పారు. అంతేకాదు కెరీర్‌లో పురోగతి (పదోన్నతులు తదితర) ఉండడం లేదని భావిస్తున్నారు.
- సర్వేలో పాల్గొన్న ప్రతి ఇద్దరు మహిళల్లో ఒకరు నైపుణ్యాలను పెంచుకుంటామని ఆసక్తి చూపించారు. అయితే, నైపుణ్య శిక్షణ తమకు సవాలుగా పేర్కొన్నారు. నేర్చుకునేందుకు సరైన మార్గాలు లేకపోవడం కెరీర్‌లో ముందుకు వెళ్లేందుకు అడ్డంకిగా పేర్కొన్నారు.
- 78% కంపెనీలు 2025లో మహిళలను నియమించుకుంటామని చెప్పాయి. గతేడాదితో పోల్చితే నియామకాల ఉద్దేశ్యం 5% పెరిగింది.
- అయితే సరిపడా నైపుణ్యాలు కలిగిన వారు లభించడం లేదని, దీనికితోడు వలసలు తమకు సమస్యాత్మమని కంపెనీలు పేర్కొన్నాయి.
- ఇన్సూరెన్స్, పెయిడ్ మెడికల్ లీవ్‌ను మహిళలు కోరుకుంటుండగా, ఆరోగ్య సంరక్షణ వ్యయాలు పెరిగిపోవడం తమకు సవాలుగా కంపెనీలు తెలిపాయి.

**మెరుగైన విధానాలతోనే..**

''మరింత మంది మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు వ్యాపార సంస్థలు చర్యలు తీసుకుంటున్నాయి. కానీ నిజమైన ప్రగతి అన్నది వారిని కాపాడుకునేందుకు మెరుగైన విధానాలు అమలు చేయడం, కెరీర్‌లో పురోగతికి వీలు కల్పించడం, ఆర్థిక భద్రత, ఆరోగ్య సంరక్షణ దిశగా విధానాలు అమలు చేయడం కీలకం''అని ఇండీస్ సర్వే సూచించింది.

## ఇండస్‌ఇండ్ వ్యవహారంపై ఆందోళన వద్దు

- బ్యాంకు ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉంది
- కస్టమర్లు, డిపాజిటర్లకు ఆర్‌బీఐ భరోసా




ముంబై: బ్యాంకింగ్ రంగంలో గుబులు రేపిన ఇండస్‌ఇండ్ బ్యాంక్ రూ.2,100 కోట్ల అవకతవకల వ్యవహారంపై కేంద్ర రిజర్వ్ బ్యాంకు(ఆర్‌బీఐ) స్పందించింది. డెరివేటివ్స్ పోర్ట్‌ఫోలియోలో లోపాలకు సంబంధించి తీసుకున్న నివారణ చర్యలు ఈ త్రైమాసికం చివరి నాటికి (మార్చి 31లోగా) పూర్తి చేయాలంటూ బ్యాంక్ బోర్డుకు ఆదేశాలు జారీ చేసింది. ''ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంది. ఊహాజనిత వార్తల గురించి కస్టమర్లు, డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బ్యాంకు తన ప్రస్తుత వ్యవస్థలను సమీక్షించడానికి, అకౌంటింగ్ తప్పిదం వాస్తవ ప్రభావాన్ని త్వరగా అంచనా వేయడానికి, లోపాలపై పూర్తి స్థాయి విచారణకు ఒక ప్రత్యేక ఆడిట్ బృందాన్ని నియమించింది'' అని ప్రకటన ద్వారా తెలిపింది. 2024 డిసెంబర్ 31 ముగిసిన మూడో త్రైమాసికం నాటికి ఇండస్‌ఇండ్ బ్యాంకు ఆడిటర్ సమీక్షించిన గణాంకాల ప్రకారం క్యాపిటల్ అడెక్వసీ రేషియో(సీఏఆర్) 16.46%, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70.20% సంతృప్తికర స్థాయిలో ఉన్నాయి. అలాగే 2025 మార్చి 9 నాటికి లిక్విడిటీ కవరేజ్ రేషియో(ఎల్‌సీఆర్) 100 శాతానికి మించి 113% ఉంది.

## భారీగా పెరిగిన ఫారెక్స్ నిల్వలు



ముంబై: భారత విదేశీ మారక నిల్వలు(ఫారెక్స్ నిల్వలు) భారీగా పెరిగాయి. మార్చి 7తో ముగిసి న వారానికి 15.267 బిలియన్ డాలర్లు పెరిగి 653.966 డాలర్లకు చేరాయని ఆర్‌బీఐ తెలిపింది. గడిచిన రెండేళ్లలో ఈ స్థాయిలో అనూహ్యంగా పెరగడం ఇదే తొలిసారి. వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు ఆర్‌బీఐ ఫిబ్రవరి 28న 10 బిలియన్ డాలర్లకు సమానమైన డాలర్–రూపాయి వేలాన్ని నిర్వహించడం ఫారెక్స్ నిల్వల అనూహ్య పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. అంతకు మార్చి 1తో ముగిసిన వారం 1.781 బిలియన్ డాలర్లు తగ్గి 638.698 డాలర్లుగా ఉన్నాయి. సమీక్షా వారం(మార్చి 7)లో విదేశీ కరెన్సీ ఆస్తులు 13.993 బిలియన్ డాలర్లు పెరిగి 557.282 బిలియన్ డాలర్లకు.., పసిడి నిల్వలు 1.053 బిలియన్ డాలర్ల నుంచి 74.325 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వద్ద నిల్వలు 69 మిలియన్ డాలర్లు తగ్గి 4.148 బిలియన్ డాలర్లకు దిగివచ్చినట్లు ఆర్‌బీఐ గణాంకాలు తెలియజేశాయి.

## వ్యూయర్‌షిప్‌లో జియోహాట్‌స్టార్ కొత్త రికార్డులు

### చాంపియన్స్ ట్రోఫీకి 540 కోట్ల వ్యూస్

న్యూఢిల్లీ: దేశీయంగా లైవ్ స్పోర్ట్స్ స్ట్రీమింగ్ వ్యూయర్‌షిప్‌లో జియోహాట్‌స్టార్ కొత్త రికార్డులు నెలకొల్పింది. ఇటీవల ముగిసిన 'ఐసీసీ పురుషుల క్రికెట్ చాంపియన్స్ ట్రోఫీ 2025' మ్యాచ్‌లకు సంబంధించి 540 కోట్ల వ్యూస్, దాదాపు 11,000 కోట్ల నిమిషాల వాచ్‌టైమ్ నమోదైంది. డిస్నీ స్టార్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో భాగమైన వయాకామ్ 18 విలీనంతో జియోహాట్‌స్టార్ ఏర్పాటైన తర్వాత స్ట్రీమ్ చేసిన తొలి భారీ క్రికెట్ టోర్నమెంట్ ఇది. ఇందులో న్యూజిల్యాండ్ మీద భారత్ గెల్చిన ఫైనల్ మ్యాచ్‌కి ఏకంగా 124.2 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఒక దశలో, ఏకకాలంలో వీక్షించిన వారి సంఖ్య 6.12 కోట్లుగా నమోదైంది. గతంలో డిస్నీ హాట్‌స్టార్‌లో ప్రసారమైన 2023 క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ని అత్యధికంగా 5.9 కోట్ల మంది వీక్షించారు. తాజా టోర్నీలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌కు 60.2 కోట్ల స్ట్రీమింగ్ వ్యూస్ వచ్చాయి. భారత్‌లో డిజిటల్ స్ట్రీమింగ్‌కు పెరుగుతున్న ఆదరణను తాజా గణాంకాలు సూచిస్తున్నాయని జియోస్టార్ డిజిటల్ సీఈవో కిరణ్ మణి తెలిపారు. ఐసీసీ టోర్నమెంటును తొలిసారిగా తెలుగు, తమిళం తదితర తొమ్మిది భాషల్లోను, సైన్ ల్యాంగ్వేజ్‌లోను, ఆడియో కామెంటరీ రూపంలోనూ అందించినట్లు వివరించారు.






# రష్మికకు ఐటీఎఫ్ టైటిల్

**సాక్షి, హైదరాబాద్:** భారత యువ టెన్నిస్ ప్లేయర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక కెరీర్‌లో ఆరో అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) టైటిల్ ఖాతాలో వేసుకుంది. భారత్‌కే చెందిన వైదేహి చౌదరీతో కలిసి రష్మిక డబ్ల్యూ 35 డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. ఐటీఎఫ్ వరల్డ్ టెన్నిస్ టూర్‌లో భాగంగా... థాయ్‌లాండ్ వేదికగా జరిగిన డబ్ల్యూ 35 టోర్నీ మహిళల డబుల్స్ ఫైనల్లో రష్మిక–వైదేహి జంట 6–4, 6–3తో పునిన్ కొవాపిటుక్‌టెడ్ (థాయ్‌లాండ్)–యుకీ నైటో (జపాన్) ద్వయంపై విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి చక్కటి ఆటతీరు కనబర్చిన భారత జోడీ... వరుస సెట్లలో విజృంభించి టైటిల్ చేజిక్కించుకుంది. 1 గంట 18 నిమిషాల పాటు సాగిన పోరులో రష్మిక–వైదేహి 2 ఏస్‌లు సంధించి ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. 9 బ్రేక్ పాయింట్లు కాచుకున్న భారత ప్లేయర్లు... ఓవరాల్‌గా 61 పాయింట్లు సాధించి సునాయాసంగా గెలుపొందారు. హైదరాబాద్‌కు చెందిన రష్మికకు ఇది రెండో డబ్ల్యూ 35 టైటిల్ కాగా... ఓవరాల్‌గా ఆరోది. 2024లో డబ్ల్యూ 35 ఇండోర్, 2023లో డబ్ల్యూ 15 అహ్మదాబాద్, డబ్ల్యూ 15 థాయ్‌లాండ్, డబ్ల్యూ 25 థాయ్‌లాండ్, 2022లో డబ్ల్యూ 15 గురుగ్రామ్ టోర్నమెంట్‌లలో రష్మిక డబుల్స్ చాంపియన్‌గా నిలిచింది. ఈ ఆరింట్లో నాలుగుసార్లు వైదేహి చౌదరీతో కలిసే రష్మిక విజయాలు సాధించింది.

# ఒలింపిక్ చాంపియన్‌గా నిలిస్తే బాగుంటుంది!

**దానికి మరేది సాటిరాదన్న విరాట్ కోహ్లి**

- ఇప్పట్లో రిటైర్మెంట్ ఆలోచన లేదని వ్యాఖ్య
- ఆటను ఆస్వాదించినంత కాలం కొనసాగుతానని వెల్లడి




**బెంగళూరు:** ఒక క్రికెటర్‌గా ఒలింపిక్ పతకాన్ని గెలుచుకోగలిగితే అది ఎంతో ప్రత్యేకం అవుతుందని, దానికి మరేదీ సాటి రాదని భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి అన్నాడు. 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీలు జరగనున్న నేపథ్యంలో కోహ్లి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 1900 తర్వాత తొలిసారి విశ్వక్రీడల్లో క్రికెట్‌ను ప్రవేశ పెడుతున్నారు. ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు దక్కడంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) కూడా కీలక పాత్ర పోషించిందని కోహ్లి అభిప్రాయపడ్డాడు. 'ఒలింపిక్ చాంపియన్‌గా నిలిస్తే ఎంతో బాగుంటుంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఐపీఎల్ ఇందులో ప్రముఖ పాత్ర పోషించింది. క్రికెట్‌ను ఒలింపిక్స్‌లో భాగమయ్యే స్థాయికి తెచ్చింది. ఇది యువ ఆటగాళ్లకు గొప్ప అవకాశం. ప్రతి అథ్లెట్ దాని కోసమే కష్టపడతాడు. పురుషుల, మహిళల విభాగాల్లో మన జట్టు పతకానికి చేరువవుతుందని అనుకుంటున్నా' అని విరాట్ అన్నాడు. ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో చక్కటి ప్రదర్శన కనబర్చిన కోహ్లి... లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్ వరకు కెరీర్ కొనసాగిస్తాడా అనేది చూడాలి. 2028కి విరాట్ 40వ పడిలోకి అడుగుపెట్టనున్నాడు. 'ఇప్పుడే దాని గురించి మాట్లాడటం తొందరపాటు అవుతుంది. ఒకవేళ ఒలింపిక్ పసిడి పతకం కోసం మ్యాచ్ ఆడుతుంటే... నేను గుట్టు చప్పుడు కాకుండా జట్టులో చేరి పతకం సాధించి ఇంటికి వస్తా' అని విరాట్ చమత్కరించాడు. ఐపీఎల్ ప్రారంభానికి ముందు వివిధ అంశాలపై విరాట్ పంచుకున్న విశేషాలు అతడి మాటల్లోనే...

* మహిళల ప్రీమియర్ లీగ్ వల్ల దేశంలో మహిళల క్రికెట్ ప్రాధాన్యత మరింత పెరిగింది. భారత మహిళల క్రికెట్ జట్టు గత కొంతకాలంగా నిలకడైన ప్రదర్శన చేస్తూ అభిమానుల మనసులు గెలుచుకుంటోంది.
* ఆరేడేళ్ల క్రితం మహిళల ఆటకు ఇంత ప్రాధాన్యత దక్కలేదు. డబ్ల్యూపీఎల్‌కు వస్తున్న ఆదరణ చూస్తుంటే ముచ్చటేస్తోంది. ఇప్పుడు ఎక్కడ చూసినా వారి గురించి చర్చ జరుగుతోంది. రోజు రోజుకు ఆటలో ప్రమాణాలు పెరుగుతున్నాయి.
* వేరే రంగాల్లో విజయం సాధించినప్పుడు రాని పేరు, ప్రఖ్యాతలు క్రీడల్లో సులువుగా వస్తాయి. ఎందుకంటే మైదానంలో ఆడేది తామే అని ప్రతి ఒక్క అభిమాని ఊహించుకుంటాడు కాబట్టే ఇది సాధ్యం. అందుకే క్రీడాకారులు విజయాలు సాధించినప్పుడు యావత్ భారత్ సంబరాలు చేసుకుంటుంది.
* ఆటను ఆస్వాదించడం నాకు ఇష్టం... అదే చేస్తున్నా. ఎలాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవాలని అనుకోవడం లేదు. మైదానంలో వంద శాతం కష్టపడటం అలవాటు. దాన్ని ఇక మీద కూడా కొనసాగిస్తా. భావోద్వేగాలు ఆటలో భాగం. వాటిని దాచుకోవడానికి ఎప్పుడూ ప్రయత్నించను.
* ఆటలో పోటీ సహజం. అప్పుడే మన సహజ నైపుణ్యం బయటకు వస్తుంది. ఈ స్థాయికి చేరుకున్నాక కూడా ఇంకేదో గుర్తింపు పొందాలనుకోవడం లేదు. ఆటపై ప్రేమ ఉన్నంతకాలం మైదానంలో కొనసాగుతా. ఈ అంశంలో రాహుల్ ద్రవిడ్ విలువైన సూచనలిచ్చారు. ''నీతో నువ్వు తరచూ మాట్లాడుతూ ఉండు ఎప్పుడు ఆపేయాలో నీకే తెలుస్తుంది'' అన్నారు. దాన్నే పాటిస్తున్నా.
* జీవితంలో సాధించిన దాంతో సంతృప్తిగా ఉన్నా. కెరీర్ ఆరంభంతో పోల్చుకుంటే సుదీర్ఘ అనుభవం సాధించిన తర్వాత అన్నీ విషయాలను అనుకున్న విధంగా పూర్తి చేయడం కష్టం. వయసు పెరుగుతున్న భావన కలగడం సహజం. ఫిట్‌గా ఉండేందుకు మరింత కష్టపడాల్సి వస్తుంది.
* అప్పుడప్పుడు అసంతృప్తి ఆవరిస్తుంది. నా వరకు ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో మెరుగైన ప్రదర్శన చేయలేకపోయా. దీంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నా.. అయితే దాన్ని ఒత్తిడిగా భావించలేదు. అందులో నుంచి బయటపడేందుకు మార్గాలు అన్వేషించి వాటిపై కసరత్తు చేసి ఫలితాలు సాధించా. 2014లో ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అయితే అన్నింటిని అధిగమించాల్సిందే. మరో అవకాశం వచ్చినప్పుడు దాన్ని మరిపించే ప్రదర్శన చేయాలి. 2018లో నేను అదే చేశా.
* క్రికెటేతర విషయాల గురించి ఆలోచించి ఒత్తిడి పెంచుకోను. డ్రెస్సింగ్ రూమ్ బయటి వ్యాఖ్యలకు పెద్దగా ప్రాముఖ్యత ఇవ్వను. ఒక్కసారి వాటిని పట్టించుకోవడం ప్రారంభిస్తే ఇక ఒత్తిడి కొండలా పెరుగుతుంది.

# ఏప్రిల్ 12న ఐఎస్ఎల్ ఫైనల్

**ప్లే ఆఫ్స్ షెడ్యూల్ విడుదల**




**ముంబై:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) 2024–25 సీజన్ ప్లే ఆఫ్స్ షెడ్యూల్ విడుదలైంది. ఈ సీజన్‌లో మొత్తం 13 జట్లు పాల్గొనగా... ఈ నెల 12తో లీగ్ దశ ముగిసింది. పాయింట్ల పట్టికలో తొలి 6 స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. పాయింట్ల ఆధారంగా మోహన్ బగాన్ (56 పాయింట్లు), గోవా ఫుట్‌బాల్ క్లబ్ (48 పాయింట్లు) నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించగా... మిగిలిన నాలుగు జట్లు నాకౌట్ మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ నెల 29న బెంగళూరు జట్టుతో ముంబై సిటీ జట్టు తొలి నాకౌట్ మ్యాచ్ ఆడనుంది. రెండో నాకౌట్ మ్యాచ్‌లో నార్త్ ఈస్ట్ యునైటెడ్ జట్టుతో జంషెడ్పూర్ ఫుట్‌బాల్ క్లబ్ అమీతుమీ తేల్చుకోనుంది. వీటిలో విజయాలు సాధించిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ఏప్రిల్ 2 నుంచి 7 వరకు జరగనున్న సెమీఫైనల్స్‌ను రెండు అంచెల విధానంలో నిర్వహించనున్నారు. అంటే సెమీస్‌కు చేరిన జట్లు ఇంటా బయటా ఒక్కో మ్యాచ్ ఆడతాయి. అందులో విజయం సాధించిన జట్ల మధ్య ఏప్రిల్ 12న ఫైనల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం ప్లే ఆఫ్స్ షెడ్యూల్ విడుదల చేశారు.

**ఐఎస్ఎల్ ప్లే ఆఫ్స్ షెడ్యూల్**

| తేదీ | మ్యాచ్ | ఎవరితో ఎవరు |
|---|---|---|
| మార్చి 29 | నాకౌట్ 1 | బెంగళూరు ఎఫ్‌సీ X ముంబై ఎఫ్‌సీ |
| మార్చి 30 | నాకౌట్ 2 | నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీ X జంషెడ్‌పూర్ ఎఫ్‌సీ |
| ఏప్రిల్ 2 | సెమీఫైనల్ 1 (తొలి అంచె) | నాకౌట్ 1 విజేత X గోవా ఎఫ్‌సీ |
| ఏప్రిల్ 3 | సెమీఫైనల్ 2 (తొలి అంచె) | నాకౌట్ 2 విజేత X మోహన్ బగాన్ |
| ఏప్రిల్ 6 | సెమీఫైనల్ 1 (రెండో అంచె) | గోవా ఎఫ్‌సీ X నాకౌట్ 1 విజేత |
| ఏప్రిల్ 7 | సెమీఫైనల్ 2 (రెండో అంచె) | మోహన్ బగాన్ X నాకౌట్ 2 విజేత |
| ఏప్రిల్ 12 | ఫైనల్ | తొలి సెమీస్ విజేత X రెండో సెమీస్ విజేత |

# నోరిస్‌కు పోల్ పొజిషన్



- 8వ స్థానంలో నిలిచిన హామిల్టన్
- ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్ సెషన్

**ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్ సెషన్**

| డ్రైవర్ | జట్టు | టైమింగ్ |
|---|---|---|
| నోరిస్ | మెక్‌లారెన్ | 1:15.096 |
| పియాస్ట్రి | మెక్‌లారెన్ | 1:15.180 |
| వెర్‌స్టాపెన్ | రెడ్‌బుల్ | 1:15.481 |
| రసెల్ | మెర్సిడెస్ | 1:15.546 |
| సునోడా | రేసింగ్ బుల్స్ | 1:15.670 |
| అల్బన్ | విలియమ్స్ | 1:15.737 |
| లెక్‌లెర్క్ | ఫెరారీ | 1:15.755 |
| హామిల్టన్ | ఫెరారీ | 1:15.973 |
| గ్యాస్లీ | ఆల్పైన్ | 1:15.980 |
| సెయింజ్ | విలియమ్స్ | 1:16.062 |



**మెల్‌బోర్న్:** ఫార్ములావన్ సీజన్ ఆరంభ రేసు ఆస్ట్రేలియన్ గ్రాండ్ ప్రిలో మెక్‌లారెన్ డ్రైవర్ లాండో నోరిస్ (బ్రిటన్) పోల్ పొజిషన్ సాధించాడు. 24 రేసులతో కూడిన ఈ సీజన్‌కు ఆదివారం తెర లేవనుండగా... శనివారం క్వాలిఫయింగ్ ఈవెంట్ జరిగింది. ఇందులో లాండో నోరిస్ 1 నిమిషం 15.096 సెకన్లలో ల్యాప్‌ను పూర్తి చేసి అగ్ర స్థానంలో నిలిచాడు. మెల్‌బోర్న్‌లో నోరిస్‌కు ఇదే తొలి 'పోల్' కాగా... ఓవరాల్‌గా కెరీర్‌లో 10వది. ఎఫ్1 సీజన్ ప్రారంభోత్సవ క్వాలిఫయింగ్ టోర్నీకి శనివారం 1,36,347 మంది అభిమానులు హాజరవడం విశేషం. 'కొత్త సీజన్ ఘనంగా ప్రారంభమైంది. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ ట్రాక్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంటేనే ముందు వరుసలో నిలవగలం' అని రేసు అనంతరం నోరిస్ అన్నాడు. మెక్‌లారెన్ జట్టుకే చెందిన ఆస్కార్ పియాస్ట్రి (ఆస్ట్రేలియా) 0.084 సెకన్ల తేడాతో రెండో స్థానంలో నిలిచాడు. క్వాలిఫయింగ్‌లో పియాస్ట్రి 1 నిమిషం 15. 180 సెకన్ల టైమింగ్ నమోదు చేశాడు. ట్రాక్‌పై గత నాలుగేళ్లుగా ఎదురులేకుండా దూసుకెళ్తున్న రెడ్‌బుల్ డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ (నెదర్లాండ్స్)... క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో మూడో స్థానంలో నిలిచాడు. వెర్‌స్టాపెన్ 1 నిమిషం 15.481 సెకన్లలో వేగవంతమైన ల్యాప్ పూర్తి చేశాడు. ఈ సీజన్ నుంచి ఫెరారీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ చాంపియన్ లూయిస్ హామిల్టన్ (బ్రిటన్) 1 నిమిషం 15.973 సెకన్లతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు. 'ఇలాంటి ప్రదర్శనను ఆశించలేదు. కానీ ఓవరాల్‌గా సంతృప్తిగా ఉన్నా... గత రెండు రోజులుగా పడ్డ కష్టానికి ఫలితం దక్కింది. ప్రధాన రేసులో మరింత వేగంగా దూసుకెళ్లేందుకు ప్రయత్నిస్తా' అని హామిల్టన్ అన్నాడు. ఫెరారీ మరో డ్రైవర్ చార్లెస్ లెక్‌లెర్క్ (1 నిమిసం 15.755 సెకన్లు; మొనాకో) ఏడో ప్లేస్‌లో, మెర్సెడెస్ డ్రైవర్ జార్జి రసెల్ (1 నిమిషం 15. 546 సెకన్లు; బ్రిటన్) నాలుగో స్థానంలో నిలిచారు. ఆదివారం జరగనున్న ప్రధాన రేసులో 10 జట్లకు చెందిన 20 మంది డ్రైవర్లు పాల్గొంటున్నారు.







**ఆసియా చాంపియన్‌షిప్స్‌కు**

# అంతిమ్, దీపక్

**30 మంది రెజ్లర్లు ఎంపిక**

**న్యూఢిల్లీ:** భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ)పై కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ విధించిన సస్పెన్షన్ ఎత్తేయడంతో చాన్నాళ్ల తర్వాత దేశంలో రెజ్లింగ్ ట్రయల్స్ జరిగాయి. ఈ నెల 25 నుంచి 30 వరకు జోర్డాన్ వేదికగా జరగనున్న ఆసియా చాంపియన్‌షిప్స్ కోసం శనివారం న్యూఢిల్లీలో ట్రయల్స్ నిర్వహించారు. పురుషుల ఫ్రీస్టయిల్, గ్రీకో రోమన్, మహిళల విభాగాల్లో నిర్వహించిన ట్రయల్స్‌లో దీపక్ పూనియా, అంతిమ్ పంఘాల్ సహా 30 మంది రెజ్లర్లు పాల్గొన్నారు. సంజయ్ సింగ్ అధ్యక్షతన డబ్ల్యూఎఫ్ఐ కార్యవర్గం ఈ ట్రయల్స్ నిర్వహించింది. 2019 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రజతం, 2022 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం నెగ్గిన దీపక్ 86 కేజీల విభాగం నుంచి 92 కేజీల విభాగంలో బరిలోకి దిగి సత్తా చాటాడు.

**ఆసియా చాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన రెజ్లర్లు**

**పురుషుల ఫ్రీస్టయిల్:** చిరాగ్ (57 కేజీలు), ఉదిత్ (61 కేజీలు), సుజిత్ (65 కేజీలు), విశాల్ (70 కేజీలు), జైదీప్ (74 కేజీలు), చంద్రమోహన్ (79 కేజీలు), ముకుల్ దహియా (86 కేజీలు), దీపక్ పూనియా (92 కేజీలు), జాంటీ కుమార్ (97 కేజీలు), దినేశ్ (125 కేజీలు).

**పురుషుల గ్రీకో రోమన్:** నితిన్ (55 కేజీలు), సుమిత్ (60 కేజీలు), ఉమేశ్ (63 కేజీలు), నీరజ్ (67 కేజీలు), కుల్దీప్ మాలిక్ (72 కేజీలు), సాగర్ (77 కేజీలు), రాహుల్ (82 కేజీలు), సునీల్ కుమార్ (87 కేజీలు), నితేశ్ (97 కేజీలు), ప్రేమ్ (130 కేజీలు).

**మహిళల విభాగం:** అంకుశ్ (50 కేజీలు), అంతిమ్ (53 కేజీలు), నిశు (55 కేజీలు), నేహ శర్మ (57 కేజీలు), ముస్కాన్ (59 కేజీలు), మనీషా (62 కేజీలు), మోనిక (65 కేజీలు), మాన్సి లాథర్ (68 కేజీలు), జ్యోతి (72 కేజీలు), రీతిక (76 కేజీలు).

# చాంపియన్స్ లయోలా, సెయింట్ ఫ్రాన్సిస్



**సాక్షి, హైదరాబాద్:** సంపత్ కుమార్ స్మారక వార్షిక బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో లయోలా అకాడమీ, సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ కళాశాల జట్లు చాంపియన్‌గా నిలిచాయి. హైదరాబాద్ జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో లయోలా అకాడమీ జట్టు విజయం సాధించగా... మహిళల విభాగంలో సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. సికింద్రాబాద్ వేదికగా జరిగిన పురుషుల ఫైనల్లో లయోలా అకాడమీ జట్టు 93–69 పాయింట్ల తేడాతో నిజామాబాద్ బాస్కెట్‌బాల్ అకాడమీపై గెలుపొందింది. లయోలా జట్టు తరఫున మాజిద్ 26 పాయింట్లు, స్టీవ్ 21 పాయింట్లు, వివేక్ 14 పాయింట్లు, విగ్నేశ్ 12 పాయింట్లు సాధించి విజయంలో కీలక పాత్ర పోషించారు. నిజామాబాద్ జట్టు తరఫున చరణ్ 22 పాయింట్లతో పోరాడినా ఫలితం లేకపోయింది. తొలి అర్ధ భాగం ముగిసేసరికి లయోలా 40–37తో నిలిచింది. ద్వితీయార్ధంలో వరుస పాయింట్లతో విజృంభించిన ఆ జట్టు... ప్రత్యర్థికి తిరిగి పుంజుకునే అవకాశం ఇవ్వకుండా విజయం సాధించింది. మహిళల తుది పోరులో సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల జట్టు 38–36 పాయింట్ల తేడాతో వైఎమ్‌సీఏ సికింద్రాబాద్‌పై నెగ్గింది. సెయింట్ ఫ్రాన్సిస్ జట్టు తరఫున రేఖ 12 పాయింట్లు, పరినిష్ఠ 10 పాయింట్లతో సత్తాచాటారు. వైఎమ్‌సీఏ సికింద్రాబాద్ తరఫున లాస్య 10 పాయింట్లు, జాహ్నవి 9 పాయింట్లు సాధించారు. హైదరాబాద్ బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.

# సవిత, హర్మన్‌ప్రీత్ సింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ స్థాయిలో నిలకడైన ప్రదర్శనతో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, మహిళల జట్టు గోల్‌కీపర్ సవితా పూనియాకు... 'ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డులు దక్కాయి. హాకీ దిగ్గజం బల్బీర్ సింగ్ పేరిట ప్రతి ఏడాది ఉత్తమ ప్రదర్శన కనబర్చిన ప్లేయర్లకు హాకీ ఇండియా (హెచ్ఐ) ఈ పురస్కారాలు అందజేస్తోంది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలో భారత జట్టు వరుసగా రెండో సారి విశ్వ క్రీడల్లో కాంస్య పతకం సాధించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన జట్టులోనూ హర్మన్‌ప్రీత్ సభ్యుడు. ఇక టోక్యో ఒలింపిక్స్‌లో భారత జట్టు నాలుగో స్థానంలో నిలవడంలో సవిత ప్రధాన పాత్ర పోషించింది. 2024 సంవత్సరానికి గానూ సవిత హాకీ ఇండియా బల్జీత్ సింగ్ 'గోల్‌కీపర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు కూడా దక్కించుకుంది. 'ఈ పురస్కారాలకు ఎంపికవడం చాలా ఆనందంగా ఉంది. జట్టు సభ్యుల సహకారం లేనిదే ఇది సాధ్యం కాదు. ఈ అవార్డులు ఆటపై ఏకాగ్రతను మరింత పెంచుతాయి' అని సవిత పేర్కొంది. 'ఈ అవార్డు నాకు ప్రేరణ వంటిది. యువ ఆటగాళ్లు మరింత మెరుగైన ప్రదర్శన చేసేలా ఇవి తోడ్పాటునిస్తాయి' అని హర్మన్‌ప్రీత్ సింగ్ అన్నాడు. భారత పురుషుల హాకీ జట్టు 1975లో ప్రపంచకప్ నెగ్గి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా హాకీ ఇండియా ప్రతిష్టాత్మకంగా వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే ప్లేయర్లకు పురస్కారాలు అందజేసింది.



# ఈ బస్సుకు డ్రైవర్ లేడు!

## బార్సిలోనా నగర వీధుల్లో డ్రైవర్‌రహిత బస్సు సందడి



బస్సెక్కుతున్న ప్రయాణికులు



రోడ్డుపై దూసుకెళ్తున్న బస్సు

**బార్సిలోనా:** స్పెయిన్‌లోని బార్సిలోనా నగర వీధుల్లో ఒక కొత్త బస్సు సందడిచేస్తోంది. అందులో ఎక్కే ప్రయాణికుల నుంచి ఒక వారంరోజులపాటు ఎలాంటి రుసుము వసూలుచేయట్లేరు. ఈ బస్సుకు ప్రత్యేకత ఉంది. అదేంటంటే బస్సుకు డ్రైవర్ అంటూ ఎవరూ ఉండరు. ఈ డ్రైవర్‌లెస్ విద్యుత్ బస్సు ఇప్పుడు బార్సిలోనా సిటీ వీధుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డ్రైవర్‌లేకున్నా ధైర్యంచేసి బస్సులో దూరిపోయే ప్రయాణికులూ ఎక్కువైపోయారు. గంటకు 40కిలో మీటర్ల వేగంతో ఈ బస్సు దూసుకుపోతుంది. ఒక్కసారి చార్జ్‌చేస్తే 120 కిలోమీటర్లదాకా ప్రయాణించవచ్చు. చుట్టూతా 10 అత్యాధునిక కెమెరాలు, సెన్సార్‌లతో పనిచేసే ఎనిమిది లిడార్‌లను అమర్చారు.

### అతి చిన్న రూట్

సుదూరాలకు ప్రయాణించకుండా తొలి దఫాలో ఈ మినీ బస్సును కేవలం 2.2 కిలో మీటర్ల వృత్తాకార పరిధిలోనే తిప్పుతున్నారు. ప్రయాణంలో ఇది మొత్తం నాలుగు చోట్ల మాత్రమే ఆగుతుంది. స్వయంచాలిత వాహనాల తయారీలో ప్రత్యేకత సాధించిన వీరైడ్ అనే సంస్థతో ఫ్రెంచ్ కార్ల తయారీ దిగ్గజ సంస్థ రెనాల్ట్ చేతులు కలిపి ఈ అధునాతన బస్సును రూపొందించింది. తొలిసారిగా ఈ బస్సు నమూనాను గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఇప్పుడు బస్సు బార్సిలోనా నగర వీధుల్లో సేవలందిస్తోంది. ఇలాంటి ప్రయోగ ప్రాజెక్టులను ఫ్రాన్స్‌లోని వాలెన్స్ సిటీ, జ్యూరిచ్ ఎయిర్‌పోర్ట్‌లోనూ ప్రారంభించారు. ''సాధారణ ఇంజన్‌తో నడిచే బస్సును ఎక్కి బోర్ కొట్టింది. అందుకే ఈ రోజు డ్రైవర్‌లెస్ బస్సెక్కా''అని 18 ఏళ్ల పావ్లూ కగాట్ చెప్పారు. ''శాన్‌ఫ్రాన్సిస్కో మొదలు టోక్యో దాకా ఇప్పటికే పలు నగరాల్లో డ్రైవర్‌లెస్ బస్సును పరీక్షించినా యూరప్‌లో మాత్రం వీటి సందడి ఇంకా మొదలుకాలేదు. అందుకే ఈ పంథాను ఇక్కడ మేం మొదలెట్టాం''అని రేనాల్ట్ అటానమస్ మొబిలిటీ ప్రాజెక్ట్స్ హెడ్ ప్యాట్రిక్ వర్గిలాస్ చెప్పారు. బస్సు సిగ్నళ్ల వద్ద ఆగుతూ, పాదచారులు రోడ్డు దాటేటప్పుడు ఆగి వెళ్తూ ట్రాఫిక్ నిబంధనలనూ చక్కగా అనుసరిస్తోంది. ఇప్పటిదాకా ఎలాంటి రోడ్డు ప్రమాదాలకు ఇది కారణం కాలేదని బార్సిలోనా సిటీ అధికారులు చెప్పారు. ఇప్పుడే బస్సులో ఎక్కిన వాళ్లు లోపల కూర్చొని, బయట నిలబడి సెల్ఫీలు దిగుతూ తెగ షేర్‌లు చేసుకుంటున్నారు. దీంతో బుల్లి బస్సుకు భలే గిరాకీ ఉందే అని కొందరు నెటిజన్లు వ్యాఖ్యానాలు చేశారు.

# లోక్‌సభ ఎన్నికల కోసమే ఇండియా కూటమి

**లౌకిక పార్టీలతో విస్తృత వేదిక ఏర్పాటు కావాలి • సీపీఎం అగ్ర నేత ప్రకాశ్ కారత్ వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ:** ప్రతిపక్ష ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల కోసం ఏర్పాటైందే తప్ప, రాష్ట్రాల్లో ఎన్నికల కోసం కాదని సీపీఎం నేత, పార్టీ మధ్యంతర సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్న ప్రకాశ్ కారత్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష లౌకిక పార్టీలతో కూడిన విస్తృత వేదిక ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటువంటి విస్తృత కూటమి మాత్రమే ఎన్నికల రాజకీయ ప్రయోజనాలకు పరిమితమై పోకుండా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఆయన పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలపై మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏను దీటుగా ఎదుర్కోవడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడటం తెల్సిందే. అయితే, లోక్‌సభ ఎన్నికల అనంతరం జాతీయ స్థాయిలో కూటమి ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి చర్చలు జరగలేదని కారత్ వివరించారు. ప్రతిపక్ష పార్టీలు ఐకమత్యంగా వ్యవహరించాల్సిన అవసరం కూడా ఎంతో ఉందన్నారు. కూటమి పార్టీలకు రాష్ట్రాల్లో తమ సొంత రాజకీయ సమీకరణాలు ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఇండియా కూటమి ఏర్పాటు, అన్ని రాష్ట్రాల్లో కాకున్నా కనీసం కొన్ని చోట్లయినా సభ్య పార్టీల్లో సమన్వయం కుదరడంతో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ కోల్పోయేందుకు కారణమైందన్న విషయం మాత్రం వాస్తవమని కారత్ విశ్లేషించారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, ముఖ్యంగా మహారాష్ట్రలో ఫలితాలపై ఆయన మాట్లాడుతూ.. 'లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ మెరుగైన పనితీరు కనబరిచి, బీజేపీకి షాక్ ఇవ్వగలిగింది. అయితే, అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే సరికి కూటమిలో అనైక్యత కారణంగా ఫలితాలు తారుమారయ్యాయి'అని కారత్ చెప్పారు. 'జార్ఖండ్‌కు వచ్చే సరికి ఫలితాలు వేరుగా ఉన్నాయి. ఇండియా కూటమిలోని పార్టీలు ఇక్కడ ఐక్యంగా పనిచేసి, బీజేపీని ఓడించాయి. పరిస్థితులను బట్టి రాష్ట్రాల్లో ఫలితాలు మారుతూ వచ్చాయి'అని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష లౌకికవాద పార్టీలు విశాల వేదిక ఏర్పాటు కోసం ముందుగా ఆయా పార్టీల అవసరాలను, లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుంటూ ఒక రూపు తీసుకు రావాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే, బిహార్, తమిళనాడుల్లో ఇటువంటి కూటములు కొనసాగుతున్నాయని గుర్తు చేసిన ప్రకాశ్ కారత్.. పశ్చిమబెంగాల్, ఢిల్లీల్లో పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయని చెప్పారు. బెంగాల్‌లో టీఎంసీ, సీపీఎంలకు పొసగనట్లే ఢిల్లీలో కూడా కాంగ్రెస్, ఆప్‌లు కలిసి సాగడం సాధ్యం కాని నేపథ్యముందని తెలిపారు. అసలు ఇండియా కూటమి లక్ష్యం ఎన్నికలేనా? అదే అయితే, ఎన్నికల నుంచి ఎన్నికల వరకు ఈ కూటమి కొనసాగుతుందా?అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని కారత్ వ్యాఖ్యానించారు. అయితే, అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఇండియా కూటమి వైఖరి ఎంతో సంక్లిష్టంగా తయారవుతుందని చెప్పారు. 'ప్రతిపక్ష ఐక్య వేదిక పూర్తిగా ఎన్నికలకు సంబంధించింది అనుకోరాదు. మోదీ ప్రభుత్వం, బీజేపీని వ్యతిరేకిస్తున్న పార్టీల వేదిక ఇది'అని కారత్ తెలిపారు. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సమాఖ్య విధానం పరిరక్షణ గురించి ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చెందుతున్నట్లయితే ఉమ్మడి వేదిక ఏర్పాటుకు ఇప్పటికీ అవకాశాలున్నాయని, ఇదే ప్రాతిపదికగా ఈ ఉద్యమాన్ని తీసుకువెళ్లవచ్చునని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం, దాని విధానాలకు ప్రత్యామ్నాయమే లక్ష్యమైతే ఆ దిశగా ఇండియా కూటమిని నిర్మించుకోవాల్సి ఉంటుందని కారత్ తెలిపారు.

### బెంగాల్‌లో సీపీఎంను మళ్లీ నిలబెడతాం

పశ్చిమబెంగాల్‌లో సీపీఎంను మళ్లీ బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ప్రకాశ్ కారత్ వివరించారు. ఇందులో భాగంగా, వామపక్ష, ప్రజాస్వామిక శక్తులను బీజేపీ, టీఎంసీలకు వ్యతిరేకంగా ఏకం చేస్తామన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి పోటీ చేసే విషయమై ఇప్పటి వరకు ఎలాంటి చర్చలు జరగలేదని కారత్ వెల్లడించారు. బెంగాల్‌లో పార్టీ పునాదులు బలహీనమయ్యాయని, అందుకే ఎన్నికల్లో ఫలితాలను సాధించలేకపోతోందని వివరించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మద్దతును తిరిగి కూడగట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించామని చెప్పారు. ఈ విషయంలో కొంతమేర ఫలితాలు కనిపించాయన్నారు. అదే సమయంలో కేరళలో అనూహ్యంగా వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ కూటమి, దీర్ఘ కాలం అధికారంలో కొనసాగడంపై దృష్టి సారించిందని అన్నారు.

### త్రిభాష సూత్రంపై కేంద్రం మొరటు ధోరణి

నూతన విద్యా విధానంలోని త్రిభాష సిద్ధాంతం అమలుపై కారత్ మాట్లాడుతూ..'దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాల విషయంలో కేంద్రం సున్నితంగా వ్యవహరించడం లేదు. అన్ని భాషలకు సమాన ప్రాముఖ్యం ఇవ్వాలే తప్ప, ఒక భాషను బలవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నించరాదు'అని కారత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమిళనాడు అభిప్రాయాలకు తగు ప్రాతిపదిక ఉందని చెప్పారు. హిందీని ప్రోత్సహించాలన్నది కేంద్రం ఉద్దేశంగా ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలకు కారణమిదేనని కారత్ తెలిపారు. విద్యావిధానంపై కేంద్రంతో పాటు రాష్ట్రాలకు సమాన హక్కులు ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఈ విషయంలో కేంద్రం పెత్తనమే కనిపిస్తోందని సీపీఎం నేత ప్రకాశ్ కారత్ చెప్పారు.

# తరచూ వియత్నామెందుకో!

